నవశక్తి

Vol. 1, no. 27

(Jun. 29, 1938)

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 27

(Jun. 29, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

NAVASAKTI Telugu Weekly Regd. No. M. 3824

నవశక్తి

కార్మికవర్గములారా! ఏకముగండు!!

వెల 3-0-0 ప్రచురణ: ప్రతి బుధవారము సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం 1 | 29-6-38 | బెజవాడ | సంచిక 27



సర్దార్ పృథ్వీసింగ్
(యౌవనంలో)

'ముసబాని' సమ్మె పుట్టుపూర్వోత్తరాలు

ముసబాని బీహారులో రాష్ట్రములో జట్టిబ్ భూమి పక్క ఉంది. ఇచ్చట రాగి గనులున్నాయి. 4000 మంది కార్మికులు పని చేస్తుంటారు. వారంతా ఏప్రిల్ 20 వ తారీఖు నుండి, 70 రోజులకు పైగా సమ్మె చేస్తూ ఉన్నారు.

సమ్మెకు కారణము, ఎటువంటి కారణము లేక పోయినా పనినుండి తొలగిస్తూ రావడము, కార్మికులను అవమాన కరంగా చూడడం, వారిపైబడి కొట్టడం, ఇవి సమ్మెను వెంటనే ఆరంభమయ్యేటట్లు చేశాయి. కాని ఈ సమ్మెకు మునుపే, పనివాళ్ల ప్రమోషను కావాలనీ. జీతాలు ఎక్కువ చేయాలని ఆందోళన గావి స్తూనే ఉండిరి.

ముసాబాని రాగి గనులు:—

ఇవి 1924లో 30 లక్షల రూపాయల పెట్టు బడిలో ప్రారంభించ బడ్డాయి.

ఆధునిక పద్ధతుల మీద ఇంత తక్కువ పెట్టు బడిలో రాగిని తయారు చేయడము అసంభవము. అందుచే దీనికి మొట్ట మొదట లాభాలు ఏమి రాలేదు. అందువలన 1927లో అప్పుతెచ్చి మేబందరు అనే స్థలంలో రాగిని కరిగించి తయారు చేసే యంత్రాన్ని నెలకొల్పారు. ఇంతటితో ఆగక 1932లో మరియొక 16 లక్షల రూపాయలు తెచ్చి ఉత్పత్తిని విరివిగా సాగించ నారంభించారు.

లా భా లు :—

దీనితో కంపెనీకి లాభాలు రాసాగాయి.

1933లో పెట్టుబడి పెట్టిన వారికి వారి పెట్టు బడి మీద నూటికి 2½ వంతుల లాభాలు ఇచ్చారు.

1937లో నూటికి 15 వంతున పంచి ఇచ్చారు. 1933 కు ముందు తగినంత పెట్టుబడి లేనందున లాభాలు ఏమి పొందలేదని అప్పటి వాటాదారులకు, ఈ లాభాలే గాక పైగా నూటికి 3 రు. వంతున ఇచ్చారు.

1937లో, మొదట 100 రూ. లకు వచ్చే వాటా 400 రూ. లకు కూడ అమ్ముడు పో నారంభించాయి.

ఈ లాభాల కంతా మూలం పనివాళ్ళే.

1933లో 90 మణుగుల రాగిని తయారు చేస్తే కార్మికునికి రు. 93-13-0 ఇచ్చేవారు, 1935లో, ఆ మాత్రము పనికే రు. 75-8-0 ఇచ్చేవారు. 1936లో ఆ పనికే రు. 74-3-0 ఇచ్చేవారు,

కార్మికుల జీతాలు :—

1935లో, కార్మికులకు నెలకు రమారమి రు. 29-5-0 వచ్చేవి. 1937లో అది రు. 23-6-0 లకు తగ్గింది, కాని 1936లో కంపెనీ వారు 30 లక్షల రూపాయలు లాభము సంపాదించారు. అయినా మూడు లక్షలను తగ్గింపు జేశారు. లాభాలు వస్తూ ఉన్నప్పుడు జీతాలు తగ్గిస్తే సమ్మె రావడానికి ఆశ్చర్యమేమి?

16 మందికి తుపాకి దెబ్బలు.

కంపెనీ యజమానులు పనివాళ్ళను నీళ్ల తెచ్చుకో నివ్వకుండడానికి ఒక చెట్టుచుట్టు గోడ కట్టడానికి ప్రయత్నాలు చేశారు. పనివాళ్లు అడ్డుపడితే వాళ్లను తుపాకులతో కాల్చారు. ఫలితం 16 మంది గాయపడ్డారు.

గుమాస్తాలుకూడ పనివాళ్ళను బలపర్చారు.

సమ్మె చాల కాలంగా సాగుతూఉంది కాబట్టి గుమాస్తాలలో నూటికి 85 మందిని తొలగించవలసి వస్తుందని నోటీసులు జారీచేశారు. నోటీసులో ఇచ్చిన కాలము పూర్తియైన పిదప ఈ గుమాస్తాలను రోజు కూలికి పెట్టుకొంటామన్నారు, గుమస్తాలు దానికి ఒప్పుకోలేము. అందుచే గుమస్తాలు కూడ సమ్మెలో త్వరలో చేరబోతున్నారు.

మే బందరు రాగి పరిశ్రమ.

ఇచ్చట పనివాళ్లలో కూడ చాల అసంతృప్తి బయలుదేరింది. ముసాబాని రాగి గనులు మూసివేయ డమువల్ల ఇచ్చటి పరిశ్రమాగారములో అనేక డిపార్టు మెంటులు మూసివేశారు. కార్మికులనుండి రావలసిన అప్పుల నన్నింటిని ఈనెలలో ఇచ్చే జీతమునుండి మినహాయించు కోడానికి కూడ కంపెనివారు నిశ్చ యించుకొన్నారు. కార్మికుల అసంతృప్తికి ఇదే కారణము.

సౌఖ్యము కలిగించుకొని తగాదా పరిష్క రించుకోమని రాగి పరిశ్రమ పనివాళ్ల సంఘాధ్యక్షుడు జె. యన్. మైత్ర బీహారు ప్రభుత్వానికి తంతి ఇచ్చాడు.

ప్రభుత్వం కార్మికులకు సానుభూతిని వెల్లడిం చింది. డిప్యూటీ కమిషనరు కంపెనీ యజమానులకు, పనివాళ్ళు తమ కుటుంబాలను ఇండ్లకు తీసుకపోడానికి వీలయ్యేటట్లు సగము జీతము ఇస్తూ సెలవు ఇవ్వ వలసినదిగా సలహాలిచ్చారు,

తాతా ఉక్కుకంపెనీ పనివాళ్ల విజయము.

తాతా కంపెనీ పనివారి జయము ముసాబాని రాగి గనుల పనివాళ్ళకు ఎక్కువ పట్టుదల గల్గించింది. చావో, గెలుపో ఏదో ఒకటి వచ్చేవరకు పోరాడడానికి సమ్మె చేయడానికి నిశ్చయించుకొన్నారు.

కార్మికులు ముసాబానిలో పోలీసులు, గూర్ఖా నైనికులు అచ్చట ఉండుట చూచి పనివాళ్ళు సహించ లేక పోతున్నారు. జూ॥ 4వ తారీఖు బ్రహ్మాండమగు సభ చేశారు. సమ్మె జరిగే స్థలమునుండి పోలీసులను తీసివేయమని తీర్మానము ప్యాసుచేసి బీహారు ప్రభు త్వానికి తంతి పంపారు. మధ్యవర్తి సంఘాన్ని ఎన్ను కొనేటట్లు చేయమని, దానికి కంపెనీ ఒప్పుకోకపోతే గనులకోసం కంపెనీకి ఇచ్చిన సర్టిఫికేటును తదితర హక్కులను రద్దు చేయమనికూడ అడిగారు.

మేబందరు ముసాబానికి తోడు అవుతుంది.

ఈలోపల మేబందరు రాగి యంత్రాగారాన్ని మూసివేశారు. మానెక్‌హోమి యనే స్వార్థపరుడొకడు కార్మికుల మధ్య పనిచేస్తూ ఉండేవాడు. అతడు మే బందరు కార్మికులతో ముసాబాని కార్మికులను పనిలోకి వెళ్లవలసినదిగా కోరమని చెప్పాడు. కాని ఈ ఎత్తు లను కార్మికులంతా ఖండించి అతని మాటలను త్రోసి పుచ్చారు.

144 వ సెక్షను రెండు స్థలాలలోను ఉంది. కార్మికులతో ఏకగ్రీవంగా దానిని ఖండించి ఉపసంహ రించుకోమన్నారు,

బీహారులో ప్రధానమైన జాతీయ పత్రిక తన సంపాదకీయములో ఈవిధంగా వ్రాసింది,

"కార్మిక నాయకులు మొదటనుండి గౌరవ ప్రదమగు రాజీకుదిర్చి సమ్మెను ముగింపు చేయాలని ప్రయత్నించు చున్నారు. అయితే ఎట్టి రాజీకి రావ డానికి మేనేజ్‌మెంటు, కంపెనీ యజమానులు ఇష్టము చూపడంలేదు.

"మా ప్రజాప్రభుత్వాన్ని ముఖ్యంగా కార్మిక మంత్రిని ఇక నేమాత్రము మౌనము సహించి యుండ వలదని కోరుచున్నాము. రాజకీయోద్దేశాలకని కమ్యూ నిస్టులు సమ్మెలు తీసుకవస్తారనే వాదన ముందటి ప్రభుత్వాల కాలములో తెచ్చేవారు. కాని దానిని ఇప్పుడు ఎవరూ అంగీకరించరు,

యూనియను యొక్క అపీలులు.

రాగి పరిశ్రమలో పనిచేసే వారి సంఘము యొక్క అధ్యక్షుడు జె. యన్. మైత్ర 4000 మంది సమ్మెదారులకు సహాయముచేయమని ప్రజలను ప్రార్థిస్తు న్నాడు.

పనివాళ్లను పశువులుగా చూస్తున్నారే గాని మనుష్యులుగా కంపెనీవారు చూడడంలేదు.

పనివాళ్ల జీతాలు తగ్గించారు. అదీ యజమానుల లాభాలు పెరిగిపోతూ ఉన్నప్పుడు.

పనివాళ్ళకు తినడానికి తిండే లేక పోవడమే గాక త్రాగడానికి నీళ్ళుకూడ లేకుండా అల్లాడుతూ ఉన్నారు.

కంపెనీ వారికి తెలియజేసినా లాభము లేక పోయింది.

కంపెనీ వారి లండను యజమానులకు తెలియ జేసినా లాభము లేక పోయింది.

అందుచే సమ్మె తప్ప మరేమీ గత్యంతరము లేక పోయింది.

నేడు పనివాళ్ల బిడ్డలు ఆకలికి అల్లాడు తున్నారు.

పనివాళ్ల తలిదండ్రులు, భార్య బిడ్డలు ప[illegible] మల మాడుతున్నారు.

మాలాంటి పనివాళ్లను మేము ప్రార్థిస్తున్నాము

ప్రజల నందరిని మేము ప్రార్థిస్తున్నాము. ముసాబానీ రాగి గనులలో పనిచేసే వారికి సాయము చేయండి!"

★ రైతు లోకము ★

శ్రీ మద్రాసు రెవెన్యూ మంత్రిగార్కి-పల్లపల్లి మీటింగులో దివితాలూకా రైతులు సమర్పించుకున్న మెమోరాండము.

(1) యీ తాలూకాలో యీస్టు బేంకు కెనాలు క్రింద 12000 యకరములు ఆయకట్టులో చేరినది. దానికి యకరా 1కి 25 రూ. నజరానా విధించి ఇప్పుడు వసూలు చేయుటకు నిశ్చయించినట్లు తెలియుచున్నది.

మేము యీ క్రొత్తగా చేయు సాగు ఖర్చులకే డబ్బు లేక బహుతూలాను రోజులలో నజరానా మా మీద రైతుల నెత్తిన వేయుట చాల అన్యాయము. చెల్లించుట చాల దుర్లభము. పదను భూమిని మెట్టనుండి మాగాని చేయవలెనన్న లెవెల్ చేయించుటకు అయ్యే ఖర్చు యకరా 1కి 25 రూ. లున్నూ, నీటి తీరువ రు. 6-4-0 యున్నూ, మెట్టశిస్తు 3-8-0 యున్నూ, సెస్సులు రు. 1-0-0 యున్నూ, నజరానా కిస్తీ 5-0-0 యున్నూ వ్యవసాయ ఖర్చులు అనగా, నాటు, ఎరువులు, కోతా వగయిరా ఖర్చులు 25-0-0 యున్నూ, ఎడ్లవులు [?] వగయిరా ఖర్చు 15-0-0 యున్నూ, వెరసి యకరా 1కి 81-0-0 లు ఖర్చు పెట్టవలసి వచ్చుచున్నది. ఇంత మొత్తము ఈ రోజులలో అప్పు పుట్టుటయే బహు దుర్లభముగాన నజరానాను పూర్తిగా తొలగించి రైతుల నుద్ధరించెదరని మా ప్రార్థన.

(2) యీ భూములు 5 సంవత్సరముల వరకూ యకరా 1కి 3,4, బస్తాల కంటె ఎక్కువ పంట పోవుటయే గాక వర్షాకాలములో కోతవ వచ్చుటచే పైన వగయిరా ఆధారములేని యీ రైతుల కష్టము తీసేయ్యుటకు బ్యాంకీల ద్వారా అప్పుల నిప్పించి సౌఖ్యము కలిగించవలెను.

(3) షష్ఠక్రావుగా మార్చబడిన 42 వేల యకరములకూ, పంట తక్కువ పండుట ఆ కాలములో కోతవచ్చి పైరులు వగయిరా ఆదాయములేని యీ భూములకు లాంగ్‌క్రావును విధించవలసిన తీరువా విధించుట చాల అన్యాయమనియు లాంగ్‌క్రావుకు సరిపడు నీరు సప్లయి చేయించుటకు స్కీము నాలోచించి మా రైతుల నుద్ధరించెదరని ప్రార్థన.

(4) ఆయకట్టు మధ్య భాగంలో యుండి విధిగా సాగు చేయవలసిన భూములకు మంజూరీ ఆర్డరుల నివ్వక దానిపై విధించు రెట్టి తీరువాలను తీసివేయించుచూ, మురుగు నీటి క్రింద సాగు చేయుచున్న భూములకు కూడ ఇట్టి తీరువాలను తీసివేయించుచూ మురుగు నీటి తీరువా వసూలు చేయించ వలసినది.

(5) ఆయకట్టు భూములకు దాపులో మెరక పేటలో ఉండి ఫలితము లభించనందుచే విధిగా సాగు చేయించుట అవుసరము గావున వాటికి మంజూరీ ఇప్పించకపోయినచో రైతులు తినుటకన్నము గూడ లేని వారగుదురు గాన మంజూరీ ఆర్డరులు ఇప్పించ గలందులకు ప్రార్థన.

(6) లంక భూములకు సర్వేలేక పోవుట వలన ఏరిగి పీల్లో పలసిన భూములకు శిస్తు వసూలుచేయుట వసూలుచేసినను ఆ భూమి తిరిగి మెరక వేసినప్పుడు సేద్యము చేసికొన్న దానిపై అపరాధపు పన్ను విధించుట రైతులకు చాల అన్యాయము గలుగుచున్నది గాన సదరు లంకల విషయములో తగిన చర్య తీసికొని మేలుగలుగ జేయగలందులకు మా విన్నపము.

(7) అడవి భూములకు దాపులో ఉండి అందు కాపురలకు పశువుల మేత గూడ తెచ్చుకొనుటకు హక్కు లేని రైతులకు హక్కుల నిప్పించుచు సదరు అడవి ప్రదేశమును పల్లపల్లి రాజాగారు అమ్ముచున్నారు గావున దానిపై ఎవరికిని అమ్ముకొనుటకు ఎట్టి హక్కు లేకుండా చేసి సదరు అడవి భూమిని ఆయా గ్రామ పంచాయతీ బోర్డుల స్వాధీనపరచి ప్రజల ఉపయోగ పడునట్లుగా చేసికొని 1890 సం॥ సర్వే ల్యాండు రిజిస్టరీ దాఖలా రైతు భూములను పెద కళ్ళేపల్లి వగయిరా గ్రామములలో పల్లపల్లి ఎస్టేటువారు ఆక్రమించుకొను చున్నారు గాన సదరు విషయంలో మాయచర్య తీసికొని ఆయా రైతుల ఇక్కట్లు నివారించెదరని మా మనవి.

★ ★ ★

పన్నుల హెచ్చింపు :

జిరాయితీ భూములలో కట్టుకొన్న ఇండ్ల పన్ను గురించి. డెల్టా గ్రామాలలో ఇదివరకు కంటె ఇప్పుడు జనాభా లెక్కలు ప్రకారము జవాబా పెరిగియున్నది. ప్రతి గ్రామములోను మామూలు గ్రామకంఠం భూమి చాలక జిరాయితీభూమి కొనుక్కొని వర్లలు క్రింద ఇండ్లు కట్టుకొనిన ఇండ్లకు కూడా గవర్నమెంటు వారు శిస్తు వసూలు చేయుచున్నారు. మా గ్రామవర్లలో సుమారు 120 ఇండ్లు యుండి యొకే ప్లాటు క్రింద యున్నప్పటికీ యిండ్లకు జిరాయితీ భూముల శిస్తు వసూలు చేయుచున్నారు. స్పెషలు డ్యూటీవారు క్రయమునను కాని పేదలకు ఇచ్చిన ఇండ్లకు శిస్తుమాపు చేసి నాయగాని కూలి జనం పేదరైతులు ప్రత్యేకం స్వంత డబ్బులో భూములుకొని పేదలు వగయిరా ఏర్పాటుచేసుకొని ఇండ్లు కట్టుకొన్న భూములకు ఇంతవరకు శిస్తు తగ్గించి యుండ లేదు కనుక ఈ దిగువ సుదహరించినాము. గ్రామములో ఉన్న జిరాయితీ భూమి నెంబర్లు ఇంకా డెల్టా గ్రామములలో ఉన్న జిరాయితీ నెంబర్లనూ గ్రామకంఠంగా మార్పించ గలందులకు మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీవారిని డెల్టా గ్రామములవారు అందరును కలసి ప్రతి గ్రామమునుండి ఇండ్లయొక్క నెంబర్లు పన్ను పిటీషనులో వ్రాసి మద్రాసు కాంగ్రెసు గవర్నమెంటువారిని కోరవలసినదిగా మండిత విల్లూరు విలేజీ కాంగ్రెస్ కమిటీవారు అన్ని గ్రామములవారిని పిటీషనులు పంపించ గలందులకు కోరుచున్నారు.

ఇట్లు
పెరిచేటి వెంకట నారాయణ,
ప్రధాన కార్యదర్శి.

★ ★ ★

రైతులకొకమనవి

ఆరోజుకు ఆరోజుకు ప్రభుత్వంలో లంచగొండి తనము ఎక్కువగుచున్నది. అప్పుడే డి. పి. డబ్ల్యు యిలాకావారు ప్రజలను బాధించుచుండిరి. ఓవర్‌సీయర్లు మా మామూళ్లు యిస్తేనే నీరు సప్లయిచేయం అని బెదరించుచుండిరి. కొన్ని గ్రామాదులలో రైతులు వచ్చి అయ్యగారి ముందు చెల్లించుచుండిరి. కొన్ని చోట్ల పెద్ద రైతులు చిన్న రైతులను తతిరీకు ఇవ్వనిచో తల నీరు రానివ్వమని కూడ బెదరించుచుండిరి. కనుక ఓవర్‌సీయర్లు మామూళ్లు అడిగిన వెంటనే మెజిస్ట్రేటువు ఇంజనీరింగు గారికిని కాంగ్రెసు రైతు సంఘాలకున్నూ మహజర్లు పంపుకొన వలసినది. యీ సంఘాలకు పిటీషన్లు పంపుకొన్నామని వ్రాసుకొనడి మన కాంగ్రెసు ప్రభుత్వ మంత్రివర్గం వారికి కూడా మహజర్ల ద్వారా తెలియపరుచుకో వలెను. యిందు విషయమై ఆయా గ్రామాదులలో కాంగ్రెసు రైతు యువజన సంఘాలు కూడ మామూళ్లు యివ్వకుండ ఎక్కువ శ్రద్ధ తీసుకొని రైతులకు తోడ్పడవలసినది.

ఇట్లు
తుమ్మల వెంకట సుబ్బయ్య
ప॥ కృ॥ జి॥ కాం॥ సభ్యుడు
ముదునూరు, 20-6-38.

★ ★ ★ ★

యమ్మపూడి గ్రామ రైతు సంఘము

యమ్మపూడి గ్రామ రైతుసంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము సంఘ కార్యాలయములో వారెడ్డి నారాయణరావుగారి అధ్యక్షతను జరిగి యీదిగువ తీర్మానములను ఏకగ్రీవముగా అంగీకరించడమైనది.

(1) ఆంధ్ర రాష్ట్రమును విడదీయుటను గురించి అవలంబించిన విషయములో అఖిల భారత కాంగ్రెసు వర్కింగు కమిటీ వారిని మద్రాసు మంత్రి వర్గమువారిని తీవ్రముగా నిరసించుచూ తీర్మానించడమైనది.

(2) మాకు సమీపములోగల పేరువల పూడి గ్రామములోని జిల్లాబోర్డు ధర్మ ఆసుపత్రి పేదలకు నియమోగముగా యున్నది. అచట డాక్టరుగారికి లంచములేనిదే ఔషధములు పేదలకు యివ్వబడుటలేదు. డాక్టరుగారి అవినీతి మిక్కుటముగా ప్రబలి యున్నందున యీ సంఘమువారు జిల్లాబోర్డు అధ్యక్షులను తగిన చర్య తీసుకోవలసినదిగా కోరుచున్నారు.

వారెడ్డి నారాయణ ప్రసాద్,
సెక్రటరీ
19-6-38 రైతు సంఘం, యమ్మపూడి.

★ ★ ★

ప్రకటన.

అనంతవరం, 26-6-38.

జాయంటు పట్టాలుండుట వల్ల రైతులు ఎంత శిస్తు చెల్లించవలయునో తెలియక శిస్తు కట్టురోజుల యందు గ్రామాధికార్ల జబర్దస్తీకి లోనయి వారు అడిగినంత శిస్తు చెల్లించుచూ రైతులు అనేక నష్టములను పొందుచున్నారు. జాయంటు పట్టాలవల్ల రైతులకుగల బాధ ప్రతి రైతునకు తెలిసియేయున్నది గాన గుంటూరు జిల్లా రైతు సంఘంవారు జాయంటు పట్టాలను విడదీయుటకు కావలసిన పిటీషన్లు అచ్చు వేయించినారు. మరియు పేదరైతులు నజరానాలను తీసివేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరు పిటీషన్లు కూడా అచ్చు వేయించినారు. గాన గ్రామ రైతు సంఘములు రైతులు యీ దిగువ అడ్రెస్సులకు జాబుతో 0-1-0 పోస్టు బిళ్లను పంపుచూ పిటీషన్లు తెప్పించుకొని పూర్తిచేసి త్వరలో ప్రభుత్వమునకు పంపవలెను. యిప్పటినుంచి త్వరపడినగాని పై శిస్తు చెల్లింపు నాటికైనా గాని పట్టాలు విడబడవు. గాన త్వరపడవలెను. అచ్చు పిటీషన్లు దొరకు చోటు:

(1) గుంటూరు జిల్లా రైతుసంఘం—
నిడుబ్రోలు, పొన్నూరు పోస్టు.

(2) ధూళిపాళ్ల కోటయ్య— జిల్లా రైతు సంఘ ప్రెసిడెంటు, అనంతవరం.
అనంతవరం పోస్టు
తెనాలి తాలూకా.

★ ★ ★ ★

తూ. గో. జిల్లా రైతు స్థాయిసంఘ సమావేశము

జూలై ఒకటవతేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పై సమావేశము సంఘ కార్యాలయమందు రాజమండ్రిలో ఈక్రింది విషయములు చర్చించుటకు జరుగును గాన సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థితులు.

కార్యక్రమం

1. 12,13 తేదీలను తుని తాలూకా నూరవరంలో జరుగు ఆంధ్రరాష్ట్ర రైతు మహాసభకు ప్రతినిధుల నెన్నుకొనుట. మహాసభకు చేయవలసిన ఏర్పాట్లను గురించి ఆలోచించుట.
2. యితర విషయములు

పెన్మెత్స సూర్యనారాయణ,
ప్రధాన కార్యదర్శి.

★ ★ ★ ★

వల్లభాపురము

డి 15—6—38 వ తేదీ సాయంకాలము 4 గంటలకు వల్లభాపురము గ్రామ రైతు సంఘమువారు 1938—1939 సంవత్సరమునకు మ. రా. రా. శ్రీ గుంటూరు జిల్లా రైతు సంఘ అధ్యక్షులైన ధూళిపాళ్ళ కోటయ్యగారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువ వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవట మయినది.

అధ్యక్షులు—బొమ్మారెడ్డి సీతారామిరెడ్డి
ఉపాధ్యక్షులు—జంగా నారాయణస్వామిరెడ్డి
కార్యదర్శి—లంకిరెడ్డి సుబ్బారెడ్డి

★ ★ ★ ★

కృష్ణా జిల్లా రైతు సంఘము.

కార్య నిర్వాహక వర్గ సమావేశము.

డి 9-7-38 తేదీ శనివారం పగలు 2 గం॥ గుడివాడలో తాలూకా రైతు సంఘ కార్యాలయమందు కృష్ణా జిల్లా రైతు సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము జరుగును గాన సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

చర్చించు విషయములు.

1. అంగలూరు ఆయుర్వేద పశువైద్య విద్యా పీఠమును గురించి ఉపసంఘము వారి నివేదిక.
2. 1938 జూన్ నెలాఖరు వరకు జమా ఖర్చుల నామోదించుట.
3. యితర విషయములు.

సాధారణ సంఘ సభ్యుల సమావేశము.

డి. 9-7-38 తేదీ శనివారం సాయంత్రం 3 గంటలకు గుడివాడలో తాలూకా రైతుసంఘ కార్యాలయమున కృష్ణా జిల్లా రైతు సంఘ సాధారణ సమావేశము జరుగును గాన సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

చర్చించు విషయములు.

1. ఏడవ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభను ప్రతినిధులను ఎన్నుకొనుట.
2. యితర విషయములు.

బెజవాడ } సుంకర సూర్యనారాయణ
27—6—38. } ప్రధాన కార్యదర్శి.

జపాను కూలీల ఆకలిమంటలు!

19 గంటలు పని చేస్తున్నారు—గడ్డి తింటున్నారు

శ్రీ పోలేపెద్ది కృష్ణమూర్తి.

జపానుదేశపు పాలకవర్గము సామాన్య ప్రజయొక్క జీవిత పరిమాణాన్ని తగ్గించి నట్లుగా యేయితర పారిశ్రామిక దేశములోనూ పాలకవర్గము ప్రజా సామాన్యము యొక్క జీవిత పరిమాణాన్ని తగ్గించలేదు. అమెరికా దేశపు పారిశ్రామిక కూలికిచ్చే కూలిలో సగటున 8 వంతు గిటుతున్నది.

ప్రపంచ మార్కెట్టులో సరుకులను చాలా చౌకగా అమ్ముటానికి, చైనాకు వ్యతిరేకముగా యుద్ధపరికరాలను పుష్కలముత్పత్తి చేయుటకు పెట్టుబడి పెట్టటానికి జపాను కార్మికులకు గిటుతున్న తక్కువ కూలి, చేస్తున్న అధికపు పనులే వీలు కలుగజేస్తున్నాయి.

జపాను ప్రభుత్వ లెక్కలలో చెప్పబడిన పారిశ్రామిక కూలీలు 6000000. పదిమంది కంటె యెక్కువ మనుష్యులతో నడుస్తున్న ఫ్యాక్టరీలలో పనిచేయుచున్నవారు 4500000. వీరిలో ఆడ కూలీలు 1000000. వీరు కాకుండా పరిశ్రమలలో 11 సంవత్సరాలలోపు పిల్లలు 1000000 పనిచేయుచున్నారని అధికారరీత్యా ఒప్పుకోబడ్డది. 5 గురు కంటె తక్కువ మనుష్యులతో నడుస్తున్న లెక్కలేనన్ని చిన్న కర్మాగారాలలో, పైన పేర్కొనబడ్డట్టి కూలీల పరిస్థితి కంటె అధ్వానమగు పరిస్థితులలో, పనిచేయు చున్నటువంటి అంతకంటె యెక్కువగా దోచుకోబడు చున్నటువంటి దాదాపు 1000000 కూలీలు ప్రభుత్వ లెక్కలలో చేర్చ బడనేలేదు. నిరాఘాటంగా దరిద్రంలో మునిగి పోయిన్న పల్లెగ్రామాలలో నుంచి పెట్టుబడిదారి దోపిడిగాండ్రు యెప్పటికప్పుడు నూతన కూలి బానిసలను తెప్పుచుంటూ ఉంటారు. 1500000 చిన్న భూములు రెంటుకు యివ్వబడ్డవి. మొత్తం భూమిలో 100కి75 వ వంతు భూమి మక్తా కివ్వబడ్డదిగాని లేక సొంత సేద్యములో ఉన్నదిగాని రకొర రెండు ఎకరాల లోపుగా ఉంటుంది. ఇక భూమిపన్ను విధానం చూస్తే ఫాసిస్టు యిటలీ జ్ఞప్తికి వస్తుంది. రైతు వుత్పత్తి చేసినదాంట్లో మూడవవంతు. సాధారణంగా సగభాగము భూస్వామికివ్వాలి. అధిక పన్నులు, వడ్డీలు రైతు భారాన్ని యినుమడింపజేస్తయి. రైతాంగము యొక్క మొత్తము ఋణము 5000,000,000 ఎన్నులని (ఎన్ను సుమారు 0-12-0) అధికారరీత్యా చెప్పబడ్డది. అనగా, ఒకొక్క రైతుకుటుంబానికి 900 ఎన్నుల ఋణము. పైన చెప్పబడిన పన్నియు చెల్లగా రైతుకేదైన మిగిలేదుంటే అది సంసారాన్ని గడుపుకునేందుకు చాలదు. తిండికే చాలనప్పుడు గుడ్డలు, వ్యవసాయ పరికరాలు, ఎరువు మొదలైనవి కొనుక్కునేందుకేం ఉంటుంది.

గడ్డి చెట్ల బెరడుతోనే రైతులు జీవిస్తున్నారు.

స్వీడను లాండు దేశపు ప్రొఫెసరు కెల్లర్ తన పుస్తకములో జపాను ప్రయాణమును వర్ణిస్తూ పదిమంది ఉన్న కుటుంబము యొక్క సాలుసరి ఆదాయము 150 ఎన్నులు మాత్రమేనని, వర్షాకాలము ఆరంభింపగానే ఆ కుటుంబము గడ్డి, చెట్ల బెరడుతోనే జీవించాల్సి ఉంటుందని వ్రాశారు.

భూస్వాములు, టాక్సు కలెక్టర్లు, వడ్డీవ్యాపారస్తులు రైతులను దోపిడి చేస్తుండటం వల్లనే రైతు జనసామాన్యంలో పేదరికం వ్యాపిస్తున్నది. ఈ పేదరికంనుంచే పారిశ్రామిక దోపిడిగాండ్రకు బానిసమార్కెటు అభివృద్ధి అవుతున్నది. వ్యభిచారం వ్యాపిస్తున్నది. యెక్కువ వడ్డీచేస్తున్న బాకీలను తీర్చేందుకు రైతు తన పిల్లలను తప్పనిసరిగా అమ్ముకోవాలి.

ఆడపిల్లల వ్యాపారము మిక్కిలి లాభకారి అనే విషయాన్ని గురించి రిలీఫ్‌సెంటరు (సంస్థ) డైరెక్టరు యొక్క ఉద్దేశాన్ని ప్రొఫెసర్ కెల్లరు యీ క్రింది విధంగా వివరిస్తారు:

"ఆడపిల్లలు దీనికి (అమ్ముడు పోవటానికి) అనేక సంవత్సరాలనుంచి అలవాటు పడ్డారు, యీ విషయాన్ని నైతిక దృక్పథాన్నుంచి విచారించటం తప్పు అని రిలీఫ్‌సెంటరుకు డైరెక్టరు ప్రకటించారు. కుటుంబానికి వెంటనే డబ్బు ముట్టుతుంది. అదమ్ములో మరీ హెచ్చుగా ఉన్న బాకీలకు తీర్చకుని ఋణ సముద్రంలో మునిగిపోకుండా ఉండవచ్చు. కొనుక్కున్న వాడికి అమ్ముబడ్డ పిల్ల ఎంత డబ్బుపెట్టి కొనుక్కున్నాడో అంతడబ్బు వచ్చేవరకు పనిచెయ్యాలి,

"హీనంగా వ్యభిచరించేట్టయితే సాధారణంగా ఆమె యిచ్చవం పాపపురోచి" అని రిలీఫ్‌సెంటరు డైరెక్టరు కూడా అన్నారు.

ఇవే పరిస్థితులలో పరిశ్రమకు అమ్ముడుపోయే అనేకవేల రైతు స్త్రీలకు యీ దురవస్థే పడుతుంది.

"కోసమ్" అను పెట్టుబడిదారి పత్రిక 1935 సంవత్సరములో ఒక మెడికల్ రిపోర్టును యీ క్రింది విధంగా ప్రచురించింది.

"ప్రపంచ మార్కెట్టులో లాంకషైరును పడగొట్టి నటువంటి మన సామ్రాజ్యము యొక్క గొప్ప నేర పరిశ్రమ, ముందుగా యిచ్చిన డబ్బు కొరకు 3,4 సంవత్సరాల వరకు బానిసలై ఉన్నటువంటి, ఊపిరి తిత్తులు చెడిపోయి నటువంటి, 20 సంవత్సరాలు దాట నటువంటి 14000 మంది ఆడ కూలీలను ప్రతి సంవత్సరమూ పనిలోనుంత తీసేస్తుంది".

ఈ విధంగా పెట్టుబడిదారి దోపిడిగాండ్రు దేశము యొక్క స్త్రీయౌవనాన్ని నాశనం చేస్తున్నారు. పారిశ్రామిక కూపాల్లోనుంచి గ్రామాల్లోకి వెళ్లిన తర్వాత ఆ స్త్రీ లెందుకు పనికిరారు.

కూలీ పరిస్థితులు వర్ణించటానికి వీల్లేదు. పెద్ద ఫ్యాక్టరీలలో పని చేసే వారిలో సగము కంటె ఎక్కువ మంది స్త్రీలు, ఆడపిల్లలు. అమితమగు పనిని పూర్తిచేసిన తర్వాత చీకటిగాను, గాలి వెలుతురు రాకుండాను దుమ్ము కొట్టుకుని ఉండేటటువంటి ఆ కర్మాగారాల్లోనే నిదురిస్తూ, అక్కడే ఉంటూ ఉంటారు. 100లో 80 మందికి కూలి రొక్కం కూడంగా ముట్టదు, వారికి ఆహారపు టిక్కెట్లను యిస్తారు, వారు ఆ టిక్కెట్లను ఫ్యాక్టరీ షాపులలో మార్చుకోవాలి. యీ షాపులలో యెక్కువ ఖరీదు కడతారు. మగ వాళ్ళ కూలిలో ఆడవాళ్ళ కూలి సాధారణంగా మూడవ వంతుంటుంది. ఫ్యాక్టరీలో ఫ్యాక్టరి యజమానికి యే విధమైన అడ్డులేదు. అనేక పనులతో కూడుకున్న కూలీలసంరక్షణ కాగితం మీదనే ఉంటుంది.

ఫ్యాక్టరీ చట్టాల ననుసరించి స్త్రీలు చేసేను, 16 సంవత్సరాల లోపు పిల్లలు చేసేను రోజుకి 11 గంటలకంటె ఎక్కువ పని చేయించ కూడదు. నిజానికి 12, 14 గంటల పని చేయిస్తున్నారు.

రోజుకు 19 గంటలు పని చేయిస్తున్నారు

సాంఘికశాఖ (సోషల్ డిపార్టుమెంటు) మంత్రిచేత విచారింపబడెడి "టాయిమో కెట్టి"అను పెట్టుబడిదారి వార పత్రికలో 1936 మార్చి 23 తేదీన యంత్రాలను తయారుచేయు 1275 పెద్ద ఫ్యాక్టరీలలో రోజుకి 12 గంటలు పనిచేయిస్తున్నారని ప్రచురించింది 100 కి 28 ఫ్యాక్టరీలలో $13\frac{1}{2}$ గంటల పని చేయిస్తున్నారు. 100 కి 20 ఫ్యాక్టరీలలో రోజుకి 14 గంటలకంటె మించి పని చేయిస్తున్నారు. అనేకమైన పెద్ద షరములలో రోజుకి 14 నుంచి 16 గంటల వరకు పని చేయ్యాలి అను పద్ధతిని అమల్లో పెట్టారు. నేత ఫ్యాక్టరీలలో రోజుకి 19 గంటలుకూడా పని చేయిస్తున్నారు.

జపాను పెట్టుబడిదారి దోపిడిగాండ్ర దోపిడి పద్ధతులు యుద్ధకాలంలో ఆయుధాలను తయారు చేసుకునే సమయంలో తీవ్రంగా అభివృద్ధి చెందినయి.

1932 నుంచి 1934 సంవత్సరాలలో వుత్పత్తి 100కి 43 వంతున అభివృద్ధియైంది. కాని కూలీలు 100 కి 24 గురు యెక్కువైనారు, (అనగా కూలివారు ఇంచుమించుగా రెండు యిబ్బళ్ళ పని చేయ్యాల్సి వస్తున్నది) కూలి తగ్గుచున్నకొద్దీ సరుకుల ధరలు అభివృద్ధవుతుండటం వల్లను, కూలీలమీద బానిస కొరడా మాదిరి పని చేస్తుండటంవల్ల కూలీలు యింకా విరగబడాల్సి వస్తున్నది.

జపాను బ్యాంకుయిచ్చిన లెక్కల ననుసరించి యుద్ధానికి ముందునుంచి మగ కూలీల కూలి 100 కి 17.7 వంతునను, ఆడ కూలీల కూలి 100 కి 22.8 వంతునను తగ్గింది, కాని అదే కాలములో చిల్లరగా అమ్మే తినుబండారాల ధరలు 100 కి 22.8 వంతునను, గుడ్డల ఖరీదు 100 కి 37 వంతునను హెచ్చింది.

సైనిక నియంతల యొక్క దోపిడి యుద్ధాలకు డబ్బు కొరకు విధివిరామము లేకుండ చేస్తున్న నూతన పన్నులు శ్రమజీవుల యొక్క జీవిత వ్యయ పరిమాణాన్ని అభివృద్ధి చేస్తున్నయి. అధికార రీత్యా యివ్వబడిన లెక్కలను బట్టి 1913 నుంచి సైనిక బడ్జెటు 7 వంతులు అభివృద్ధి అయింది.

"ఎకనామిస్టు" అను జపాను పెట్టుబడిదారి పత్రికలలో "స్పష్టముగా గోచరించుచున్న కూలీల అభివృద్ధి" అను పేరుతో ఒక వ్యాసం 1937 జనవరి 1వ తేదీన యీ క్రింది విధముగా ప్రచురింప బడ్డది:—

"కొత్త ఫ్యాక్టరీలు, కర్మాగారాలు కట్టబడుచున్నవి. కొత్త యంత్రాలు తయారు కాబడుచున్నవి. అయినప్పటికి కూలీల యొక్కయు పెట్టుబడిదారుల యొక్కయు లాభాలు ఒకటి కావు, కూలీలు యెక్కువ వుత్పత్తి చేస్తున్నప్పటికి, వారు శక్తినంతయు ఉపయోగిస్తున్నప్పటికి వారి కూలి మాత్రం యెక్కువ కావటం లేదు. ఇది యిట్లుండగా సైని కదికారుల క్రింద అన్ని ఫ్యాక్టరీలలోను పీస్‌వర్కుకు కూలి తగ్గించాలని ఉద్దేశింపబడ్డది.

100కి 20 నుంచి 30 వరకు కూలి హెచ్చించాలి అనే హక్కు కోసమని కూలీలు చేసిన సమ్మెలు యజమానులు, పోలీసులు చేసిన దౌర్జన్యమువల్ల కొద్దిగానే జయంపొందినయి."

జపాను సామ్రాజ్యవాదుల "ఫ్యాక్టరీ సాంఘిక విధానము" ప్రత్యేకంగా కార్మికవర్గాన్ని అణచి ఉంచటానికి ప్రయోగింపబడుచున్న జిత్తులమారి యెత్తు. కూలివాడు "సరిగా ప్రవర్తించి నట్టయితే" అతని తక్కువ కూలికి బోనసు కలపటము, రోగము, నిరుద్యోగము మొదలగు కష్టకాలాలలో కూలివానిని పూర్తిగా యజమాని యొక్క దయా ధర్మంమీద ఆధారపడేట్టు చెయ్యటమే — యిదే ఫాసిస్టు దేశాలన్నిటియొక్క స్వభావము.

కూలి సహాయ నిధికొరకు కూలీల తక్కువ కూలిలోనుంచే యింకా నిర్బంధంగా తగ్గిస్తున్నారు. యజమానుల వద్దనుంచి కూడా చందాలు వసూలుచేస్తారు. రోగము వల్లగాని, ముసలి తనము వల్లగాని, యింకా యితర కారణాల వల్లగాని కూలివాడు ఉద్యోగము పోగొట్టు కున్నట్టయితే అతను పనిచేసిన కాలాన్నిబట్టి యజమాని కొంత దక్షిస్తాడు. కొన్ని సమయాల్లో అతని తప్పువల్లనే ఊడ గొట్టుకున్నారు అని నిరూపించేందుకు అనవసరమైన ఎత్తు లన్నింటిని పెట్టుబడిదారులు ఎత్తుతారు. ఈవిధంగా కూలివాని జీవితం అంతా యజమాని దయమీద ఆధారపడి ఉన్నది. యజమానులకు అమ్మబడిన ఆడపిల్లల విషయంలో యిది ప్రత్యేకమైన సత్యము. నిర్బంధంగా డబ్బు నిలవచేసుకోవాలి అనేది వీరికి అదనపు బంధనే.

పనిలోనుంచి చాలించుకొని వెళ్ళేటప్పుడు డబ్బు యిచ్చేపద్ధతి కొన్ని సంవత్సరాలనుంచి అమల్లో ఉంది. కాని 1931 జనవరి 1 తేది నుండి అది చట్టముగా మారింది. ఈ చట్టము 50 మందికంటె ఎక్కువ మనుష్యులు పనిచేసే ఫ్యాక్టరీలకే, అనగా, మొత్తము పారిశ్రామిక పనివారలలో మూడవవంతు పనివారలకే వర్తిస్తుంది.

ప్రజా సామాన్యంయొక్క శాశ్వత నిరుద్యోగము.

ఎక్కువమంది శ్రమజీవులు పనిలోనుంచి తీసివేయబడ్డ తర్వాత యేవిధమైన జీవన సదు

(మిగతా 16 వ పేజీలో)

కార్మిక సమస్యలు

మదరాసు, నాగపూరు, కాన్పూరు, జనీవా, [illegible]

బొంబాయి, [illegible]

మదరాసు

ఆగష్టు 1వ తేదీలోగా తమ కష్టములను నివారించనిచో, మదరాసు కార్పొరేషన్ పనివారు (అనగా పాకీ పనివారు, డ్రెయినేజి పనివారు, ఎలెక్ట్రిక్ పనివారు మొ॥ వారు) సమ్మె చేయుదురని కార్పొరేషన్ అధికార్లకు యూనియన్ నోటీసిచ్చింది. ఒక సంవత్సరం నుంచీ కార్మికుల యిబ్బందులను గురించి యెన్నిమార్లు తెలియజేసినప్పటికీ, అధికార్లు పెడచెవిని పెట్టడమే సమ్మెకు కారణమని యూనియన్ తెలియజేసింది.

నాగపూర్

ఇచ్చట బట్టల మిల్లులలో పనిచేసే కార్మికులు జూలై 1 వ తేదీ నుంచి సమ్మెచేస్తామని తమ యజమానులకు నోటీసిచ్చారు. వారి జీతముల కోతలో 100 కి 75 వంతుల చొ॥న తిరిగి యివ్వాలని కార్మికుల ప్రధానకోరిక. 100 కి 60 వంతు చొ॥న తిరిగి యిస్తామని కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నిర్ణయానికి కట్టుబడుటకు మిల్లు యజమానులు అంగీకరించారు. కార్మికుల తరఫున రేపు 27 (జూన్) వ తేదీని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశమై ఈ విషయమును గురించి ఆలోచించును. బహుశ ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించెదరు.

కాన్పూర్‌లో నెల రోజులుగా జరుగుతోన్న సమ్మెనుంచి నాగపూరు మిల్లు యజమానులు గుణపాఠమును గ్రహించారనుటకు సందేహం లేదు!

కాన్పూరు

బట్టల మిల్లులలో పనిచేస్తూన్న కార్మికులు సుమారు నెల రోజులనుంచీ తీవ్రంగా సమ్మెను సాగిస్తున్నారు. పికెటింగు జరుగుతోంది. సమ్మెకు నగర, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలు విరివిగా సహాయపడుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమ్మెదార్ల సహాయార్థమై రు 2000 లు యిచ్చింది. అంతేకాక, కాంగ్రెసు రాజధానులలోని యే ప్రభుత్వమూ కాన్పూరు బట్టకు అడ్డు పెయ్యవద్దని కోరింది. దేశంలోని రాష్ట్ర కాంగ్రెసు కమిటీలన్నియు, కార్మిక సంస్థలన్నియు, వెంటనే ధనరూపంగా సమ్మెదార్లకు సహాయం చెయ్యవలసినదిగా హెచ్చరిక గావించింది. అంతేకాదు. రాష్ట్ర కాంగ్రెసు కమిటీయొక్క అధ్యక్షుడు మోహన్‌లాల్ సాక్సేనాగారు తక్షణమే రు 100 ల చొప్పున కాన్పూరు సమ్మెదారుల సహాయార్థమై పంపవలసినదిగా జిల్లాకాంగ్రెసు కమిటీలకు, నగర కాంగ్రెసు కమిటీలకు సర్క్యులర్లు కూడా పంపించారు.

సంయుక్త పరగణాల రాష్ట్ర కాంగ్రెసు కమిటీ ధోరణి దేశమందలి రా. కాం. కమిటీలన్నిటికీ ఆదర్శప్రాయమైనదని చెప్పవచ్చు. అచ్చటి కాంగ్రెసు మంత్రి[illegible] గమనిస్తోంది. [illegible] నెల రోజుల నుంచి [illegible] కార్మికులు [illegible] యజమానులు [illegible] మొక్క [illegible]. కార్మిక సంఘము మొక్క[illegible] మొక్క నిర్ణయములను [illegible] ప్రభుత్వముయొక్క [illegible] అంగీకరించవలసి వచ్చింది.

[illegible] సంయుక్త రాష్ట్రీయ సంఘము (United National Front) [illegible] కాన్పూరులో కాంగ్రెసు పోషిస్తు ఉన్నారు. [illegible] ట్రేడ్ యూనియన్ నాయకులున్నారు. నగర కాంగ్రెసు కమిటీ ఉన్నది. నగర ముస్లింలీగు ఉన్నది. విద్యార్థి సంఘం [illegible]. రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కూడ ఉంది. ఈ సంస్థ లన్నియు [illegible]. [illegible] అనే భేదాన్ని [illegible] సామాజిక సిద్ధాంతము [illegible] 50,000 మందికి పైగా ఉన్న సమ్మెదారుల సహాయార్థమై కృషి చేస్తున్నారు. కార్మికుల సాధారణ కోరికలు [illegible] సహాయ పడుతున్నారు. ఏ పరిమంది [illegible] యజమానుల స్వార్థ [illegible] వేలమంది పేద కార్మికుల ప్రాణాలను [illegible].

[illegible] సంఘము (United National Front) [illegible] పెట్టవలెనో, కాన్పూరు [illegible] కాంగ్రెసు నాయకులు, తీవ్రవాద [illegible] ఒక చక్కని గుణపాఠం నేర్పుతోంది.

జనీవా.

ప్రస్తుతం జనీవాలో జరుగుతున్న అంతర్జాతీయ కార్మిక మహాసభలో భారతదేశము నుండి వెళ్ళిన కార్మిక ప్రతినిధి [illegible], ఎం. యల్. ఏ. గారు ఉపన్యసించుచు, యిట్లు చెప్పినారు.

"ఇండియాలో, కార్మికుల యంచట్యధిక మంది హీనాతిహీనమైన ఆహారమును తినుచున్నారు. అత్యవసరమైన జీవితావసరములు వారికి తగినంతగా లేవు. రైతుల భూములు షావుకార్లు లాగుకొనుట వల్ల వారు పట్టణములకు వచ్చారు. మిల్లు యజమానులిది [illegible] విపరీతంగా తగ్గిస్తున్నారు. బ్రతుకుట కవసరమైన దానిని కూడా యివ్వుటలేదు.

మానవు లనుభవించుచున్న యీ దుర్భర దారిద్ర్య దృశ్యాన్నిచూస్తూ ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యమును కాపాడుట కెట్టి శాసనములు చేయుటలేదు.

పై వాక్యములు కమ్యూనిస్టు నోటినుంచి వచ్చినవి కావు. సోషలిస్టు నోటినుంచి వచ్చినవియ్యూ కావు. పరులేకర్‌గారు కాంగ్రెసు వాదికూడా కారు. బొంబాయి రాష్ట్రంలో ఒక మితవాద నాయకుడు! అయినప్పటికిని యీ మితవాది నిష్కల్మష హృదయంతో భారతదేశమందలి కార్మికుల స్థితిని ఉన్నది ఉన్నట్టుగా వర్ణించారు. సమస్యా పరిష్కార విషయంలో మనలో అనేకమంది ఆయనతో ఏకీభవించక పోవచ్చును. కాని, యదార్థవాదిగా అతడు కార్మికవర్గానికి ప్రాతినిధ్యం వహించి మాట్లాడారు. అంతవరకు అతడు కూడా సామ్రాజ్య వ్యతిరేకియే!

బొంబాయి

పట్టభద్రులైన కొందరు విద్యార్థులు యీ మధ్య కార్మికసేవ చేయుటకై బయలుదేరి, బొంబాయిలో గాంధిగారిని సందర్శించారు. వారితో ఆయన చేసిన సంభాషణలో కొన్ని వింత వింత సిద్ధాంతాలను ప్రకటించారు.

హింసా రాహిత్య పద్ధతులను కార్మికులు చేబట్టటం. తమ బలాన్ని గ్రహించగల్గటం - యీ రెండూ ఉంటే, కార్మికులను పెట్టుబడిదార్లకు చక్కని సామరస్యం యేర్పడగలదని గాంధిగారు చెప్పారు.

ఈ సలహాను గాంధిగారు కార్మిక సేవచేసే వారికి యివ్వడానికి పూర్వం మాటిమాటికి కార్మికులపై లుపాకుల కాల్పించే చీరాల ఫ్యాక్టరీ యజమానుల వంటి పెట్టుబడిదార్లకు యివ్వడం మంచిది. నేటి కార్మిక తగాదాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, అనేకచోట్ల కార్మికులే శాంతముగా ప్రవర్తిస్తూంటే యజమానులు మాటిమాటికీ లాఠీ ఛార్జీలు చేయించడం జరుగుతోంది. కాన్పూరులో శాంతంగా పికెటింగు చేస్తూన్న 100 మంది కార్మికులను పోలీసులు ఎరెస్టు చేశారు. మదరాసులో ప్రెస్ పనివారల సంఘ కార్యదర్శి ఎ. యస్. క్. అయ్యంగారు పికెటింగు చేస్తూంటే యజమాని మనుష్యులు దౌర్జన్యంగా వెనక్కు నెట్టారు. అదియుగాక, ఒక్కొక్కప్పుడు మిల్లు యజమానులు కార్మికులను బుద్ధిపూర్వకంగా రెచ్చగొట్టి హింసా పద్ధతులు చేబట్టేలాగు పురిగొల్పుతారు. హిందూ కార్మికులకు, మహమ్మదీయ కార్మికులకు మతద్వేషాలు రేకెత్తింపజేస్తారు. వీటి అన్నిటికి గాంధిగారు ఏమి సమాధానమిస్తారో!

అంతేకాదు. గాంధిగారు ప్రయత్నిస్తూన్న వర్గ సామరస్య పద్ధతి ఒక్క భారతదేశంలోనే వ్యాపించటం లేదు. కార్మికులను మోసపుచ్చుటకై అనేక దేశాలలో కార్మికుల ప్రతినిధులమని చెప్పుకొనే కార్మిక

(మిగతా 15 వ పేజీలో)

మన రాజకీయాలు

విద్యార్థులూ—రాజకీయాలు

బీహారు రాష్ట్రీశాసనసభలో, సచ్చిదానంద సిన్హాగారడిగిన ప్రశ్నకు జవాబు చెప్పుచు విద్యామంత్రి మహమ్మద్‌గారిట్లు పల్కిరి.

"న్యాయంగాను, ఉచితజ్ఞతలోను దాక్షిణ్యంలోను శాసనాలను ఉత్తరువులను అమలుపరచే ప్రభుత్వాన్ని ధిక్కరించటానికి విద్యార్థులు పూనుకోనంతవరకూ, వారేమిచేసినా అడ్డుపడకుండా ఉండటం నిశ్చయం. కఠిన నిబంధనలను గుడ్డిగా, బలవంతంగా అమలుపరచి, విద్యార్థులను ధైర్యం, ఆత్మబలం, సొంత ఆలోచన, పూనికలేని యంత్రప్రాయులుగా తయారుచేయటం నాకెంతమాత్రమూ యిష్టం లేదు, విద్యార్థులలో మగతనం కలిగించటం నా ఉద్దేశం "

మదరాసు రాజధానిలోనో! "పాఠశాల యొక్కయు, కళాశాలల యొక్కయు విద్యార్థులు రాజకీయ, మత విషయములలో తీవ్రముగా పాల్గొనరాదు " అనేవాక్యం యీమధ్య మదరాసు ప్రభుత్వంచే ప్రకటింపబడ్డ ప్రకటనలో రెండవ క్లాజు.

బీహారులోనూ కాంగ్రెసుమంత్రులే, మదరాసులోనూ కాంగ్రెసుమంత్రులే ఎందుకో దృక్పథంలో యీ భిన్నాభిప్రాయాలు!

ప్రభుత్వోద్యోగులకు విందులు ఈయరాదు

"ప్రభుత్వోద్యోగులను సన్మానించుట మొదలైన సందర్భములలో జరుపబడు సభలలోను, విందులలోను కాంగ్రెసు శాసన సభ్యులు, కాంగ్రెసు కమిటీ కార్యనిర్వాహకులు పాల్గొనకూడదు", అని సంయుక్త రాష్ట్రపు కాంగ్రెసు కమిటీవారు తీర్మానించారు. ఆంధ్ర దేశంలో, ముఖ్యంగా కాకినాడ, గుంటూరు మొదలైన నగరములలో సుప్రసిద్ధ కాంగ్రెసు వాదులు యీమధ్య ప్రభుత్వోద్యోగుల కియ్యబడు విందులలో పాల్గొనడమే కాకుండా, అట్టి విందులను స్వయంగా యేర్పాటుచేయుట. ప్రభుత్వోద్యోగులను, అనగా జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరెండెంట్లను మొదలైన వారిని, ఆహ్వానించుట జరిగింది. ఆంధ్ర కాంగ్రెసు నాయకులు యీ విషయాన్ని గ్రహించి, సంయుక్త రాష్ట్రీ కాంగ్రెసు కమిటీని, ఈ సందర్భంలో మార్గదర్శకముగా తీసుకుంటే, ఎంతైనా బాగుంటుంది.

బాపినీడుగారి పరాకు.

ఈ నెల 19 వ తేదీని కుప్పంలో జరిగిన రాజకీయ సభలో పతాకోత్సవం జరుపుచు, శ్రీ. మాగంటి బాపినీడుగారు ఒసగిన ఉపన్యాసంలో ఈ క్రింది పలుకులు పలికారు.

"మనరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి డిసిప్లినరీ చర్యల నింత తీవ్రంగా నిరసిస్తూ ఉన్న సామ్య వాదులలో మాత్రం డిసిప్లినరీ చర్యలు లేవా? అనునిత్యము, తమ పార్టీలోనే కొందరిని ఒక తరగతినుండి యింకొక తరగతికి వెళ్ళగొట్టుట మొదలుగా గల చర్యలను తీసుకొనుట లేదా. ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారు ....ఇక రష్యాలోనా—డిసిప్లినరీ చర్యలంటే — ఋజువు సాక్ష్యము కూడా లేకుండా శిరచ్ఛేదాలే చేశారు. ట్రాట్‌స్కీ వంటి విప్లవ నాయకునికి దేశంలో స్థానంలేకుండా పోయింది."

నిజమే. పూర్వం విప్లవ నాయకునైనప్పటికీ, నేడు విప్లవ ఘాతకుడు, దేశద్రోహి అయిన ట్రాట్‌స్కీని రష్యా ప్రభుత్వం దేశాన్నుంచి తరిమి వేయడంలో అవలంబించిన ధైర్యాన్ని మెచ్చుకోవాలి. భారతదేశ విప్లవోద్యమ చరిత్రలో కూడా యిట్టి ఘట్టాలు లేక [illegible], భాయి పరమానంద్ [illegible] కాంగ్రెసుకు [illegible] [illegible]

[illegible] ఘాతకులను కాంగ్రెసు [illegible] చూచుట కాంగ్రెసు నాయకుల [illegible]. జస్టిస్ పార్టీవారు కాంగ్రెసు బురఖాలను తొడుక్కొని జిల్లా బోర్డులలోను మునిసిపాలిటీలలోను స్వార్థం కొరకు సభ్యులు కాకుండా చూద్దం - అది కాంగ్రెసు యొక్క ధర్మం. కాంగ్రెసు సంస్థ యొక్క సిద్ధాంతాలకు, నీతికి విరుద్ధంగా ప్రవర్తించే ప్రతివారి పైనను ఎట్టి డిసిప్లినరీ చర్యనైనా తీసికొని తీరాలి. తప్పదు, కాని, కాంగ్రెసులో ఒక శాఖగా పనిచేస్తూన్న కాం. సోషలిస్టు పార్టీ సభ్యులను కాంగ్రెసు నుంచి తరిమివేసి ఎంతవరకు నాయకులు నెగ్గుకు రాగలరో చూద్దాం. ఈ శాసన సభా కార్య క్రమం శాశ్వతం కాదుకదా! అప్పుడు యువకుల అగత్యం నాయకులకు తెలియక పోదు.

డిసిప్లిన్ అనేది కాంగ్రెసు సంస్థకూ కావాలి, కాంగ్రెసు సోషలిస్టు పార్టీకి కావాలి. డిసిప్లిన్ లేకుండా ఏ రాజకీయ సంస్థ ముందుకు సాగలేదు. అట్లే కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కూడ. కాని, ఏ సందర్భంలోను కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తన సభ్యులక్తై, ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెసు వర్కింగు కమిటీవలె, వ్యక్తిగతమైన కారణాలకు ముద్దాయిల స్టేటుమెంట్లు కూడా వినకుండా, యెట్టి డిసిప్లినరీ చర్యలు ఇంతవరకు తీసుకొనలేదు. ఒక జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుని మరొక కాంగ్రెసు వాది బహిరంగంగా, నడివీధిలో, పట్టపగలు హింసించడం కళ్ళారచూచి కూడా ఎట్టి డిసిప్లినరీ చర్యయు తీసికొనక పోవటం కాంగ్రెసు యొక్క మూల సిద్ధాంతాలతో యే విధంగా సమన్వయిస్తారో తెలియదు.

రాజాజీ మౌనవ్రతం

ప్రేమప్రకాశ్. హజారా సింగ్, ఖుషీరాం శంభునాద్, బచ్చులాల్ అనే యువకులు మదరాసుప్రభుత్వంచే ఊటీబ్యాంకుకేసులోను మదరాసు బాంబుకేసులోను యావజ్జీవశిక్ష విధింపబడిన రాజకీయఖైదీలు, వీరు ప్రస్తుతం యు.పి. పంజాబు రాష్ట్రీముల జైళ్ళలో మ్రగ్గుతున్నారు. వీరిని విడుదలగాని ట్రాన్స్‌ఫరెగాని చేయుట అంగీకారమా కాదా అని యు. పి. మంత్రులు మద్రాసు ప్రధానికి వ్రాస్తే, ఆయన ఎట్టి జవాబు గాని ఈయుటలేదు, అనేకమంది దౌర్జన్యనేరములకు శిక్షింపబడ్డ రాజకీయ ఖైదీలను విడుదలచేసిన రాజగోపాలాచారిగారికి ఇప్పుడెందుకో యింతమౌనవ్రతం!

సేన—సేనాధిపతి

" భారత సంస్థానప్రజల మధ్య ఎవరైనా పనిచేయ దలచుకొంటే, సంస్థానప్రజల కష్టములు నివారింపదలచుకొంటే, వారు సమస్త త్యాగములకు సిద్ధపడి ఉండాలి. సంస్థానముల యెడలను, అట్టి పోరాటముల యెడలను కాంగ్రెసుసంస్థ తాటస్థ్యముగా ఉండును. ఇదియే నేటికాంగ్రెసుయొక్క వైఖరి"

పైవిధముగా సర్దార్ వల్లభాయి పటేలుగారు ధార్ సంస్థాన ప్రజలకు సలహాయిచ్చారు కాని, యీమధ్యనే జయప్రదంగాజరిగిన మన్సా రైతుల సత్యాగ్రహంలో పటేలుగారు తటస్థంగా లేరు. రైతులపక్షాన్ని వహించి వారికోరికలు సంస్థానాధీశ్వరుడు అంగీకరించేలాగు ఒత్తిడి కలుగ చేశారు.

కాబట్టి, నేడు దేశంలో రోజురోజుకు తీవ్ర [illegible] సంస్థాన ప్రజల ఉద్యమంచూస్తే కాంగ్రెసు [illegible] సరిగా అట్టి [illegible] వహించవలసి [illegible] నిర్ణయాలు [illegible] మొత్తు న్నాయి. సేన[illegible] నడుస్తోంది!

కారణంలేని [illegible]

డాక్టరు పట్టాభిగారు హైదరాబాద్ [illegible] నంలో కాలు పెట్టరాదని ఆంక్ష [illegible] హైదరాబాదు ప్రభుత్వం చూపిన కారణంలేని కంగారును విశదపరచుచు, నిషేధాన్ని పూర్తిగా ఖండిస్తూ హైదరాబాద్ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, హైదరాబాద్ సంస్థాన ప్రజల సంఘాధ్యక్ష, కార్యదర్శులు ఇంకా పలువురు నాయకులు జాయంటు స్టేటుమెంటు నొకదాని నిచ్చిరి.

కాంగ్రెసు సంస్థ అంటే సంస్థాన ప్రజల్లో యెంత గౌరవం, ఎంత భక్తిఉన్నదో వీరి స్టేటుమెంటువల్ల తెలిసికోవచ్చు. ఇంతభక్తి విశ్వాసములతో కనిపెట్టుకొని ఉన్న అమాయక ప్రజలను నిత్యపోరాటాలలో కాంగ్రెసు పాల్గొనక పోవటం నిజంగా దేశంయొక్క దురదృష్టమే! వచ్చే సంవత్సరపు కాంగ్రెసు మహాసభలో నైనా హరిపూర్ తీర్మానాన్ని రద్దు చేయుటకు డెలిగేట్లు కృషిచేయాలి.

రాజకీయ ఖైదీలకు సౌకర్యాలు.

సంయుక్త పరగణాలలో జెయిళ్ళను సంస్కరించుటకు కాంగ్రెసు మంత్రులు యీ క్రింది పనులు చేయనున్నారు.

1. స్వలాభము కొరకై గాక, రాజకీయోద్దేశముతో నేరమాచరించి నందులకై శిక్షింపబడు ప్రతి వ్యక్తి రాజకీయ ఖైదీ అగును.

2. రాజకీయ ఖైదీలందరు ప్రత్యేకించి ఒక తరగతిలో ఉంచబడుదురు.

3. గవర్నమెంటు ఖర్చుమీద వారికొక వార్తా పత్రికయు, సొంతఖర్చు మీద యితర వార్తా పత్రికలను సప్లయి చేయవలెను.

4. వారమున కొకసారి మిత్రులతోగాని, బంధువులతో గాని ఇంటర్వ్యూ చేయుటకు హక్కు గలిగి యుండవలెను.

5. వారమున కొక ఉత్తరం,

6. బయట వారు నిద్రించుటకు సదుపాయం.

7. రాజకీయ ఖైదీలచే నిర్బంధించి యే పనియు చేయించరాదు,

8. రాజకీయ ఖైదీలలో [illegible] [illegible] మొదలైనవి సప్లయి చేయవలెను.

9. ఏ జైలులోను అడ్డ అడ్డీలతో బేడీల వేయుట, కొరడాతో కొట్టుట యెంతమాత్రము కూడదు.

10. చీకటికొట్టులో ఏకాంతవాస శిక్ష యే ఖైదీకిని విధింపరాదు.

ఇవి ప్రధానమైన సంస్కరణములు. యే సంస్కరణల కొరకు జతీన్‌దాసు ప్రాణములు విడిచాడో, ఏ సంస్కరణల కొరకు నిత్యము భారతదేశపు జైళ్ళలో నిరవధ వ్రతములు చెలరేగి పోవుచున్నవో, అట్టి సంస్కరణములను సంయుక్త రాష్ట్రీ ప్రభుత్వం తమ అధికారం క్రింద నున్న జైళ్ళలో అమలులో పెట్టుటకు పూనుకోవడం కాంగ్రెసు సంస్థయొక్క ఘనతను చాటుతుంది,

పెద్ద మార్పులు రావాలి.

" భారతదేశం నేడు ఎట్టిదశలో ఉన్నదంటే, దేశమందలి పరస్పర వైరుధ్యాలు పైకి కనపడ్డంలేదు,

శాసనోల్లంఘనం మొదలైనవిలేవు, కాని, యీ బాహ్యస్వరూపానికి క్రింద బ్రహ్మాండమైన ఒకశక్తి దాగియుంది, గొప్పమార్పు ఒకటి తప్పక రావలసియున్నది",

అని జవహర్లాల్ పండితుడు లండన్‌పార్ల [illegible] ఉపన్యాసమిచ్చుచు పలికెను,

[illegible] యేర్పడుటకు పూర్వమే, యిప్పటి[illegible] కాంగ్రెసు కమిటీలు, రైతుసంఘాలు, [illegible] సంఘములు, సోషలిస్టు పార్టీలు ప్రజాసామ్యానికి నిర్దిష్టమైన [illegible] క్రమంపి[illegible], వారిని సిద్ధంచెయ్యాలి,

సరిహద్దులో బాంబుల వర్షం

పశ్చిమోత్తర సరిహద్దులో ప్రజలపై బ్రిటీషు సేనలు కురిపించుచున్న బాంబులవర్షం ఎట్టి పరిస్థితుల్లో అమలు జరుగుచున్నదో విచారించి రిపోర్టు చేయుటకు బ్రిటీషు వారితో కూడిన విచారణ సంఘాన్నిగాని, అంతర్జాతీయ సంఘాన్నిగాని నియమించుటకు అవసరంలేదని పార్లమెంటులో బ్రిటీషు ప్రధాని చెప్పాడు.

ధనవంతుల మంత్రివర్గం

"ఈ మంత్రివర్గంలో అందరూ భాగ్యవంతుల కుటుంబాల నుంచి వచ్చినవారే. వీరు ఎసంబ్లీ యొక్కగాని, దేశం యొక్కగాని అభిప్రాయమును ప్రతిబింబించరు. ప్రస్తుత పరిస్థితులలో బ్రిటిషు సామ్రాజ్యవాదుల యొక్కయు, బెంగాల్ జమీందార్ల యొక్కయు సేవయే వీరి ప్రధాన కర్తవ్యము. బెంగాలులోని ప్రజాబాహుళ్యమునకు వీరెట్టి మంచి పనియు చేయలేదు."

పైమాటలు బెంగాల్ మంత్రి వర్గములో సభ్యుడైన నోషరాలీ రాజీనామా యిచ్చుటకు పూర్వం ప్రధాన మంత్రియొక్క జాబునకు ప్రత్యుత్తరమిచ్చుచు వ్రాసిన లేఖలోని వాక్యములు.

సరిహద్దు కాంగ్రెసు—తమిళ కాంగ్రెసు

సరిహద్దు రాష్ట్రీ ప్రధాని (నిరుద్యోగ సంఘ ప్రతినిధులతో) "మీ ఎసోసియేషనుకు నేను సర్వవిధముల సహాయము చేయుటకు ఎల్లప్పుడు సంసిద్ధుడను, గవర్నమెంటు డిపార్టుమెంటులో ఎట్టి ఖాళీలు వచ్చినప్పటికీ మీ ఎసోసియేషన్ అర్జీలు వ్రాసుకొన వచ్చును. త్వరలో ప్రభుత్వం నిరుద్యోగ శాఖ నొకదానిని నిర్మించి, సరిహద్దు రాష్ట్రీమందలి నిరుద్యోగులను గురించి లెక్కలు తీయబడును."

(మిగతా 12 వ పేజీలో)

ప్రపంచానికి దారి జూపే రష్యా కార్మికోద్యమం

1917 అక్టోబరులోని ప్రపంచ విఖ్యాతమైన రష్యన్ విప్లవంలో ట్రేడ్ యూనియన్లు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద ప్రధానమైన పాత్ర వహించినవి. విప్లవానంతరం జాతీయ ఆర్థిక విధానాన్ని సుస్థిరపరచి సోషలిజాన్ని నిర్మించే సమయంలోనూ అవి తీవ్రపాత్ర వహించసాగినవి.

కాపిటలిస్టు దేశాల్లోని ట్రేడు యూనియన్ల సంస్కరణ నాయకులు, కార్మికోద్యమం యొక్క సాంప్రదాయాలను కాపాడేవారుగా నటిస్తున్నప్పటికీ, వాస్తవంలో కార్మికవర్గం యొక్క స్వాతంత్ర్య పోరాటంలో వీటికేమాత్రం నిలువ లేకుండాచేసి, కార్మిక వర్గ దృష్టిలో వాటికి ప్రాధాన్యత లేకుండా చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. అవి రాజకీయంగా జోక్యం కలుగ చేసుకోకూడదని, వాటి దినదిన కష్టాలను పోగొట్టుకోటానికి, యెక్కువ కూలిని సంపాదించుకోటానికి, అవసరమైన పోరాటాలలో సంతృప్తిపడి ఉండాలనిందని ఉపదేశించుతారు. రియాక్షనరీ నాయకులు యిటువంటి పోరాటాలను కూడ అడ్డపడతారు కార్మిక వర్గానికి [illegible] ద్రోహకరంగా కూడా యజమానులతో [illegible] చేసుకుంటారు. అవిధం [illegible] స్థితులలోను. వే[illegible] గిస్తుంటారు.

[illegible] కార్మి[illegible] యిది సంపూర్ణ [illegible]

శాసన సమ్మతంగా ఉండే ట్రేడు యూనియన్లు ఉన్న కాపిటలిస్టు దేశాల్లో కార్మికవర్గపు ఆశయాలకు వ్యతిరేకంగా కావించబడే శాసనాలు, అవేవారి కోర్కెలను కాపాడేవని, వారి కష్టాలను పోగొట్టేందుకు జరిగే పోరాటాలను నడిపేవని, క్యాపిటలిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాజకీయ పోరాటాలను నడిపేవని కార్మికులకు నిరూపిస్తున్నవి.

ఈ విధంగా ట్రేడు యూనియన్లు కార్మికులందరికి గొప్ప ఆకర్షణశక్తిగా తయారవుతున్నవి. కార్మిక పోరాటాల్లో బలవత్తరమైన ప్రజా సంస్థలుగా అభివృద్ధి అవుతున్నవి. ఫ్రాంసులోని కార్మికోద్యమపు తీవ్ర అభివృద్ధిని బట్టి యిది స్పష్టపడుతుంది. అచ్చట కార్మికోద్యమంలో సమగ్రమైన ఐకమత్యత నిర్మించబడింది. కార్మిక సంఘాలు ప్రజా బాహుళ్య సంఘటనా ఉద్యమంలో తీవ్రంగా పాల్గొన్నాయి.

బోల్షివిక్ పార్టీతోటి సన్నిహిత సంబంధం లేకుండా రష్యన్ ట్రేడు యూనియన్ల నిజమైన బలమును తెలుసుకోటం చాల కష్టం.

అక్టోబరు సోషలిస్టు విప్లవం, అప్పుడు, కెరెన్‌స్కీ ప్రభుత్వం కింద విప్లవ వ్యతిరేకులు మెన్షివిక్కులు, సోషల్ రివల్యూషనరీల సహాయంతోటి, విప్లవకరీ విప్లవంయొక్క లాభాలను నాశనం చేయటానికి సంసిద్ధమైనప్పుడు, ఆవిప్లవ వ్యతిరేకులను యెదుర్కోటంలో కార్మిక ప్రజాసామాన్యాన్ని, సోల్జర్లను కూడ గట్టుకు రావటానికి బోల్షివిక్ పార్టీకి పెట్రోగ్రాడ్, మాస్కో, ట్రేడు యూనియన్లు సాయపడినవి. 1917 ఆగస్టులో, బోల్షివిక్ నాయ[illegible] ట్రేడు కౌన్సిలు, మెన్షివిక్కులు, సోషల్ రివల్యూషనరీల ప్రతి

కూలాన్ని లక్ష్యం చేయకుండా మాస్కో పని వారల జనరల్ స్ట్రయికును జయప్రదంగా నడిపించింది. అక్టోబరు విప్లవాన్ని నడిపటంలో, కార్మికుల రెడ్‌గార్డును యేర్పాటు చేయటంలో ట్రేడు యూనియన్లు ముఖ్యపాత్ర వహించినవి.

ట్రేడు యూనియన్ల మీద బోల్షివిక్కులు (కమ్యూనిస్టులు) యెక్కువనున్న పలుకుబడి 1918లో సమావేశమైన ట్రేడు యూనియన్ల కాంగ్రెసుకు 65.5% ప్రతినిధులను తీసుకురాగల్గింది. వీరందరు కమ్యూనిస్టులు సూచించిన కార్యక్రమానికే, సంధాకే ఓటు చేశారు. మెన్షివిక్కులు, సోషల్ రివల్యూషనరీలు ట్రే[illegible] యూనియన్లను తమ పలుకుబడి కి[illegible] పెట్టుకోటానికి, విప్లవ [illegible] జోక్యం లేకుండా చే[illegible] ర్నాల సన్ని[illegible] పార్టీతోటి [illegible] ట్రేడు యూని[illegible] నిర్మించటంలో, ఉత్పత్తి[illegible]

తంగా కార్మిక వర్గం యొక్క పరిస్థితులను అభివృద్ధి పరచటంలో తీవ్రకృషి సల్పుతున్నవి. ఆదనంగా ప్రభుత్వ యంత్రంలో కార్మిక వర్గపు ఆశయాలకు సానుకూల పడే ముఖ్య కర్తవ్యాలన్ని వాటికి యివ్వబడినవి.

రష్యన్ ట్రేడు యూనియన్లకు ఉన్న ముఖ్య బాధ్యతలలో ఒక బాధ్యత కార్మికులను సోషలిస్టు పంథా మీద తయారు చేయటం, వారి టెక్నికల్ పరిజ్ఞానాన్ని వృద్ధిపర్చటం.

వీటితోబాటు, యూనియన్ సభ్యుల విజ్ఞాన సంబంధమైన, అధిక సంబంధమైన దైనందిన ఆశయాల కొరకు చేసే కృషికి యివి ఏమాత్రం తీసిపోవు. వాటిని నెరవేరుస్తుండటం వల్ల కార్మిక వర్గం యొక్క శ్రేయస్సును అభివృద్ధి పర్చుటకు అవసరమైన పునాదులు యేర్పడతయి.

సోవియట్ ప్రభుత్వం యీ పన్లను నెరవేర్చటంలో ట్రేడు యూనియన్లకు యిచ్చిన ప్రాముఖ్యత, కార్మికుల యొక్క పిలుపు కమిస్సరియట్ ట్రేడు యూనియన్ల సెంట్రల్ కౌన్సిలు [illegible] తీసుకొచ్చిన

సమ్మేళనం వల్ల [illegible] కార్మిక సంరక్షణ, లేబరు యిన్స్పెక్షన్, ప్రభుత్వపు సోషల్ యిన్సూరెన్సు బడ్జెట్టు మీద మేనేజ్‌మెంటు మొదలగు వన్ని ట్రేడు యూనియన్ల సెంట్రల్ కౌన్సిలుకు యివ్వబడినాయి.

ప్రభుత్వం యొక్క [illegible] సోషల్ యిన్సూరెన్సు బడ్జెట్టును [illegible] ట్రేడు యూనియన్లు మానేజి[illegible] మొదలగు కా[illegible] కార్మికులు [illegible] అయి [illegible] యేర్పడు [illegible] కూడ ఉన్నాయి. [illegible] యిన్సూరెన్సు బడ్జెట్‌లో నుంచి పోషిం[illegible]న్న విశ్రాంతి శాలలను, ఆరోగ్య శాలలను జరుపుతున్నాయి. అసంఖ్యాకమైన కార్మికులు సంవత్సరం సంవత్సరం యీ సంస్థలలో విశ్రాంతి చికిత్సలు పొందుతుంటారు.

ట్రేడు యూనియన్ ఆస్పత్రులను, [illegible] గృహాలూ శిశు పోషణాలయాలూ చిన్న పిల్లల ఆటపాటలకు అనువైన సంస్థలు. అవేవీ ప్రాంతపు పాఠశాలలు, వేసంగి పాఠశాలలను సోషల్ యిన్సూరెన్సు నిధిలోనుంచి నడుపుతున్నాయి.

లేబరు యిన్స్పెక్షన్ సంబంధమైన పనికిక్కడ ట్రేడ్ యూనియన్లు బాధ్యులుగా ఉంటున్నాయి. కాపిటలిస్టు దేశాల్లో కార్మిక సంరక్షణ నిర్లక్ష్యం చేయబడుతుంటే, ఫ్యాక్టరీ యిన్స్పెక్టర్లు కార్మికుల కష్టాలను చూడకుండా నిద్రపోతున్నపుడు సోవియట్ ప్రభుత్వంలో కార్మిక సంరక్షణ, దానికి సంబంధించిన నిబంధలను అమలులో పెట్టే విషయంలో ట్రేడు యూనియన్లు చాల జాగ్రత్తగా ఉంటుంటయి. యూనియన్లచేత తర్ఫీదు యివ్వబడిన లేబరు యిన్స్పెక్టర్లు 6000 మందిఉన్నారు. వీరు పరిశ్రమలలోని పనివారల సహాయంతోటి కార్మికరక్షణ సంబంధమైన కార్యాలమీద అజమాయిషి చేస్తుంటారు.

ఒక పరిశ్రమలో ఉన్న ట్రేడు యూనియన్ ఆ పరిశ్రమ యొక్క మానేజిమెంటుతోటి సమిష్టి ఒడంబడికను చేసుకుంటుంది. ఈ ఒడంబడిక ఆ పరిశ్రమలోని కార్మికుల పరిస్థితులను సరిచేస్తుంటుంది. ప్రతి విషయంలోను ఆఖరి నిర్ణయం ట్రేడు యూనియన్‌ది. కొన్నికొన్ని పరిపాలనా సంస్థలలో నుంటున్న నిరంకుశత్వానికి గురిగాకుండా కార్మికుల ఆశయాలను కాపాడుతుండే బాధ్యత ట్రేడు యూనియన్లది. కార్మికులకు మానేజిమెంటుకు మధ్యవచ్చే తగాదాలను ప్రత్యేక డిపార్టుమెంటల్ కమిషన్లు పరిష్కారం చేస్తాయి. ఈ కమిషన్లలో సమానంగా యెన్నుకొనబడిన మానేజిమెంటు యొక్క ప్రతినిధులు, ట్రేడు యూనియన్ సభ్యులైన కార్మికులు ఉంటారు. రాజీపడనట్లయితే, లేబరు యిన్స్పెక్టర్లు ఆ తగాదాల్ని పరిష్కరించారు.

ఏదేని ఒకానొక పరిశ్రమలోని కూలీల యొక్క హక్కులను గూర్చి, విధులనుగూర్చి ప్రభుత్వంచే చేయబడిన చట్టముల విషయములో లేక పరిశ్రమ నిర్వాహకుల హక్కులను గూర్చి, విధులను గూర్చి సందేహము ఉద్భవించినపుడు ప్రత్యేక పరిష్కారపు కోర్టులే (Arbitration courts) నిర్ణయమునకు వచ్చును. ఈ కోర్టులు న్యాయ శాఖయొక్క అంతర్భాగమే. ఈ కోర్టులలో అన్ని సల్లగా పనిచేసేవారు కార్మిక సంఘాలలోని కూలీలచే యెన్నుకో బడుదురు.

అభివృద్ధి అవుతున్న ఉత్పత్తి నుంచి లభిస్తున్న ఆదాయమూ, పరిశ్రమలను నడపటం కోసం ఖర్చుపెట్టే దానిలో పొదుపుచేసి మిగిల్చిన ధనమూ, యీ రెండు కూడి డైరెక్టరు ఫండుగా యేర్పడుతుంది. ఇది కార్మిక సంఘాల అధీనంలో ఉంటుంది. ఈ ధనాన్ని కూలీల యొక్క జీవిత పరిస్థితులను పెంపొందింప చేయటానికి ఉపయోగిస్తారు.

కూలీలకు నివాస గృహాలు యేర్పరచేట్టు చూట్టంలో కార్మిక సంఘాలు శ్రద్ధవహిస్తయి.

కొత్తగా కట్టబడిన బస్తీలలో యెవరెవరికి యేయే భాగాలియ్యాలో కార్మిక సంఘాలు నిర్ణయిస్తయి. ఉన్న నివాస గృహాలమీద అధికారం సంఘాలదే. కార్మిక సంఘాల యొక్క పనులలో ముఖ్యమైనది ట్రేడు యూనియన్ల సభ్యుల యొక్కయు, వారి కుటుంబముల యొక్కయు, (వీరు 4 కోట్లకు పైన ఉంటారు) విజ్ఞానాన్ని మనోవికాసాన్ని అభివృద్ధి చేయటం. దీనికొరకు కార్మిక సంఘాలు అసంఖ్యాకంగా విజ్ఞాన మందిరాలు, క్లబ్బులు, గ్రంథాలయాలు, ఆటల స్థలాలు నిర్మించటం, రాజకీయ తరగతులను (Political classes) నడపటం, చారిత్రాత్మక ప్రదేశాలను చూట్టానికిని, సంతోషముగ ప్రయాణాలను సాగిస్తుండటం పూనుకొంటున్నాయి. కొత్తగా వచ్చిన రాజ్యాంగ విధానాన్ని అమలు పర్చటంలో సోవియట్ ట్రేడు యూనియన్లు చాల బాధ్యతను వహించినవి. సోవియట్ యూనియన్‌లోని శాసన సభలకు అభ్యర్థులను నిలబెట్టటానికి హక్కున్నట్టి సంస్థలలో ట్రేడ్

(మిగతా 13 వ పేజీలో)

రష్యా కార్మికులు

నేటి ప్రపంచం

స్పైన్ జయించుతుంది!

“స్పైన్ ప్రభుత్వ పక్షం జయించుతుందని ప్రతివాని నమ్మకం. అది చూచి ఆశ్చర్యపడ్డాను. ఇంకా రెండు సంవత్సరాలు యుద్ధం సాగుతుందని ప్రజలనుకొంటున్నారు.... పట్టుబడ్డ జర్మను, ఇటలీ ఖైదీలకు ప్రభుత్వం ఇచ్చే ఆహారం బాగున్నది. మనం తినే తిండికన్నా బాగా ఉన్నది.” ఇవీ జవహరుని వాక్యాలు. “అయ్యో! ఇంకెక్కడి స్పైన్” అని అనుకొన్నవారు నేడాశ్చర్యపోతున్నారు. ఒక నెలగాదు. రెండ్నెల్లగాదు. దాదాపు రెండు సంవత్సరాలు గావచ్చింది అయినా స్పైన్ ఓడలేదు.

ఒకరోజు యుద్ధం ఆగినకొలదీ [illegible] బలం చేకూరుతున్నది. మే 28 వ తేదీన [illegible] ప్రభుత్వానికి [illegible] ఉన్నారు.

[illegible]—ఇటలీ—[illegible] సంభాషణలు ఫలించినట్లు కన్పడలేదు. [illegible] బ్రిటన్‌కూ, ఇటలీకి గల [illegible], స్పైన్‌లోని వలంటీర్ల సమస్యయే. ఎలాగైనా, నాన్ ఇంటర్వెన్షన్ కమిటీద్వారా సోవియటు ప్రతినిధి కాగా చెప్పినటుల అది స్పైన్ ప్రభుత్వానికి అంతా బంద్ చేయాలని తలచుతుంది. కాని జనరల్ ఫ్రాంకోకుకావలసినదంతా వస్తుంది. దీనికికారణం సముద్రపు కంట్రోలుయొక్క అసమర్థతయే.” నాన్‌ఇంటర్వెన్షన్‌కమిటీసూచనలు త్వరలో పూర్తిఅయి సంధికివస్తారని మొదట తలచారు. కాని ధనసమస్య వచ్చేసరికి వెనుకాడారు, స్పైన్‌లోని వలంటీర్లను వెనక్కి మరల్చాలంటే ఈనాడు, 2,250,000 టౌనులు ఖర్చు అవుతుంది, దాన్ని గురించి చర్చలు జరుగుతున్నాయి గాని ఫలితాలు ఏమిటి? ఎప్పటి కపుడు ఫలించుతున్నాయంటున్నారు, కాని ఫలించడం అనేదివస్తే అది దుష్ఫలితం దప్ప మరేమీ కాదు.

వరుస వరుసగా బ్రిటిష్ స్టీమర్లు మునిగిపోతున్నాయి. విద్రోహులే ముంచుతున్నారని తేలిపోతున్నది కూడాను. అయినా బ్రిటిష్ ప్రధాని మాత్రం తొణకడం లేదు. లాయడ్ జార్జి గర్జించినా, కార్మిక సభ్యులు కన్నెర్రజేసినా అతనికి ఫాసిస్టులకు వంగి వంగి సలాములు కొట్టడంలోనే “యూరప్‌లో శాంతి” కన్పించుతున్నది.

అలికాంటి నగరంపై విద్రోహుల విమానాలు బాంబుల గురిపించుతూనే ఉన్నాయి. మామూలుగానే జనులు చనిపోతున్నారు.

ఈసారి రిపబ్లికన్ ప్రభుత్వం బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వాలకు ఒక విషయం తెలియజేసినట్లు తెలుస్తుంది. విదేశస్థులు తమపై బాంబులు వేస్తుంటే తాము కూడ జినోవా, నేపిల్సు, రోము నగరాలపైన బాంబులు వేస్తామని చెప్పిందట! వద్దు వద్దంటూ బ్రిటిష్ ప్రభుత్వాలు బార్సిలోనాకు కబుర్లు పంపాయి. రోములో అలజడి హెచ్చింది. ఇటలీ పత్రికలు “మేము అసమ్మతి పత్రాలతోగాదు — తుపాకు గుండ్లతో జవాబు చెబుతాం... బార్సిలోనా బెదరింపు నిజమైతే రిపబ్లికన్ ప్రభుత్వపు భవిష్యత్తు, కొన్ని రోజుల్లోకాదు — నిమిషాలలో లెక్కచేయవచ్చు” అంటూ హడావిడిచేశాయి.

నిజంగా స్పైన్ రిపబ్లిక్ ప్రభుత్వం ఇందుకు సంసిద్ధంగా ఉందా? ఇదేమైన తేలికైన పద్ధతేనా? అని మనం ఆలోచించాలి. బ్రిటన్, జర్మనీ, ఇటలీలతో గలిసి ఫ్రాంసునుకూడ తమవైపుకు త్రిప్పుకొని ‘నాల్గు రాజ్యాల ఒడంబడిక’ ఒకటి గావించుకొని, సోవియట్ రష్యా ఫ్రాంసు మైత్రిని భగ్నంకావించాలనీ, స్పైనును ఫాసిస్టులకు బలి ఈయాలని సంకల్పము. దీనికంతా స్పైన్ ఆధారం. కాని అది కుదరలేదు. ఫ్రాంసు రష్యా మైత్రి భగ్నం కాలేదు. స్పైను [illegible] ద్రోహం [illegible] ఫాసిస్టుల ముఠాతో బ్రిటన్‌తో [illegible] ఫ్రాంసు వాం[illegible] స్పైన్ యుద్ధం[illegible] లో [illegible] ఉంది. [illegible] లో స్పైన్‌ప్రభుత్వం ఇటలీలో బాంబులు వేస్తే, ఇటలీ యుద్ధానికి ఉరికే స్థితిలో ఉందా? [illegible] యా లొంగడం లేదు. దేశం ఆర్థికంగా బాధపడుతున్నది, అందుకోసరం ప్రపంచ యుద్ధానికి తలపడటానికి ఇటలీ సాహసించదనే ఉద్దేశ్యంతో బార్సిలోనా ప్రభుత్వం ఈ బెదిరింపుజేసి ఉండవచ్చు. లేక ప్రపంచ యుద్ధానికి తయారుగాని బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు యుద్ధ భయంచేత, జర్మనీ ఇటలీ బాంబులు స్పైన్‌లో పడకుండ ఆపుచేయడానికి వారు ప్రయత్నమైనా చేస్తారనియైనా బెదరింపు బెదరించి యుండవచ్చు....

చైనా జపాను యుద్ధం

గొరిల్లా పద్ధతులకు గడంగిన చైనా అంతటితో ఊరుకోలేదు. ఇపుడు ఎదురు దాడికి కూడ సిద్ధమయినది. షాన్సీలో 2 లక్షల సైన్యం ప్రవేశించడం మొదలుకొని, చైనా జపానుల వాయువిమాన యుద్ధాల ఫలితం చూస్తే, చైనా ఏమాత్రం లొంగలేదని తెలుస్తుంది. జపాను ఆక్రమించుకొన్న స్థలాలలో కూడ స్థిరంగా పునాది ఏర్పడలేదు. బ్రిటన్‌లో జపాను రాయబారి క్రిందటి వారం ఒకటి ప్రకటించాడు. దాన్ని చూస్తే జపాను ఆశయాలేమిటో తెలుస్తాయి. “శత్రువుల మీద, పట్టణవాసులమీద బాంబుల వేయడం శిక్షణ-ఉత్సాహాన్ని భగ్నం గావించడానికి”కట! కాని భగ్నం అయిందా? కాలేదు. శత్రువులను తరిమివేయాలనే పట్టుదల చైనావారికి హెచ్చింది.

చైనా కాంపైన్ కమిటీ ఒక ప్రాతినిధ్యం పంపింది. రాయబారి ఇలా సమాధానం ఇచ్చాడు. “భూకంపం వచ్చాక, మా నాగరికత అంతా నష్టం పొందిన అనుభవం గల్గి ఉండికూడా” తమ చర్యలను సమర్థించు కొంటున్నాడు రాయబారి.

చైనాలో దినదినం పెరుగుతున్న జపాను వ్యతిరేక ఉద్యమాన్ని నాశనం గావించా లనుకొన్నారు, కాన చైనాలో ఒక భాగంలో యుద్ధాన్ని కేంద్రీకృతం చేయవచ్చునని తలచారు. కాని లాభం లేకపోయింది. షాంఘైనుండి నాంకింగ్, నాంకింగు నుండి సూచౌ, అక్కడనుండి కాంటన్ వరకూ బాంబులతో ధ్వంసం చేసుకొంటూ, అమాయక ప్రజలను చిత్రవధ గావించుచూ జపాను పోయింది. అయితే రాయబారిగారి చింత చూడండి! “శాంతి సంభాషణలు ప్రారంభం కాలేదు, జర్మనీ చేయదలచినా విఫలమయినవి.”

నిజంగా శాంతి కావాలనే జపాను వాంఛిస్తే తోక ముడుచుకొని వెనక్కి పోవాలి, కాని, చైనాకు సహాయం గావించే రష్యాకు తీవ్ర శత్రువు అయిన జర్మనీచేసే రాయబారాలా ఫలించేవి? ఇక బ్రిటన్ అమెరికాలున్నాయి, అవీ సంధికి ముందుకు రాలేదు. కారణం? జపానుదాడి వారి హక్కులకు భంగం. ఎవరి సాయం లేకుండానే చైనాను మ్రింగుదామన్న ఆశకొలదీ, బ్రిటిష్ అమెరికా ఆఫీసర్లను ఎన్నో అవమానాలు గావించారు. కాని ఆ పొగరణగినది. ఇపుడు సంధి అంటూ రావాలి. పైకి సంధి అని చెప్పి, ఇప్పటి వరకు జయించిన భాగాలనైనా, నిలబెట్టుకోవాలని జపాను. కాని అది సాధ్యంకాలేదు, అందువల్లనూ తన మంత్రివర్గం తీవ్రయుద్ధానికే పురికొల్పుతూ ఉంది. దీనికి ఆ రాయబారి ప్రకటనే ఆధారం. అతడిలా అన్నాడు. “జపాను ప్రభుత్వం కాంటనేదాకా బాంబుల వేయాలని తలంచలేదు. కాని చైనా ప్రజలను అప్పటి నుండి యుద్ధరంగానికి దూకే ప్ర[illegible] నాశనం గావించాలి. మా నూతన [illegible] త్వరలో వీలయితే అంత త్వరలో [illegible] అని తలుస్తున్నది.”

కాని జపాను కోర్కె సాగ[illegible] [illegible] యుద్ధంచూచాక అసాధ్యం. స్పైనే ఇటలీ జర్మ[illegible] సహాయంతోనే ఫ్రాంకో రెండేళ్లయినా జయించ[illegible]. యూరప్ రాజకీయాల్లోబడి — [illegible] చేయడంలేదు జపానుకు. అలాంటి జపాను [illegible] క్రుంగిపోతున్న జపాను — [illegible] పోరాడే జాతీయ కమ్యూనిస్టు సై[illegible] అందు లోనూ త్వరగా [illegible]

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘ సాధారణ కార్యనిర్వాహక వర్గముల సభలు.

జూలై 11 వ తారీఖున వుదయం 8 గంటలకు ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘ కార్య నిర్వాహక సమావేశమున్నూ, సాయంత్రం 2 గంటలకు సాధారణ సమావేశమున్నూ, తూర్పు గోదావరి జిల్లా తుని తాలూకా సూరవరం గ్రామములో ఆంధ్ర రాష్ట్ర రైతు మహా సభా హాలులో జరుగును గాన సభ్యులెల్లరు రాప్రార్థితులు. ఇదియే నోటీసుగ భావించి రా ప్రార్థన.

కార్యక్రమము

కార్యనిర్వాహక వర్గ సాధారణ సమావేశము.

1. కార్యదర్శి సాంవత్సరిక రిపోర్టు చదువుట.
2. సంఘ జమా ఖర్చులను అంగీకరించుట.
3. మహాసభ తీర్మానములను చర్చించుట.
4. కార్యదర్శి ప్రవేశపెట్టు యితర విషయములు.

కార్యక్రమము. సాధారణ సమావేశము.

7 వ ఆంధ్ర రాష్ట్ర రైతు మహాసభ.
తుని తాలూకా సూరవరంలో.

7 వ ఆంధ్ర రాష్ట్ర మహాసభ తూర్పు గోదావరి జిల్లా తుని తాలూకా సూరవరం గ్రామములో జూలై 12, 13 తారీఖులలో జరుగును. అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి ఆచార్య గోగినేని రంగనాయకులుగారున్నూ, యితర రైతు నాయకులును సభకు వచ్చెదరు. 12 వ తారీఖున విషయ నిర్ణయ సభయున్నూ, 13 వ తారీఖున మహా సభయున్నూ, జరుగును. మహాసభకు తీర్మానములు పంపువారు జూలై 8 వ తారీఖు లోపల తూర్పు గోదావరి జిల్లా రైతు సంఘ ఆఫీసుకు (రాజమండ్రి) పంపవలయును.

ఇట్లు,
చలసాని వాసుదేవరావు,
ప్రధాన కార్యదర్శి,
[illegible] రైతు సంఘము.

బెజవాడ,
29-6-38.

విజ్ఞప్తి

చందాదారులకు

కొందఱమంది తాము మా ఏజెంట్లకు చందా డబ్బు ఇచ్చామనియు, పత్రిక రావడము లేదనియూ జాబులు వ్రాస్తున్నారు. మా ఏజెంట్లు విడి ప్రతుల సమ్మ డానికే మేము బాధ్యులము. వారికి చందా చెల్లించిన వారు వారివద్దనుంచియే పత్రిక తీసికొనవలయును. లేదా ఆఫీసుకు తిన్నగా చందాను మనియార్డరు ద్వారా గాని లేక కాన్వాసింగు ఏజెంట్ల ద్వారాగాని పంపించ వలయును. దీనిని అందరు గమనించ ప్రార్థన.

మేనేజరు,
నవశక్తి.

నవశక్తి

[illegible]—6—38 బుధవారం

జాతీయోద్యమముపై గొడ్డలి

ఆంధ్రరాష్ట్రములో రైతుల [illegible] రోజుకు రోజుకు [illegible]వి, జమీందారులు వారిని [illegible] మితి మీరిపోతున్నాయి. కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన క్రొత్తలో, కొస్త అణగి యుండిన జమీందారులు తిరిగి తలయెత్తి తమ దౌర్జన్యములను మమూలుగానే చేస్తున్నారు. దీని ఫలి తమే మునగాల, ముక్త్యాల, గంపలగూడెములలో [illegible] భావము. రైతుల హా హా కారాలతో [illegible] ఆర్తనాదాలే వినబడుతున్నాయి. చిట్టేలలో [illegible] బుచ్చయ్యగారిని కొందరు దుర్మార్గులు కొట్ట [illegible]నే స్పష్టపరుస్తూఉంది.

[illegible] కాంగ్రెసుమీద నమ్మకము పోగొట్ట [illegible] జమీందారులు దౌర్జన్యానికి పూనుకొంటు న్నారు. తమవెనుక విదేశ ప్రభుత్వము బలపరుస్తూ [illegible], ప్రోత్సహిస్తూఉంటే, ఈజమీందారీ పిల్లులు [illegible] కాల్చొనిఉన్నవి.

[illegible] తనాన్ని ఆపుచేయక పోవడమువల్ల రాజాజీ మాటిమాటికి నిరంకుశోద్యోగియులను పొగ డుతూ రావడము వలన అధికారులను కాంగ్రెసు మంత్రివర్గపు భయముపోయి ప్రజలపై తమ నిర్బం ధాన్ని కొనసాగించ మొదలు పెట్టుతున్నారు.

కాంగ్రెసుమీది యీదాడిని మన ఒకరాష్ట్రములోనే [illegible], భారత దేశమందంతా ఆరంభమయింది.

ఒకటిన్నర నెలగా కాన్పూరు మిల్లు యజమానులు కాంగ్రెసును ధిక్కరిస్తున్నారు. కాంగ్రెసు ప్రభుత్వాన్ని హేళనగావిస్తున్నారు. రాజేంద్రప్రసాదుబాబు అధ్యక్షత క్రింద జరిగిన కమిటీ సూచనలను నిరాకరించారు. దానిఫలితమయిన సమ్మెను భగ్నము చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మంత్రివర్గం కార్మి కుల హక్కులను అంగీకరించి మిల్లుయజమానులకు సరియైన జవాబు ఇచ్చింది.

కాని బొంబాయిలో కార్మికసంఘాల సమ్మెహ క్కును భగ్నము కావించే బిల్లును కాంగ్రెసు మంత్రి వర్గము చట్టము చేయబోతూఉంది. అట్టిచట్టాన్ని కాన్పూరులో కూడచేస్తే, రాజేంద్రబాబు కమిటీ సూచ నలంగీకరిస్తామని మిల్లు యజమానులు బెదరిస్తు న్నారు.

నాగపూరులో కాంగ్రెసు శాసన సభా సభ్యుడు సూచించినట్లు ఈ వరకు తగ్గించిన జీతాలను నూటికి 70 వంతునసైనను హెచ్చించడానికి మంత్రివర్గం ఒప్పుకో లేదు.

బీహారులోకూడ మునవాని సమ్మె విషయమై స్థానిక ప్రభుత్వము చేతులు జోడించుకొని [illegible] యుంది.

కార్మికులనేక [illegible] మంత్రి వర్గము మాటలు విని జాతీయై[illegible] సమ్మెలు చేయు[illegible] యజమానులు కాంగ్రె సును [illegible] పూనుకున్నారు.

దేశమందంతా మిల్లు యజమానులు జమీందారులు, కాంగ్రెసును ప్రజాసామాన్యానికి తావిచ్చిన వాగ్దానాలను నెరవేర్చ నివ్వడములేదు. ప్రజాసామాన్యములో కాం గ్రెసుకు పలుకుబడి లేకుండునట్లు చేయాలని వారి ఉద్దేశము. భారతదేశ వర్తక సంఘ సమావేశములో దలాల్. దాని అధ్యక్షుడు. "పరిశ్రమలలో కాంగ్రెసు జోక్యము కలిగించుకుంటూ ఉంది. ఇదేరకంగా జోక్య ము కలిగించుకొంటూ ఉంటే, స్వదేశ సంస్థానాలలోకి పోతామని బెదరిస్తు"న్నాడు.

కాంగ్రెసు ఈ బెదరింపులకు లక్ష్యము చేయ కూడదు. మితవాద ధోరణి, రాజీ పద్ధతికి పూనుకో రాదు. జట్లండు ప్రభువు, పార్లమెంటులో ఇండియా ప్రభుత్వము మంత్రికి మనలను బానిసలుగా ఆణచపెట్ట జూచు ఫెడరలు రాజ్యాంగ విధానములో ఎట్టి మార్పులు ఉండవని గట్టిగాచెప్పినా బుల్లుభాయి రాయబారాలను పూనుకుంటున్నాడని తెలియుచున్నది.

ఈ పద్ధతి చాల అపాయకరము: మన జాతీయ పోరాటానికి నష్టము, కాంగ్రెసుకు, కాంగ్రెసు మంత్రు లకు నష్టము. ఈ పద్ధతిని మానివేయాలి. జమీందారుల మిల్లు యజమానుల దాడిని ఎదుర్కోవాలి. ఏలా ఎదు ర్కోవాలో కాన్పూరు సమ్మె తెలియజేస్తూ ఉంది. లావెట్ అనే చిన్న సంస్థానములోని ప్రజలు, వ్యవ సాయ కూలీలు, రైతులు కలసి జమీందారులకు వ్యతి రేకం జరిగిన పోరాటము తెలియ చేస్తూ ఉంది.

ఆంధ్రరాష్ట్రములో నేడే జమీనురైతులు, వెంటనే తమహక్కులకోసం పోరాడడానికి ప్రయత్నించాలి. ముక్త్యాల, మునగాల, గంపలకూడెము పిఠాపురము వెంకటగిరి, మొదలగు జమీందారులు పెట్టేబాధల నుండి తప్పించుకోడానికి పూనుకోవాలి. జమీందారీ వెట్టిని మానివేయాలి. తమపొలాలను జమీందారు లెంత తొందరచేసినా, తామేసాగుచేసుకొనుచూ, శేవ లము [illegible] రైత్వారీ రైతు ఇచ్చుదానికన్న ఎక్కువ ఇవ్వరాదు. తమపశువులకు తగినమేతకు అడవులి తీసుకోవాలి. అడవులనుండి కట్టెలు తెచ్చుకోవాలి.

వ్యవసాయ కూలీలను బంజరుపొలాలు వెంటనే ఉచితంగా కాంగ్రెసుమంత్రివర్గము ఇవ్వాలి. పొలాలను మునుపటి ప్రభుత్వాలఖిలె ధరలువేసి అమ్మడానికి ప్రభు త్వము పూనుకోరాదు. దీనివలన కాంగ్రెసు మంత్రులు వ్యవసాయ కూలీలకు రైతులకు ఐక్యత కుదర్చ గలరు. ఈఐక్యతమూలంగా ఆంధ్రరాష్ట్రములో నేడు ఆరంభమయిన జమీందారుల దాడిని ఎదుర్కొగలము. జాతీయవిద్రోహులయిన జమీందారులను చాటుచేసుకొని కాంగ్రెసుమీదను, ప్రజలమీదను దాడికి ఆరంభించిన బ్రిటీషు ప్రభుత్వమును ఎదుర్కొగలము.

కాంగ్రెసులో చీలికలుండము వినాశకరము. పూర్తి గా ఐక్యకంఠంతో కాంగ్రెసుఅంతా నాయకులతోసహా [illegible]నికి పూనుకొని, ఆంధ్రరాష్ట్రాన్ని ఆవరింతుచున్న [illegible] దౌర్జన్యాలను తుదముట్టించడానికి జాతీయో [illegible] చడానికి బ్రిటీషు ప్రభుత్వముతో రాజీప్రయత్నాలు మానివేసి తీవ్ర ప్రజాపోరాటము ఆరంభించాలి.

దౌర్జన్యము

ఈ నెల 20 వ తేదీన పల్లెకోన (రేపల్లె తాలూకా) రైతులు మరి ఇతరులు షుమారు 200 మంది చేరువలోనున్న రాచూరు అను గ్రామమునకు చెందిన ఒక రైతు భూమిని దౌర్జన్యముగా ఆక్రమించుకొనుటకై బయలుదేరిరి. ఈ వార్త తెలిసి వివరములు తెలిసికొనుటకు నేను నా మిత్రులు చదల వాడ పిచ్చయ్య, వేజెండ్ల వెంకటరత్నం గార్లతో కలసి రాచూరు గ్రామమునకు తిరిగి వచ్చుచుండగా పల్లెకోనకు చెందిన పై రైతులు కొందరు కామ్రేడ్ వెంకటరత్నంగారిని నిష్కారణముగ కొట్టిరి. గ్రామము వదలి వెంటనే వెళ్ళకపోతే చంపివేస్తామని పిచ్చయ్యగారిని పై రైతులు నిత్యము బెద రించుచున్నారు.

జొన్నలగడ్డ రామలింగయ్య,
సంయుక్త కార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

23—6—38 బెజవాడ.

రామచంద్రపురం తాలూకా

యువజన మహాసభ

కోరుమల్లి, 19-6-38.

జమా - ఖర్చులు

విరాళములు	60-0-0	
సి. ఎస్. దాసువల్ల	6-8-0	
పయాణపు ఖర్చులు		26-0-0
ప్రింటింగు చార్జీ		3-8-0
స్టేషనరీ		4-0-0
పోస్టల్ చార్జీ		3-0-0
భోజనము వగైరా		30-0-0
వెరశి	66-8-0	66-8-0

ఇట్లు,
దంటు సుబ్బారావు,
ఆహ్వాన సంఘ కార్యదర్శి.

జాతీయ కాంగ్రెసు - సోషలిస్టులు

I(a) భారతదేశంలో, సామ్రాజ్యవాదాన్ని ఎదిరించుటకు జాతీయైక్య సంఘటన స్థాపించ డానికి, కాంగ్రెసునే పునాదిగా తీసికొని పని చేయ నారంభించాలని నిర్ణయించుకొన్నను ఆంధ్ర సోషలిస్టులు యునైటెడ్ ఫ్రంటును స్థాపించుట యందలి ప్రధాన సూత్రాలను అంతగా అవగాహనం చేసికోలేదనే చెప్పాలి. అందుచేత కాంగ్రెసు పునాదిగా తీసుకోడం అనే దాన్ని పూర్తిగా అతివాద ధోరణిలో కొందరం, మితవాద ధోరణిలో కొందరం అర్థం చేసుకున్నాం. (i) వర్గ సంఘాల నుండియే, వాటి ద్వారానే రాజకీయ చైతన్యం పొందిన వారినే కాంగ్రెసులో చేర్పించినప్పుడే అది, యునైటెడ్ ఫ్రంట్‌కు పునాది అవు తుందని మొదటివారి వాదన. పరాధీన దేశా లలో, అందులో ముఖ్యంగా, వ్యవసాయదార్లు, మధ్య తరగతి జనుల్లోను, రాజకీయ చైతన్యం ముందు కలుగుతుంది, దానికి ఎక్కువ అవ కాశాలున్నాయి. రాజకీయ చైతన్యం ద్వారా వర్గ సమస్యల కోసం పోరాడేందుకు పూను కొంటారు. అందుచేత మొదటి వాదన (Left Sectarianism.) అతివాద సెక్టేరియ నిజంగా పరిణమిస్తుంది,

(ii) రెండవరకం, కాంగ్రెసును మనం స్వాధీనం చేసుకోవాలనే దృక్పథానికి దారితీసే ట్టు, ప్రచారం లేకుండా సభ్యులను జేర్పించ డం, అందులోనూ, స్వంతడబ్బు కూడా అక్క డక్కడ ఖర్చు చేశారు. మిత వాదులను క్రిందికి దింపడమే ప్రధానమనీ, అందుకోసం వారిలోని పరస్పర వైషమ్యాలను వినియో గించడానికి కూడా వెనుకంజ వేయలేదు. ఇందుచేత ప్రజా పోరాటం ద్వారా కాంగ్రెసు పోరాటాన్ని ముందుకు నెట్టే అవసరాన్ని గుర్తించక, కాంగ్రెసును స్వాధీనం చేసుకోగల మనే అభిప్రాయాన్ని (దీనిని సిద్ధాంతరీత్యా అంగీకరించక పోయినా, ఆచరణలో మాత్రం) సోషలిస్టు పార్టీ సామాన్య సభ్యులలో వ్యాప్తం గావించాం. ఈ పోకడ యునైటెడ్ ఫ్రంటు భాగమైన కాంగ్రెసు నాయక వర్గంతో కక్షలను పెంచి, ప్రజలలో గంద్రగోళానికి, జాతీయ విద్రోహులకు కాంగ్రెసు నంతటినీ విమర్శించ డానికి అవకాశ మిచ్చింది.

మితవాద నాయకులు తమ స్థానాలు నిలుపు కోడానికి ఎన్నికలలో ప్రజా తంత్రానికి వ్యతి రేకమైన పద్ధతులు అవలంబించారు. మనకు కాంగ్రెస్ వర్కర్లలోనే పలుకుబడి వుందిగాని, ప్రజా సామాన్యం మొత్తంమీద కావలసినంత లేదు. ఈ విషయాన్ని మనం గుర్తించలేదు. మితవాదులు మనవారిపై డిసిప్లినరీ చర్య తీసి కోడానికి ముందు తటపటాయించినా, తరువాత ధైర్యంగా తీసుకోగలిగారంటే కారణం, మన వెనుక అర్గనైజు చేయబడిన ప్రజాబలం లేదని గ్రహించుటే. మనకున్న ఈ లోపాన్ని మన పని ద్వారా ఐక్యతకై మనం చేసే త్యాగం ద్వారా ప్రజల రోజు రోజు పోరాటాన్ని నడప డం ద్వారా, జాతీయైక్య సంఘటనకు నడిపే శక్తిగా మారడం ద్వారా తొలగించ గలుగు తాము, తొలగించాలి కూడాను.

I(b) ఆంధ్రదేశంలో పట్టణాల యందలి మధ్య తరగతి ప్రజలు, (ప్లీడర్లు, షావుకార్లు, చిన్న దుకాణదార్లు మొదలైన వారు) పల్లెలలో పెద్ద రైతులు, చిన్న రైతులు, వడ్డీ వ్యాపా రస్తులు మొదలైన తరగతులవారు, కాంగ్రె సులో ఎక్కువగా వున్నారు. అయినా, నాయ కత్వం, బూర్జువా దృక్పథం కలిగిన, ప్లీడర్లు, డాక్టర్లు, (Intellectuals) షావు కారులు, పెద్ద రైతులు నుండియే వచ్చింది.

నాయకత్వం, ప్రాథమిక సంఘాల (Initiative) ను ప్రోత్సహించడంలేదు. రాష్ట్ర నాయకులు ప్రత్యేక రైతు సంఘాలను ఆమోదించరు. అవి కాంగ్రెసుకు అనుబంధాలు గానే వుండాలంటారు. రాష్ట్రసంఘం, కిసాన్ సబ్ కమిటీని ఏర్పరచి, రైతు సంఘాలకు వ్యతిరేకియైన వ్యక్తిని దానికి కార్యదర్శిగా నియమించింది. రైతుల కనీసపు కోర్కెల్లో కొన్నింటిని అంగీకరిస్తూ తీర్మానిస్తుంది. కాని అవి ఆచరణలోకి తేవడానికి కావలసిన ప్రజా పోరాటాలకు ప్రయత్నాలు చేయలేదు. ఆపని మనవంతు. నాయకులు, కాం॥ సో॥ పార్టీని కాంగ్రెసుకు ప్రత్యర్థిగా భావిస్తున్నారు. దీనికి, మనం ఎన్నికలలో అవలంబించిన విధానం, మన విమర్శనా పద్ధతులు కొంత కారణం. ఒకవైపు సోషలిజానికి వ్యతిరేకంగాదని చెబుతు వేరొకవైపు సోషలిస్టులు దౌర్జన్యవాదులని ప్రక టించడానికి కొందరు కాంగ్రెసు నాయకులు వెనుదీయలేదు. కాంగ్రెసు కమిటీలలో సోష లిస్టులము వ్యతిరేక పక్షంగానే ఉండి అందరూ అంగీకరించిన విషయాలకు ప్రాముఖ్యత నీయ కుండా, అంగీకరించని విషయాలకే ప్రాము ఖ్యత నిస్తున్నాము; మనవిధి, యునైటెడ్ ఫ్రంటు ప్రకారం, విభేదాలను వెనక్కినెట్టి, అంగీకృత విషయాలకు అమలు జరిపించడానికి పూనుకొనడమే.

• ఫెడరేషన్ విషయంలో ఆంధ్రరాష్ట్ర కాం గ్రెసు నాయకత్వం, కాంగ్రెసు మహాసభా తీర్మా నాన్ని ప్రచారంచేసి, ఫెడరేషన్‌కు వ్యతిరేకంగా పోరాటానికి సంసిద్ధం చేయడంలేదు. ఆంధ్ర రాష్ట్ర విషయంలో రాష్ట్రనాయకులు అవలం బించే ఆందోళననుబట్టి ఫెడరేషన్ ఏవో కొన్ని మార్పులతో అమలు జరుగుతుందనీ, అప్పుడు ఆంధ్రరాష్ట్రం కూడా సంపాదించుకో వచ్చునని వారి అభిప్రాయమైనట్లు విశదమౌతోంది. అం దులో ముఖ్యంగా లోధియన్—గాంధిగార్ల స్టేటు మెంట్లు, బూలాభాయిగారి స్టేటుమెంట్లు సమ యంలోనే ఆంధ్రరాష్ట్ర ఆందోళన మిన్ను ముట్టుట కూడా ఈ ఆశను వెల్లడిస్తున్నాయి. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులు మొదట అతివాద స్టేటుమెంట్లు ఇచ్చినా, కడవరకు దానిమీద నిలబడలేదు. మిగతా ఆంధ్ర కాంగ్రెసు నాయక వర్గంలో ఈ విషయమై ప్రత్యేక అభిప్రాయం లేదు.

బాట్లీవాలా అరెస్టు, చీరాల కాల్పులు మొద లైన విషయాలలో రాష్ట్ర కాంగ్రెసు సంఘం అతివాద దృక్పథం అనుసరించింది.

పౌరసత్వ హక్కులను నిరోధించు చర్య లను, అధికారులు సమర్థించినపుడు మంత్రు లను విమర్శించుతూ తీర్మానించినా ప్రజాందో ళన లేవదీయలేదు. ప్రజాందోళన చేయకపో యినా ఈ విమర్శనల వల్ల కాంగ్రెసు మంత్రి వర్గానికి ఈ విషయంలో ఏమిచెయ్యాలో చూపె ట్టారు, కొంత వరకు చేయించ గలిగారు.

I(c) ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్‌సభ్యులు 3½ లక్షలు అన్ని జిల్లాలలోనూ సరిసమానంగా లేరు. నెల్లూరు 12,000, గుంటూరు 83,000 ప॥ కృష్ణా 44,000, తూ॥ కృష్ణా 38,000 ప॥ గోదావరి 41,000, తూ॥ గోదావరి 39,000 విశాఖపట్టణం 40,000, రాయలసీమ 12,000. జిల్లా సంఘాలు, స్థానిక సంఘాల ఎన్నికలు వచ్చినపుడు తప్ప సభ్యులను జేర్పించుట, పై సంఘాల సర్క్యులర్లను క్రిందికి పంపుట తప్ప వేరే పని చేయడంలేదు, కాంగ్రెసు కమిటీలు అన్నిచోట్లా లేవు. ప॥ కృష్ణా కాం॥ సంఘం, రైతు సమస్యలమీద, గుంటూరు జిల్లా కాం॥ సంఘం చీరాల కాల్పులు సమ్మెరు స్కూలు పైనా చురుకుగా పనిచేశాయి. ఇట్టి ఆందో ళనలు ప్రజా ప్రదర్శనాలుగా మార్చడానికి మనం పూనుకొన్నట్లయితే కాంగ్రెసు సంఘాలే ప్రజల హక్కులను కాపాడే సంస్థలుగా తయా రవుతాయి, మితవాదుల చేతుల్లోవున్న తాలూకా కాం॥ సంఘాలు, అక్కడక్కడ ప్రాథమిక సంఘాల నేర్పరచడానికి కృషి చేస్తూన్నా సోష లిస్టులున్న చోటనే ఈ విషయంలో ఎక్కువ పని జరుగుతోంది. కాని అన్నిచోట్లా తాలూకా సంఘాలు లేవు, ఏర్పడిన ప్రైమరీ కమిటీల ఎల్లా పనిచేయించాలో కాంగ్రెసు, యునైటెడ్ ఫ్రంటుగాను, ప్రజల రక్షక సంస్థలాగునను తయారు చేయుటకు ఇది ఏమి చెయ్యాలో మాత్రం వీరికి తెలియలేదు.

కాంగ్రెసులో చేరిన 3½ లక్షలలోను సుమారు 25,000 మందిని మన సభ్యులు చేర్పించారు. కాని రాజకీయ ప్రబోధం చేయ లేదనియే చెప్పవచ్చు, ప్రాథమిక సంఘాల జనరల్ బాడీలను మాత్రం అప్పుడప్పుడు అక్కడక్కడ సమావేశం చేస్తూ ప్రస్తుత రాజ కీయ పరిస్థితులను గూర్చి, ఉపన్యాసాలు మాత్రం చెపుతున్నారు. కాంగ్రెసు అభిమాను లైన ప్రజలు, మనవారి నందరినీ, సిన్సియర్, కష్టపడి పనిచేసే వారుగానే భావిస్తూన్నా, మనం చెప్పేవి అసాధ్యమని, దుడుకువారమని భావిస్తున్నారు; నాయకులు కూడా ఇదే విధంగా చూస్తూ తమ ప్రత్యర్థులమని తలంచుచున్నారు. ఈ సందర్భంలో ఇంకొక్క విషయాన్ని కూడా చెప్పాలి. పట్టణాలందలి మధ్యవర్గం ప్రజలకు మన యెడల వ్యతిరేకభావం వ్యాప్తమైవుంది. నాయకులను గూర్చి, మంత్రులను గూర్చి మన మవలంబించు విమర్శనా పద్ధతియే దీనికి కారణం పట్టణాల్లో మధ్య తరగతికి, దినదినాభి వృద్ధి పొందుతామనే ఆశ కనుపించుటచేతా, పట్టణాల్లో బూర్జువా వర్గానికి ప్రాబల్యం వుండ డంచేత, పల్లెటి గ్రామాల్లో ఆర్థికంగా కృశి స్తూన్న ప్రజలకు, బూర్జువాకు మధ్యనుండే స్పర్ధయే ఈ వ్యతిరేక భావానికి పునాది.

రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో మన పార్టీ సభ్యులు 20 ప॥ కృష్ణా, జిల్లాలల్లో, కర్నూలు, సోషలిస్టులు అధ్యక్ష స్థానంలో నున్నారు. గుం టూరులో యునైటెడ్ ఫ్రంటు కార్యక్రమంతో పనిచేస్తున్నారు.

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు ప్రకటించిన దినోత్సవాలు, డిమాన్‌స్ట్రేషన్లు జరపడంలో ఇదివరకు సోషలిస్టులకు, కాంగ్రెసు మితవాదు లకు ఎర్రజెండా విషయంలోనూ, నోటీసుల లోను కాం॥ సో॥ పార్టీ ప్రజా సంఘాలసభ్యుల చేర్పించుటలోను తగాదా వచ్చింది. వేరువేరుగా సభలు, డిమాన్‌స్ట్రేషన్లు కూడా జరిపాం. అది సరియైన పద్ధతికాదు.

ఇకముందు కాం॥ అధ్యక్షుడు ప్రకటించిన దినోత్సవాలను, కాంగ్రెసు సంఘాల యాజ మాన్యమున జరుపడానికి ప్రయత్నించాలి. స్థానిక కాంగ్రెసు సంఘం పనిచేయనిచో అధ్యక్ష కార్యదర్శుల మేల్కొల్పుట మనవిధి. వారు పనిచేయ నిరాకరించినపుడే కాం॥ సో॥ పార్టీ, ఇతర సామ్రాజ్య వ్యతిరేక సంస్థల తరపున చేయాలి. ఈ ప్రయత్నాల వలన కొంతకాలని కైనా కాంగ్రెసు సంఘం పనిచేస్తుంది.

కాంగ్రెసు సంఘం దినోత్సవాలు జరుపుతున్న పుడు సోషలిస్టులమగు మనం వారితో కలసియే పనిచేయాలి. ఎర్ర జెండాను ప్రదర్శించడానికి ఇతర సంఘాలపేర్లు చేర్చడానికి, సోషలిస్టుల అధికారంలోఉన్న చోట్లు వీనికొరకు వారి అంగీకారం పొందుటకు ప్రయత్నించాలి. అంగీ కరించనిచో వారితో కలసియే దినోత్సవాలు జరపాలిగాని వేరుసభలు, ఊరేగింపులు జరుప రాదు.

II రాష్ట్ర సంఘంలోనూ, జిల్లా సంఘం లోనూ సోషలిస్టులు ప్రస్తుతంవలె అపొజిషను కోసం, అపోజు చేయడం మానివేయాలి. మనము కాంగ్రెసు సంఘాలలో సూచించు పాలసీ, ప్రవేశట్టు తీర్మానాలు, మనం ఎంత వరకు పోగలమో సూచించునవిగా కాక, మొత్తం పై కమిటీ సభ్యులు అంగీకరించేవిగా ఉండాలి. రాజకీయ సిద్ధాంత తీర్మానాలుమాత్రం పార్టీలైనుకు భిన్నంగా వుండకూడదు. అంచ గొండి తనం, పోలీసు దౌర్జన్యం, రైతుల, కార్మికుల కోర్కెలు (కాం॥ మితవాదులు కూడ అంగీకరించునవి) తీసికొని వాటిపై ఆందోళన సాగించాలి. ప్రాథమిక కాంగ్రెసు సంఘాల పనికి తోడ్పడుతూ, సామాన్య సభ్యులందరికి చైతన్యం కలిగేటట్లు చేయాలి, ప్రతి గ్రామం లోని సభ్యులను సంఘాలుగా ఏర్పాటుచేసి సామాన్య సభ్యుల మీటింగులు జరిపించాలి.

రైతులు కార్మికులు దిన దిన కష్టాలు ఎదు ర్కొనుటకు చేయు పోరాటాలను బలపరుస్తూ స్థానిక కాంగ్రెసు సంఘాలు నిజమైన సంయుక్త జాతీయైక్య సంఘటన యగునట్లు చేయాలి. అంటే కాంగ్రెస్ సంఘం, స్థానిక రైతు, కార్మి కుల కష్టాలను ధ్వనింప జేయాలి, ఈ విధానం ద్వారానే కాంగ్రెసు నంతనూ, మితవాద నాయ కులతోసహా స్వాతంత్ర్య పోరాటాన్ని పీడిత ప్రజలదరి సంఘటన తో [illegible] స్థాయికిగొని పోడానికి సోషలిస్టులు మార్గదర్శకులు అవు తారు. ప్రజా పోరాటాలలో పాల్గొను సభ్యులు కాంగ్రెసులోను, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలోను రైతు సంఘాలలోను సభ్యులను, జేర్పించాలి.

(ఇంకావుంది)

• ప్రత్యేకాంధ్రరాష్ట్ర విషయమై సో॥ పార్టీ దృక్పథం వచ్చే సంచికలో ప్రత్యేక వ్యాసంలో విశదీకరింపబడును.

అ॥ భా॥ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కొత్త నిబంధనలు

మే నెల చివర వారంలో సోనేపూర్‌లో కలిసిన అ. భా. కా. సో. పా. కార్యనిర్వాహక వర్గం పాత కాన్స్టిట్యూషన్‌లో యీ క్రింది మార్పులను చేసింది:—

కొత్త రూల్సు.

సభ్యత్వం

పార్టీ కొరకు పనిచేయు వారే పార్టీ సభ్యత్వమునకు అర్హత కలవారు.

1. పార్టీ సభ్యులు కొనసాగించ వలసిన వివిధ కార్యములను (categories of work) అప్పుడప్పుడు రాష్ట్రి కా. ని. వ. సూచించు చుండవలెను.

పార్టీ యొక్క అవర్శములను కార్యక్రమమును అంగీకరించి ఇవ్వవలసిన చందా చెల్లించుచు పార్టీ కొరకు పని చేయలేని వారు పార్టీ యొక్క సానుభూతి పరులుగా (Associates) ఎంచబడుదురు. ఇట్టి వారికి ఓటింగు హక్కులేదు.

సభ్యులను చేర్చుకొనుట.

పార్టీ వారిచే అచ్చొత్తింపబడిన దరఖాస్తు ఫారమును పూర్తిచేసి పార్టీకి అందచేయ వలయును. చందా కూడా దానితో చెల్లించవలయును. అఖిల భారత కార్యనిర్వాహక సభ్యులుగాని లేక రాష్ట్రి కార్య నిర్వాహక సభ్యులు గాని లేక పార్టీలో మూడు సంవత్సరముల నుండి సభ్యులుగా నున్నవారు గాని, పార్టీలో చేర్చుకొనబడే ప్రతి క్రొత్త సభ్యుని దరఖాస్తును, ఇద్దరు సభ్యులు ప్రతిపాదకుడు, ఆమోదకుడుగా నుండవలయును.

2. పార్టీ యొక్క కార్య నిర్వాహక వర్గం ప్రతి దరఖాస్తును పరిశీలించి తాత్కాలికముగా సభ్యత్వము నంగీకరించుట గాని లేక త్రోసివేయుటకు గాని చేయును.

పార్టీ యొక్క అఖిల భారత కార్యనిర్వాహక వర్గం ప్రతి రాష్ట్రిములోని సభ్యులజాబితాను పరిశీలించుటకై ఆ రాష్ట్రిములోనున్న అఖిల భారత కార్య నిర్వాహక సభ్యు నొకనిని ఆ రాష్ట్రి కార్య నిర్వాహక సభ్యుల నిద్దరను నియమించును. ఈ విధముగా నియమించిన వారిచేత అంగీకరింపబడిన సభ్యుల జాబితానే రాష్ట్రి కార్యనిర్వాహక వర్గము పరిశీలించగలదు. ఆ రాష్ట్రిములోనున్న అఖిల భారత కార్యనిర్వాహక సభ్యుడు ఇందుకొరకై నియమింపబడును.

3. రాష్ట్రి కార్యనిర్వాహక వర్గములు గాని లేక అఖిల భారత కార్యనిర్వాహక వర్గము గాని ఎట్టి కారణములను తెలుపకయే దరఖాస్తులను త్రోసివేయ వచ్చును.

4. దరఖాస్తులను పరిశీలించునపుడు రాష్ట్రి కార్యనిర్వాహక వర్గం దరఖాస్తుదారుని పూర్వ చరిత్రను విచారించ వలెను.

5. కుల తత్వమును ప్రేరేపించు గాని, ప్రోత్సహించు గాని ఏ సంఘము యొక్క సభ్యులు గాని లేక పార్టీ అభిప్రాయముతో ఏ సంఘము యొక్క అవర్శములు, కార్యక్రమము విరుద్ధమో అట్టి సంఘము యొక్క సభ్యుని పార్టీలో చేర్చుకొనరాదు.

ఇతర రాష్ట్రములోని పార్టీచేత సస్పెండు చేయబడినవారు గాని లేక తొలగింపబడి యున్నట్టి కాని సభ్యుని ఆ రాష్ట్రిము యొక్క కార్య నిర్వాహక వర్గ లేక అఖిల భారత కార్యనిర్వాహక వర్గ అనుమతి లేనిదే పార్టీలో చేర్చుకోరాదు.

6. తాత్కాలిక సభ్యులు (Probation) పార్టీ సభ్యులయొక్క అన్ని బాధ్యతలను వహించియుందురు. ఓటింగు హక్కులేదు.

7. ప్రొబేషను కాలము 3 నెలలు గడచిన తర్వాత సదరు సభ్యుని దరఖాస్తు, పూర్వ చరిత్ర (Record) రాష్ట్రి కార్యనిర్వాహక వర్గం యొక్క మొదట సమావేశంలో చర్చింపబడును.

8. ప్రొబేషను సభ్యుని పూర్తి సభ్యునిగా అంగీకరించుటకు రాష్ట్రికార్యనిర్వాహక వర్గమునకు పూర్తి అధికారమున్నది. ఎట్టి కారణమును తెలుపకయే దరఖాస్తును త్రోసివేయవచ్చును. ప్రొబేషను కాలమును అవసరమని తోచినయెడల పొడిగించవచ్చును.

9. ఏరాష్ట్రిమందైనను సక్రమంగా ఎన్నుకొనబడిన కార్యనిర్వాహకవర్గము లేనిచో ఆ రాష్ట్రింలోని సభ్యత్వ దరఖాస్తులన్నియు అ.భా. కా. ని. వర్గమునకు అంపవలెను. అ. భా. కా. ని. వర్గము ప్రొబేషనర్‌గా ఒక సభ్యుని అంగీకరింపవచ్చును. లేదా దరఖాస్తును త్రోసివేయవచ్చును. ఏసభ్యులు ప్రొబెషనర్లుగా తీసికొనబడుదురో వారి పూర్తి సభ్యత్వమును అంగీకరించుటకు 3 నెలల తర్వాత మొట్టమొదట జరిగెడి అ. భా. కా. ని. వర్గంలో విచారింపబడును.

రిపోర్టులు.

1. అ. భా. కా. ని. వర్గమునకు రాష్ట్రి పార్టీలు నెలకొకసారి తమ రాష్ట్రిములో చేసిన పనిని గురించి తెల్పుచు రిపోర్టులు పంపవలెను.

2. రాష్ట్రికార్యనిర్వాహక వర్గములు పార్టీ సభ్యులనుండి ప్రతిమాసమునకొకసారి వారు చేసిన పనినిగూర్చి తెలుపు రిపోర్టులను అందజేసికొనవలెను. క్రింది కమిటీలకు యిట్టి రిపోర్టును పరిశీలించుటకు రాష్ట్రికమిటి అధికారమివ్వవచ్చును.

సాంవత్సరిక సమావేశమునకు ప్రతినిధులు

1. సాంవత్సరిక సమావేశమునకు 3 నెలల క్రితమే అంగీకరింపబడిన పార్టీ సభ్యులను ఆధారము చేసికొని రాష్ట్రిపార్టీలు ప్రతినిధులను పంపుదురు.

2. అ. కా. ని. వర్గము ఏర్పరచెడు తేదీలోగా పార్టీసభ్యులయొక్క పేర్లు అడ్రసులు, చేసినపనియొక్క జాబితాను పార్టీ ప్రధాన కార్యదర్శికి పంపవలెను.

3. ఈజాబితాలోలేని ఏ సభ్యుడును సాంవత్సరిక సమావేశ ప్రతినిధుల ఎన్నికలలో పాల్గొన కూడదు.

4. అఖిలభారత పార్టీయొక్క ప్రధానకార్యదర్శిగాని లేక అతనిచే నియమించ బడినవారుగాని ఇట్టిజాబితాను పరిశీలించి అఖిలభారతపార్టీ కార్యనిర్వాహకవర్గమునకు రిపోర్టుచేయవలయును. జాబితాలోనున్న సభ్యత్వములోని కొంతభాగమును అంగీకరించని పక్షమున అందుగల కారణములనుగూడ తెలుపవలయును.

5. అఖిలభారత కార్యనిర్వాహకవర్గము ఈ జాబితాను పరిశీలించి రిపోర్టును ఆరాష్ట్రిములో పార్టీయొక్క బలమును అభివృద్ధిని ఆధారముగా జేసుకొని తిరిగి తయారుజేసి అవసరమున్నప్పుడు రాష్ట్రిమునకు ఉండవలసిన సభ్యులసంఖ్యను నిర్ణయించవలయును. రాష్ట్రి పార్టీయొక్క సభ్యత్వములో తగ్గింపును సూచించుటకు అఖిలభారత కార్యనిర్వాహక వర్గం ఒకరిని నియమించును.

సభ్యులనుంచి ఎక్కువచందా

నియమావళిలో ఉన్నదానికంటె ఎక్కువ చందాను సభ్యులనుంచి వసూలుచేయుటకు ఒక రాష్ట్రిపార్టీకి హక్కుకలదు. ఎక్కువగా వసూలుచేసిన మొత్తము ఆరాష్ట్రిపార్టీ సదరురాష్ట్రిమునకు వినియోగపర్చాలి.

అనేకరాష్ట్రిములలో పనిచేయుసభ్యులు

ఒకరాష్ట్రిమునకు చెందిన సభ్యుడు ఇంకొక రాష్ట్రిమునందు రాజకీయంగా పనిచేసినచో అతడు ఆరాష్ట్రిపార్టీకార్యనిర్వాహకవర్గమునకు లోబడి యుండవలెను. అట్టిసభ్యుడు పార్టీశిక్షణకు వ్యతిరేకంగా పనిచేసినచో ఆరాష్ట్రిపార్టీ కార్యనిర్వాహక వర్గము, సభ్యుడుచెందిన రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక వర్గమునకును, అఖిల భారతకార్యనిర్వాహక వర్గమునకును ఈవిషయము రిపోర్టుచేయవలెను.

శిక్షణాచర్య (డిసిప్లినరీచర్య)

సభ్యులను సస్పెండు చేయుటకును పార్టీలో నుండి వెడలగొట్టుటకును రాష్ట్రికార్యనిహక వర్గమునకు హక్కుండును. రాష్ట్రికార్యనిర్వాహకవర్గము అఖిలభారత కార్యనిర్వాహకవర్గ సభ్యుని పార్టీనుండి సస్పెండు చేయుటకును వెడలగొట్టుటకును వీలులేదు. కాని అతని విషయమై తగినచర్య తీసికొనుటకు అఖిలభారత కార్యనిర్వాహక వర్గమునకు రిపోర్టు చేయవలెను.

మన రాజకీయాలు

(7 వ పేజీ తరువాయి)

మదరాసు ప్రధాని (నిరుద్యోగుల యొక్కయు, విద్యార్థుల యొక్కయు ప్రతినిధులతో)

"గవర్నమెంటు ఉద్యోగులు 50 వ యేట రిటైరు అయేటట్లు నిరుద్యోగులలో ప్రజలలో ఆందోళన చేయుట మంచిది, ఈ సూచనకు ప్రజలు అనుకూలురుగా తయారయ్యే వర్యంతము ఎట్టి చర్యయు తీసికొన బడజాలదు. కాలేజి జీతముల విషయంలో, మొదట ఉద్దేశించిన పెరుగుదలను సగమువరకు యిప్పుడు తగ్గించబడింది. ఈ ఉద్దేశము చాలా కాలము నుంచి ప్రభుత్వమునకు గలదు. ఇప్పుడు ఆచరణలో పెట్టుటకు వీలుకలిగినది"

విడాకుల బిల్లు

రాబోయే ఢిల్లీ అసెంబ్లీ సభలో జి. వి. దేశముఖ్‌గారు "హిందూ స్త్రీల విడాకుల బిల్లు"ను ప్రవేశ పెట్టబోవుచున్నారు.

ఈ బిల్లు ప్రకారం, వివాహమైన తరువాత భర్త యొక్క అంగ దౌర్బల్యము (impotency) వల్లగాని, మతమును మార్చుకొనుట వల్లగాని. మొదటి భార్య ఉండగా మరొక స్త్రీని వివాహమాడుట వల్లగాని. మూడు సంవత్సరముల వరకు భార్యను విడిచి పెట్టుట వల్లగాని, హిందూ స్త్రీ అసంతృప్తితో విడాకులు కోరినచో ఈయబడును.

తమిళులే మెరుగా:

ఈ మధ్య మదరాసులో తమిళ రాష్ట్రి కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశమై, సామి వెంకటాచలం శెట్టి గారిపై డిసిప్లినరీ చర్య తీసుకొనుటకు ముందు ఆయన ఇచ్చిన స్టేటుమెంటును చదివి, అటు పిమ్మట ఆయనను మదరాసు మ్యునిసిపాలిటీ కాంగ్రెసు పార్టీ నుండి తొలగించుటకు తీర్మానించిరి.

కాని, అల్లూరి సత్యనారాయణపై ఆంధ్ర రాష్ట్రి కాంగ్రెసు వర్కింగు కమిటీవారు డిసిప్లినరీ చర్య తీసుకొనుటకు పూర్వం సత్యనారాయణ గారి వద్ద ఎట్టి సంజాయిషీయు తీసుకొనలేదు. ప్రజా తంత్ర సూత్రములంటే యింత నిర్లక్ష్య మెందుకో ఆంధ్ర కాంగ్రెసు నాయకులకు।

పసిడి తునకలు

" జాతీయ జండా అందరికినిచెందింది, ఎన్నికలలో, యితరులుకూడా దానిని ఉపయోగింపవచ్చునను విషయంమరచిపోయి, మీరు (కాంగ్రెసువాదులు) దానిని ప్రత్యేకంగా ఉపయోగిస్తున్నారు. భగవంతుడు అందరికీ ఎట్లు సమానమో జాతీయపతాకము కూడా సమానమే మరొకదృష్టితో దాన్ని చూడరాదు, ఎవరు కాంగ్రెసులో చేరగోరెదరో వారందరినీ చేర్చుకొనవలెను, కొత్తగావచ్చు వానికిని చాల కాలంనుంచి అనుభవంగల కాంగ్రెసువాదికిని మధ్యభేదం కల్పింపకూడదు"

పైవాక్యములు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు తంజావూరులో జరిగిన బహిరంగ సభలో యిచ్చిన ఉపన్యాసమునందలి ఒక భాగము,

బెంగాలులో అఘాయిత్యాలు

క్రిమినల్ ట్రైబ్సు ఆక్టును రద్దుచేయించుటకై విరివియైన ఆందోళన సలుపుతూన్న వెన్నెలకంటి రాఘవయ్యగారు యీమధ్య బెంగాలులో సంచారమొనర్చి, కొన్నిఅఘాయిత్యాలను గురించి చెప్పారు.

ఒకసారి రాజకీయ నేరముచేసిన తరువాత, కొంతమందికి సి, టి. ఆక్టు వర్తింప చేయబడుచున్నది. బెంగాలులో నేడు 66 రు యీ విధంగా క్రిమినల్ ట్రైబ్సుకు చెందనప్పటికీ సి.టి. ఆక్టు రిజిష్టరులో ఉనారిరట ఈ 66 లో బి, యే, లు యం, ఏ. లు కూడా ప్యాసయినవారున్నారట. ఒకరు బెంగాలు శాసనసభలో సభ్యుడుగను, మరొకరు అహమ్మదాబాదు, బి. యే. అను ఆయన సాహిత్యంలో పండితుడును అయివున్నారు,

ఆశ్చర్యం ! ఆశ్చర్యం !!

"జమీందారీ విధానం నశించాలి అను కోరిక అసూయవల్ల జనించింది, జమీందార్లు రైతులను పీడిస్తున్నారను విషయం ప్రభుత్వానికి చక్కగా తెలుసు. కాని, మన ఆదర్శం ఏమనగా, విదేశీ పరిపాలనను తుదముట్టించుటయే. ఈ ఆదర్శాన్ని చేరుకొనే టప్పుడు మనలో మనం కలహించుచు దారితప్పి పోకూడదు".

పై వాక్యములు యీనెల 19 వ తేదీని చిత్తూరులో జరిగిన కుప్పాం తాలూకా రాజకీయ సమావేశములో మదరాసు మంత్రి వర్గములో ఒకరైన తె, రామనా మీనన్‌గారు యిచ్చిన ఉపన్యాసముకోనివి.

గత ఎంసెల్లీ ఎన్నికలలో ఏ నినాదములపై కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించ గలిగామో ఎవరైనా ఒకసారి జ్ఞాపకం తెచ్చుకొంటే, పై వాక్యాలు ఒక కాంగ్రెసు మంత్రి నోటినుండి వచ్చినవేనని విన్నచో ఆశ్చర్యం కలుగక మానదు.

రష్యా కార్మికోద్యమం

(8 వ పేజీ తరువాయి)

యూనియన్లు కూడ ఒకటి. ప్రజా సంఘాలలో రెండుకోట్ల 20 లక్షల సభ్యులుగల ట్రేడు యూనియన్లే మిన్నయై ఉన్నవి. సోవియట్ ప్రజాతంత్రాన్ని ముందుకు తీసుకుపోవటంలో ప్రధాన సాధనాలు. దాని యభివృద్ధి, స్టెలిన్ కాన్స్టిట్యూషన్ యిచ్చిన ప్రజాతంత్ర హక్కులు అరికట్టబడకుండా చూస్తుంటయి.

అక్టోబరు విప్లవం చరిత్రలో మొట్ట మొదటిసారి ట్రేడు యూనియన్లకు ప్రభుత్వంలో హక్కులను, పలుకుబడిని యివ్వటమే కాకుండా కార్మికులకు టెక్నికల్, సోషలిస్టు విద్యను గరపటం ద్వారా ఉత్పత్తిని మరింత ప్రోత్సాహపరిచే బాధ్యతను వాటిమీద పెట్టింది.

యూనియన్లను యెదుర్కొంటున్న యీ పనిని అవగాహన చేసుకోటానికి, ఉత్పత్తి, ప్రభుత్వంపట్ల సోషలిస్టు ప్రభుత్వంలోని కార్మికులయొక్క వైఖరిలోని భేదాన్ని స్పష్టంగా గుర్తించవలసి ఉంటుంది.

"సోవియట్ ప్రభుత్వం క్యాపిటలిస్టుల బాంకులను, ఫ్యాక్టరీలను, రైల్వేలను, మిగతా యంత్రాలను, ఉత్పత్తి సాధనాలను లాక్కొని వాటిని సోషలిస్టు సొత్తుగా ప్రకటిస్తారు. వాటి యొక్క నిర్వహణా బాధ్యత కార్మికవర్గంలోని ప్రముఖులకు యిస్తారు" (స్టెలిన్ కాన్స్టిట్యూషన్).

సోవియట్ యూనియన్‌లో ఉత్పత్తి అంతా ఒక నిర్ణీత పద్ధతి ననుసరించి, ప్రజాసామాన్యం యొక్క కోర్కెలను, పారిశ్రామిక నిర్మాణం యొక్క అవసరాలను, సోషలిస్టు వ్యవసాయాభివృద్ధిని అనుసరించుకొని ఉండేట్టుగా, కొనసాగింప బడుతుంది. దాని ఫలితంగా అధికోత్పత్తి లేదు. ఆర్థికక్షోభలు లేవు. నిరుద్యోగంలేదు. ఈ విప్లవం శ్రమపట్ల కార్మికుల రైతుల దృక్పథాన్ని పూర్తిగా మార్చింది. ఉత్పత్తి సాధనాలలో యేర్పడుతున్న అభివృద్ధి సోషలిస్టు సమాజం యొక్క సర్వతోముఖ అభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ప్రతి కార్మికుని, రైతును యొక్క జీవిత ప్రమాణం యెక్కువ చేస్తుండటం వల్ల, వారు ఉత్పత్తి విధానంలో యెక్కువ ఉత్సాహం తీసుకొంటున్నారు. సోవియట్ యూనియన్‌లో ప్రభుత్వానికి కార్మికులకు మధ్య విరుద్ధాలేమీ లేవు. కార్మికులే తమ సోవియట్ల ద్వారా పరిపాలిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం కార్మికులు అంతా ఒకటే.

కార్మిక వర్గం యొక్క యీ మారిన స్థితి ట్రేడు యూనియన్ల యొక్క పాత్ర, పనిలో పూర్తి మార్పును తీసుకొచ్చింది.

లెనిన్ చెప్పినట్టుగా ట్రేడు యూనియన్లు విద్యను గరపు సంఘాలు, ప్రజా సామాన్యాన్ని దైనం దినకార్య క్రమంలోకి తీసుకొచ్చి వారికి శిక్షణ నిస్తుంటయి. అవి నిర్వహణను పరిపాలనాన్ని కొనసాగించే పాఠశాలలు." గ్రామాల నుంచి ఫ్యాక్టరీలలోకి వచ్చే పనివారలను, సోషలిస్టు ఉత్పత్తి విధానంలో పాల్గొనేట్లు చేయటానికి అవి తర్ఫీదు యివ్వవలసి ఉంటయి. ఉత్పత్తిలోని టెక్నిక్‌ను కార్మికులు పూర్తిగా అవగాహన చేసుకొనేట్టుగా ట్రేడు యూనియన్లు సాయపడుతున్నవి. వారికి పనియందు పట్టుదల ఉత్సాహం కలుగ జేస్తున్నవి. పనిలో నైపుణ్యం యెక్కువయేట్టు చేస్తున్నవి.

సోషలిస్టు ఉత్పత్తి నిర్మాణాన్ని భగ్నపరుస్తున్న వారికి, సోమరి పోతులకు, చీటికి మాటికి ఒక ఉద్యోగాన్నుంచి, మరియొక ఉద్యోగానికి పరుగెత్తుతుండే వారికి, పనియెడల అజాగ్రత్త వైఖరితో నుండే వారికి, యంత్రాలను సాధనాలను చెడగొట్టే వారికి, నిరంకుశత్వానికి, కార్మికులకు సహాయ మివ్వకుండా, పనిని సరిగా నిర్మాణ మొనర్పలేని మానేజింగు సంస్థలకు, వ్యతిరేకంగా ట్రేడు యూనియన్లు తీవ్ర పోరాటాన్ని సాగిస్తున్నవి.

పరిశ్రమలను నడిపేందుకు తగిన వ్యక్తులను తయారు చేస్తున్నవి. ఆర్థిక, సహకార సంఘాలపై సాధారణ సభ్యుల అధికారం సాగేటట్టుగా చేస్తున్నవి. ఫ్యాక్టరీలలో జరిగే ఉత్పత్తి కానఫరెన్సుల ద్వారా కార్మికులు ఉత్పత్తి విధానానికి తగిన సూచనలను యివ్వటం వల్లను, ఆ సూచనలు అమల్లోకి వచ్చేట్టుగా చూట్టంవల్లను, ఉత్పత్తి నిర్మాణంలో ప్రత్యక్షంగా పాల్గొంటుంటారు.

పనియెడల సోవియట్ యూనియన్‌లోని కార్మికులకు మరింత ఉత్సాహం హెచ్చుతున్నది, ఇది "సబోట్నిక్స్" వల్ల, షాక్ బ్రిగేడు పనివల్ల (కార్మికులు సెలవు దినాల్లో కూడ ఉత్సాహంగా పనిచేయటం) కొనసాగించమన్నంత ఉత్పత్తిని కొనసాగించటంలోని సోషలిస్టు పోటీవల్ల స్పష్టమవుతుంది.

"సోషలిస్టు పోటీలోని సారాంశం, శ్రమను గురించి ప్రజలకుండే దృష్టిలో పూర్తి మార్పు కలుగుతున్నదని, తెలుపుతున్నది. ఈ పోటీ శ్రమను నీచంగా తలుచుకోబడే స్థితిలో నుంచి గౌరవనీయంగా తలుచుకోబడే స్థితిలోకి మార్చింది" (స్టెలిన్)

పరిశ్రమలలో పాల్గొంటున్న కార్మికులలో ముప్పాతిక వంతు షాక్‌బ్రిగేడు ఉద్యమంలో పాల్గొంటున్నారు. కార్మిక వర్గానికి విరోధులైన వారు, సోవియట్‌లోని కార్మికులకు పనిపట్ల ఉన్న దృక్పథానికి కాపిటలిస్టు దేశాల్లోని కార్మికుల దృక్పథానికి మధ్యనున్న తేడాను కప్పిపుచ్చటానికి ప్రయత్నిస్తారు.

రష్యాలో 1935 లో కార్మికులమధ్య ఒక ఉద్యమం బయలుదేరింది. దానికి "స్టాఖనోవ్" ఉద్యమమని పేరు. దీనికి కారణం దీనిని స్టాఖనోవ్ అను ఒక గనులలో పనిచేయు కార్మికుడు స్థాపించినాడు. ఈ ఉద్యమ ఫలితంగా, కార్మికుల ఉత్పత్తి శక్తి విపరీతంగా వృద్ధి చెందడమేకాక, సోషలిస్టు సమాజమంతటి యొక్కయు బలము ఎక్కువ కాసాగింది. ఈ "స్టాఖనోవ్" ఉద్యమానికీ, పెట్టుబడిదారీ దేశాలలో కార్మికుల ఆరోగ్యం నానాటికి క్షీణించడానికి యెట్టి పోలికయులేదు. జర్మనీలో నేడు కార్మికులలో 100 కి 42 రు చొ॥ న రోగపీడితులై యున్నారని ఫేసిస్టు పక్షపాతియైన "లే" అను ఆతడే అంగీకరించాడు. అమెరికా, ఇంగ్లండు మొదలైన యితర పారిశ్రామిక దేశాలలో కూడా యజమానులు కార్మికులచే యెక్కువ కాలము పని చేయించుట. యెక్కువ విసురుగా పని చేయించుట మొదలైన పద్ధతులతో కార్మికుల ఆరోగ్యస్థితి క్రమంగా క్షీణిస్తోంది.

"స్టాఖనోవ్ ఉద్యమము" యొక్క ప్రధాన లక్షణమేమంటే, కార్మికుల యొక్క కర్షకులయొక్క మానసిక శక్తులను వినియోగించి, యంత్రాలను యెక్కువ సులభంగాను, తక్కువ శ్రమతోను నడిపే శక్తి దాకధాక్ష్య మును ప్రదర్శించడం. సాధ్యమైనంత తక్కువ శ్రమ శక్తితో సాధ్యమైనంత యెక్కువ ఫలితాన్ని పొందడమే దీనియొక్క ఆదర్శం.

ఇది యెట్లు జరుగుననగా, ప్రతి పరిశ్రమలోను, ఆ పరిశ్రమయందలి మేనేజరు కొన్ని ప్రత్యేక తరగతులు ఏర్పాటుచేసి. ఆ తరగతుల్లో కార్మికులను విద్యార్థులుగా తీసుకొని, ఈకొత్త ఉద్యమంయొక్క ఆదర్శాన్ని పొందటానికి తగిన తరిఫీదు యిస్తూఉంటారు. 1936 లో 3 లక్షల మంది కార్మికులు యిట్టి తరగతుల్లో తరిఫీదు పొందారు. కొందరిచే సంపాదింపబడు అనుభవాన్ని యితరులకు కూడా అందజేయబడుతూ, మొత్తం కార్మికులందరి ఉత్పత్తి శక్తిని వృద్ధిచేయడానికి పూనుకొంటారు.

ఇట్టి పరిస్థితులు రష్యాలో ఉండటం వల్ల, ప్రతి కార్మికుడు ఒక్కొక్క పరిశ్రమలో యెక్కువ బాధ్యత గల స్థానాలు ఆక్రమించ గలుగుచున్నారు. స్టాఖనోవ్, అతని అనుచరులనేకమంది కార్మికులు (విన్‌గ్రడోవా. డెమ్ షెకా మొ॥) అనేక పరిశ్రమలను, వ్యవసాయమును నడుపుటకు తరిఫీదు పొందుతూ ఉన్నారు. మరి కొంతమంది (క్రివోనాస్. ఆగ్నీవ్, స్మెటానిన్, యూసిన్ మొ॥) పెద్ద పెద్ద కంపెనీలకు డైరక్టర్లుగా పని చేస్తున్నారు. రష్యాలో, మొత్తం కంపెనీలను నడిపే డైరెక్టర్లు మొదలైన వారంతా యిదివరలో సామాన్య కార్మికులుగా పని చేసినవారే.

కాబట్టి, సోషలిస్టు విప్లవం ద్వారా విముక్తి పొందిన రష్యా కార్మిక వర్గము ఉత్పత్తి శక్తిని వృద్ధిచేస్తూ జాతీయ సంపదను అభివృద్ధి పరచుటలో ఆశ్చర్యం లేదు. 1913 వ సం॥ నకూ కార్మికుల యొక్క ఉత్పత్తి శక్తి యీ క్రింది విధంగా వృద్ధిచెందింది.

	1923	1936
మొత్తం పరిశ్రమలు	100	308.6
యంత్రములు	100	327.4
జీవితావసరములు	100	267.4
లోహములు	100	353.7
ద్రావకములు మొదలైనవి	100	236
నూలు బట్టలు	100	244.5
ఆహార పదార్థములు	100	261.8

రష్యాలో సమిష్టి వ్యవసాయ సంస్థలలో పని చేసే రైతులు ప్రతి సంవత్సరం ఒకే సంఖ్యగా ఉండరు. యంత్రములు మొదలైన శాస్త్ర పరిశోధనలు విరివిగా అమలులో పెట్టడం వల్ల క్రమక్రమంగా తక్కువ సంఖ్య గల రైతులతోనే ఉత్పత్తి జరుగుతోంది. కాబట్టి, అధికంగా ఉన్న యీ వ్యవసాయదార్లందరినీ పరిశ్రమలలోకి తీసుకొంటున్నారు. ఈ విధంగా 5 లక్షల మంది క్రొత్త కార్మికులు 1935-36 మధ్య పనిచేశారు. పెట్టుబడిదారీ దేశాలన్నిటిలోను నిరుద్యోగం వల్ల అనేక లక్షల మంది బాధ పడుతోంటే, సోవియట్ రష్యాలో ప్రతి జీవికి పని కల్పించడమే కాకుండా వ్యవసాయంలో అధికంగా ఉన్న వారికి పరిశ్రమలలో ఉద్యోగమిచ్చి వారి ప్రాణములకు ఆరోగ్యమునకు ప్రభుత్వం బాధ్యత వహిస్తోంది. ఈ సంవత్సరంలోనే కార్మికుల ఉత్పత్తి శక్తి 100 కి 20 చొ॥న హెచ్చింది. 1929-1936 మధ్య కార్మికుల వేతనములు యించు మించు 3 రెట్లు వృద్ధి చెందాయి.

ఈ విధంగా, రష్యాలో "స్టాఖనోవ్" ఉద్యమంవల్ల కార్మికులలో ఒక విధమైన సమిష్టి జీవితము, ఉత్సాహము నానాటికి హెచ్చుటంవల్ల వారి ఉత్పత్తిశక్తి అధికమై వేతనములు వృద్ధి అవుతోంటే, పెట్టుబడిదారీ దేశాలలో పెట్టుబడిదార్లు కార్మికులను పీడిస్తూ వారినుండి అధికమైన శ్రమ ఫలితాన్నిపొందుకొంటూ, వేతనములను తగ్గించివేస్తూ, వారి జీవితాన్ని క్షీణింప చేస్తున్నారు. కార్మికులలో ఒకరిపై మరొకరికి కలహాలు పెంచుతున్నారు. కార్మికులను ఉద్యోగాలనుంచి తొలగించివేస్తున్నారు. యంత్రము యొక్క వేగముతో సమానంగా పనిచేయలేకపోతే అట్టివారిని తొలగించి కొత్తవారిని నియమిస్తున్నారు.

రష్యా కార్మికుల స్థితిని వృద్ధిచేయడంలో యెక్కువగా తోడ్పడింది పనిచేసే గంటల తగ్గింపు ప్రపంచమందలి కార్మిక సంఘాలన్నీ అనేక సంవత్సరాలనుంచి రోజుకు 8 గంటల పనికై పెద్దపోరాటాలు సాగించారు, ఇప్పుడు సాగిస్తున్నారు. రష్యాలో కార్మివర్గం ప్రభుత్వంలోకి రాగానే చేసిన ప్రధాన శాసనములలో ఒకటి ఈ 8 గంటల పనిని గురించి జార్ చక్రవర్తి కాలంలో రోజుకు 10, 11 గంటల చొ॥న పనిచేసే కార్మికులు యిప్పుడు 8 గంటలకంటే యెక్కువ కాలము పనిచేయ నవసరం లేదు. కాని, నేడు రష్యాలో అందరూ 8 గం॥ల చొ॥ న పని చెయ్యాలను ఆదర్శంలేదు. కార్మికులు సంతోష పూర్వకంగా యెంత తక్కువ కాలంలో యెంత ఎక్కువపని చెయ్యగలరో చూడడమే నేటి సమస్య, ఇది యెట్లు సాధ్యమగు తుందంటే, కార్మికుల నిర్మాణ విధానము, ద్వారా, పనిచేసే కాలంలో ఏ నిమిషము వృధా కాకుండా చూచుట, పనిచేసే పద్ధతులలోను నడిచే యంత్రములలోను కొత్త మార్పులు కనిపెట్టుట—వీటి ద్వారానే యిది సాధ్యమగు తోంది.

రోజుకు 8 గంటల కంటే యెక్కువ పని చేయ నవసరం లేదని శాసనము గావింపబడినప్పటికే, యీరోజు ఎవరూ రష్యాలో 7 గం॥ కంటే యెక్కువ కాలం పని చేయడంలేదు. గనులలో పని చేసే వారికి 6 గంటలే.

మరొక విషయం. రష్యాలో వారమునకు రోజులు ఏడు కాదు. అయిదే అనగా, 5 రోజులు పనిచేసి ఆరవ రోజు సెలవు మీద వెళ్ళిపోతారన్న మాట. అనగా, సంవత్సరంలో షుమారు 60 రోజులు విశ్రాంతి అన్నమాట. ఇంతే కాదు. సంవత్సరానికి 3 మొదలు 4 వారాలు పూర్తి జీతంతో సెలవు అనుభవించడానికి ప్రతి కార్మికునికి హక్కు ఉంది. ఇతర పెట్టుబడిదారీ దేశాలలో మాదిరిగా కాక, నిర్ణీత కాలము కంటే అదనంగా యెవరూ పని చేయరాదు. ఇందుకు శాసన మొకటి కూడా ఉంది. కాని, ఆ ఫ్యాక్టరీ యందలి కార్మిక సంఘము అంగీకరిస్తే, పనిచేసే కార్మికులు కూడా అంగీకరిస్తే, వారిచేత అదనపు కాలంలో పని చేయించవచ్చు. అట్టి ఓవర్ టైమ్ పనికి మామూలు వేతనములకు రెట్టింపు యిస్తారు. కాని, అన్ని ఫ్యాక్టరీలలోను, అన్ని పరిశ్రమలలోను యీ అదనపు పనిని చేయించరు.

రష్యాలో, కార్మికుని ఉత్పత్తి శక్తిని బట్టి వేతనము లిస్తారు. అయితే పెట్టుబడిదారీ దేశాలకూ రష్యాకు భేదమేమని కొందరు అడుగవచ్చు. పెట్టుబడిదారీ దేశాలలో యీ విధానం వేతనములు తగ్గించుట కుపయోగిస్తారు. రష్యాలో ప్రతి కార్మికుని యొక్క నేర్పరి

(మిగతా 14 వ పేజీలో)

రష్యా కార్మికోద్యమం

(13 వ పేజీ తరువాయి)

తనాన్ని వృద్ధి చేయుట కుపయోగిస్తారు. బుద్ధి నైపుణ్యాన్ని బట్టి సరకుల ఉత్పత్తిని బట్టి కార్మికునికి వేతనాలు యిస్తే, సహజంగా ప్రతి కార్మికుడు జాగ్రత్తగాను, తెలివితేటలతోను, ఎక్కువ వేగముగాను పనిచేస్తారు. అట్లు గాక అందరికీ ఒకటే వేతనం యిస్తే ఉత్పత్తిలో అభివృద్ధి అనేదే వుండదు.

అంతేకాదు. మార్క్సిస్టు సిద్ధాంతం ప్రకారం, రష్యాలో నేడు అమలులో వున్న విధానం కమ్యూనిజం యొక్క మొదటిదశ. ఈ దశలో కార్మికుల వేతనములు వారు సమాజమున కిచ్చే సరకుల విలువనుబట్టి వుంటుంది. ఈదశ క్రమ క్రమంగా రెండవ దశలోకి మారుతుంది. అప్పుడు ప్రతి మానవుడు బ్రతుకుటకు కావలసిన పదార్థములు అతడు అనుభవించ గలుగుతాడు. రష్యాలో నేడు రాజ్యాంగ యంత్రము కార్మికుల ది. పై మార్క్సిస్టు సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వం సాగుతోంది. ఆ ప్రభుత్వమే కమ్యూనిజం యొక్క రెండో దశకు అందరినీ తీసుకొని పోగలదు. కార్మికులు తమ వేతనముల వృద్ధికి తాపత్రయ పడనవసరం లేదు. ఈవిషయం ప్రచారం ద్వారా ప్రతి కార్మికునికి ప్రభుత్వం తెలియచేస్తుంది.

మరియు, కార్మికులకు ఉచిత వైద్య సదుపాయము, వారి పిల్లలకు విద్యా సౌకర్యము, భోజనశాలలలో తగ్గింపు రేట్లు, విశ్రాంతికి [illegible] ఇంటిపిల్లల పోషణ, యూనిఫారం [illegible] యివన్నీ ప్రభుత్వమే ఏర్పాటుచేస్తుంది [illegible]. రష్యా కార్మికుని స్థితి వారి వేతనము [illegible] మాత్రమే నిర్ణయించడానికి వీల్లేదు.

పెట్టుబడిదారీ దేశాలలో, ముఖ్యంగా ఫేసిస్టు జర్మనీలో, నిరుద్యోగ భీమాను ఫేసిస్టు సంస్థల చందాలను, ప్రభుత్వాని కియ్యవలసిన యితర "మామూళ్ళ"ను కార్మికుల వేతనములో నుంచి తగ్గించి, మిగిలిన మొత్తాన్నే యిస్తారు యజమానులు. రష్యాలో యిట్టి నిర్బంధాలు వేటునకేనా కనపడవు.

పెట్టుబడిదారీ దేశాలలో కార్మికుడు జబ్బు పడినప్పుడుగాని, పని లేనప్పుడుగాని వేతనము వుండదు. రష్యాలో నిరుద్యోగమనేదే లేదు. 17 కోట్ల మందిలో ప్రతి ఒకనికి ఏదో ఒకపని వుంది. ఇక జబ్బుపడ్డ రోజులలో ప్రభుత్వమే కార్మికులకు ఉచిత వైద్యసహాయం యిస్తుంది. కాబట్టి కార్మికుల జీతాలు సంవత్సరంలో ఒక్కొక్కప్పుడు తగ్గుతూ ఉండవలసిన అగత్యం లేనేలేదు.

వేతనముల విషయంలో, కార్మికుల కిచ్చే సొమ్మునుబట్టి ఎక్కువ తక్కువలు నిర్ణయించ రాదు. ఎందువల్ల నంటే సరకుల ధరలు పెరిగి, పూర్వపు సొమ్మునే వేతనములుగా యిస్తే, కార్మికునికి నష్టమన్నమాట. నిజంగా వేతనములు తగ్గిన వన్నమాట. రష్యాలో, ప్రతి సంవత్సరం సరకుల ధరలు తగ్గుతున్నాయి. కాని యీ తగ్గుదలతోబాటు వేతనములు తగ్గడంలేదు. పైగా విపరీతంగా హెచ్చుతున్నాయి. జర్మనీలో దీనికి వ్యతిరేకం. అక్కడ ప్రతియేటు సరకుల ధరలు పెరుగుతూన్నప్పటికీ కార్మికుల వేతనములు పెరగక పోవడమే కాకుండా విపరీతంగా తగ్గించివేయబడుతున్నాయి. అసలు జర్మనీలో కార్మికుల వేతనాలను హెచ్చించరాదని హిట్లరు యీ మధ్య ఒక ఫర్మానా చేశాడు.

రష్యాలో యీ అభివృద్ధి అంతా, యీ ఔన్నత్యమంతా ఎట్టి పరిస్థితులలో జరిగిందో తెలుసు కొంటే ఆశ్చర్యం వేస్తుంది. విప్లవం జరిగే సమయానికి రష్యా పరిశ్రమల విషయంలో చాలా వెనుకబడి యుండేది. వ్యవసాయం అతి ఘోరమైన దోపిడీ పద్ధతి ననుసరించి జరిగేది. అట్టి రష్యా దేశాన్ని ఇనుము, బొగ్గు, పెట్రోలు, మొదలైన పెద్ద పెద్ద పరిశ్రమలలో అగ్రస్థానము వహించ గలిగేటట్లు చేసింది అంటే దానికి కారణం కార్మిక ప్రభుత్వమే. సమిష్టి వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం నమ్మశక్యము కానంతటి పరిమితికి వచ్చిందంటే, ఇది ఒక్క రష్యాకే చెల్లింది! విద్యా విహీనులైన కోట్లకొలది కార్మికులకు, కర్షకులకు మంచి తర్ఫీదు నిచ్చి సంఘానికి ఉపయోగ పడేటట్లు ప్రభుత్వం చేసిందంటే, ఇంత స్వల్పకాలంలో యింత బ్రహ్మాండమైన కార్యం మరొక ప్రభుత్వం కింద సాధ్యమే కాదని చెప్పాలి. అంతేకాదు. రష్యాకు మొదటి నుంచీ శత్రువులే. 1917-23 వరకు రష్యానిలో జమీందార్లు, బ్యాంకర్లు, పెట్టుబడిదార్లు కుట్రలు పన్ని, యితర దేశాల సహాయంపొంది, అమెరికా ఇంగ్లండు మొదలైన దేశాల సైన్య సహాయంతో కార్మిక ప్రభుత్వాని కూలద్రోయడానికి విశ్వప్రయత్నాలు జరిగాయి. పెద్ద అంతర్యుద్ధంలో దేశమంతా మునిగిపోయింది. నిపుణులైన అనేకమంది కార్మికులు నశించారు. త్యాగశీలురైన రైతు లనేకమంది రక్తప్రవాహంలో కలిసిపోయారు. ఈ అంతర్యుద్ధం పూర్తి అయిన తరువాత ట్రాట్స్కీ అనుచరులు రష్యాలు కుట్రలు పన్ని, సమిష్టి వ్యవసాయ సంస్థలను పెద్ద పెద్ద పరిశ్రమలను ధ్వంసం చేయ తలపెట్టారు. అనేక కుట్రలు పన్నారు. అనేకమంది "స్టాఖనోవ్" ఉద్యమ నాయకుల్ని చంప యత్నించారు. కాని, ప్రభుత్వం వీటిని సాగనీయకుండా అనేకమంది కుట్రదారులను శిక్షించింది.

కాబట్టి, విప్లవం మొదటి నుంచీ నేటివరకు రష్యా తగులుకొన్న క్లిష్ట పరిస్థితులను గురించి ఆలోచిస్తే, నిజంగా అక్కడ జరుగుతూన్న అభివృద్ధి, అనుభవిస్తున్న శాంతి సౌఖ్యాలు యెట్లు సాధ్యమా అని ఆశ్చర్యం వేస్తుంది తప్పకుండా.

జమీందారీ దౌర్జన్యం

29 వ తేదీ ఉదయం $7\frac{1}{2}$ గం. కు దొండపూడి (తూ. గో. జిల్లా ఏజన్సీ పోలవరం తాలూకా) ట్రావలర్సు బంగళా సమీపమున ఒక అకుమడిలో సుమారు 60 సం॥ల వయస్సు గల వుదత ముత్యం అను స్త్రీ కలుపు తీసుకొను చున్నది. 8 గం॥కు ఆమె కుమార్తె కారుమూరి లక్ష్మీకాంతమ్మ కూడా మడిలోనికి వెళ్లి కలుపు తీయుచున్నది. పిమ్మట అరగంట సేపటికి గంగోలు ఎస్టేటు జమీందారుగారి తాలూకు సుమారు 100 నాగళ్ల దున్నేవాళ్ళు 100 గురు కాకుండా మరి 150 మంది మనుష్యులు కర్రలతోను, విత్తనాలు పట్టించుకొని సదరు ఎస్టేటు సముద్దారు, ఫారెస్టు సూపరవైజరు, చౌరీ గుమస్తాలు వచ్చి చేలో ప్రవేశించి తల్లి. కూతురు, దున్నవద్దని మొరపెట్టు చుండగా, ఆచేను దున్న ప్రారంభించిరి. ఇంతలో సదరు ముత్యం రెండవ కుమార్తె, ఆ కుమార్తెల కొడుకులు 15, 9 సం॥ల వయస్సుగల మొగపిల్లలు గోల పెట్టుకుంటూ వచ్చి చేలో ప్రవేశించిరి. ఈ ముగ్గురు స్త్రీలు, ఇద్దరు బాలురు ఎంత అడ్డగించుకున్నను ఆగక చేను దున్నివేసిరి. ఆ సమయములో లక్ష్మీకాంతమ్మ అను ఆమెను పదగెంటి రెక్కపట్టుకొని యిద్దరు ఎస్టేటు నౌకర్లు చేను అవతలకు యీడ్చివేసిరి. ఈమెయే జమీందారీ విచారణ కమిటీ యెదుట రాజమండ్రిలో సాక్ష్యమిచ్చెను. ఈ స్త్రీ నిట్లు యీడ్చుటచూచి అనేకమంది స్త్రీ పురుషులు కంట్లె నీరుపెట్టిరి.

"ఒక రైతు"

* * * *

ఏలూరు పట్టణ కార్మిక సంఘ ద్వితీయ వార్షికోత్సవము.

పై సంఘ వార్షికోత్సవము 21-6-38 తేదీన జరుపబడెను. తెల్లవారుజామున 4 గంటలకు కార్మిక గీతాలు పాడుకొంటూ సేవాదళము ప్రభాతభేరీ గావింపబడెను. ఉదయాన్నే పేటలో కార్మిక సంఘ కార్యాలయం సమీపమున కార్మిక పతాకమగు ఎర్రజెండా కామ్రేడ్ బనిశెట్టి అప్పారావుగారిచే ఎగురవేయబడెను. జండా పాటపాడిన పిమ్మట ఎర్రజండా ఉద్దేశమును గురించి, దాని ప్రాముఖ్యతను గురించి కామ్రేడ్ అప్పారావుగారు చెప్పిన తరువాత పతాక వందనముతో ముగింపబడెను.

సాయంత్రం 4-30 గంటలకు సంఘ కార్యాలయము నుండి, సభాధ్యక్ష ప్రారంభకులగు కామ్రేడ్సు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, జొన్నలగడ్డ రామలింగయ్య గార్లను గుర్రపు సార్టలో ఊరేగింపు జరిపిరి. ఊరేగింపునందు సుమారు 500 మంది పాల్గొనిరి. ఊరేగింపు చాల కట్టుబాటు గలిగి క్రమశిక్షణను బడసిన కార్మికుల సేవాదళము లాఠీల చేబూని ముందు నడువ వారి వెనుక ఎర్రజండాలతో కార్మిక స్త్రీలు 25 మందితో బారులుదీరి పట్టణ ముఖ్య వీధులగుండా తిరిగి కార్మిక పేటలోనున్న ఎలిమెంటరీ పాఠశాలా ఆవరణకు 6 గంటలకు చేరిరి. అచ్చట వాలంటీరుల దళము కవాతు చేసిన పిమ్మట వలయాకారముగా ఏర్పడి మధ్యనున్న ఎర్రజండాకు "రెడ్ ఫ్రంట్" వందనము గావించిన పిమ్మట కార్మిక గీతాలతో సభ ప్రారంభింపబడెను. మొదటిలో పట్టణ కార్మిక సంఘ అధ్యక్షుడగు క్రామేడ్ కరణం సింహాచలం (ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి) గారు కార్మిక సంఘం గత సంవత్సరము నుండీ యిప్పటివరకు ఏ విధముగా వృద్ధిచెందిందీ, కార్మిక యువకులకు కవాతు శిక్షణ నిచ్చుట, మున్నగు విషయములను చెప్పుతూ అధ్యక్ష ప్రారంభకులను ఎరుకపరచి సభా ప్రారంభకులగు రామలింగయ్య గారిని సభను ప్రారంభింపమని కోరిరి.

రామలింగయ్యగారు కార్మికులు పడు బాధలు, వారి దరిద్రము, వారిలోనున్న అవిద్య, వారలేవిధముగా బాగుపడ వలసినదీ, కూలీ సంఘాలు ఎందుకు కావలసినదీ, యితర దేశాలలో కూలీలు వారి సంఘాల ద్వారా ఏ విధంగా పోరాటం సాగించుచున్నదీ వగైరా విషయాలను గురించి 45 నిముషములు మాట్లాడి ముగించిరి.

పిమ్మట అధ్యక్షులు కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి గారు కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆవశ్యకత, కాంగ్రెసు మంత్రివర్గాల వారు కార్మిక సమస్యలపై గావించుచున్న కృషి, కాన్పూరు సమ్మె వగైరా విషయాలను గురించి మాట్లాడిరి.

పిమ్మట సోవియట్ యూనియన్‌ను అభినందిస్తూ గావించిన తీర్మానము పైనన్నూ, ఫెడరేషనును ప్రతిఘటిస్తూ, చైనా, స్పెయిన్ యుద్ధాలపై ఆ దేశాల ప్రజల ధైర్యమును: పట్టుదలను కొనియాడుచూ, గావించిన రెండు తీర్మానములు పైన విపులముగా తెల్పుతూ తాడి అప్పలస్వామిగారును.]

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రశాఖలపై గల నిషేధమును తొలగించి కేంద్ర ప్రభుత్వముపై వత్తిడి గావించి భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధమును తొలగింప చేయవలయునని కాంగ్రెసు మంత్రి వర్గాలను కోరుతూ, కాంగ్రెసు మంత్రులుగల రాష్ట్రములలో కార్మిక బిల్లులను గురించి కొన్ని సూచనలు గావిస్తూ, కామ్రేడ్సు అల్లూరి. గారపాటి కానూరి, శెట్టిపల్లి లపై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీవారు "డిసిప్లినరీ" చర్య తీసుకొనుటను నిరసిస్తూ వెంటనే వారిపై గల ఆంక్షను తొలగించమని, **A. I. C. C, A. P. C. C.** వారిని కోరుతూ గావించిన తీర్మానాలపై కామ్రేడ్ బనిశెట్టి అప్పారావు గారునూ,

కాన్పూరు చిట్టివలసలలో సాగుచున్న కూలీల సమ్మెలు, కార్మికుల పట్టుదల. ఓర్పుకు, అభినందనాలు, యజమానుల చర్యలకు నిరసన, కాన్పూరు మజ్దూరు సభ, కాంగ్రెసు సంఘాల కృషికి ప్రశంస, ఏలూరు జ్యూటు మిల్లును ప్రభుత్వమే నడిపించి నిరుద్యోగ కూలీలకు పని చూపించమనీ మదాసు కాంగ్రెసు మంత్రివర్గము వారు యింత వరకు గావించిన ప్రజోపయోగ కార్యములకు మంత్రి వర్గమువారిని అభినందిస్తూ వెంటనే కొత్తపట్నం స్కూలుపైగల నిషేధం తొలగించమని, 124 ఎ, 144, 153, 108 సెక్షనులను రద్దు పరపించాలనీ, 144 ను కులతత్వ పోరాటాలలో మాత్రమే ఉపయోగించమనీ. మన్యంలో రైతులలో పనిచేసిన శ్రీ హరిదాసు గారిని విడుదల చేయించమనీ, లంచగొండితనమును నిర్మూలించుటలో తగిన శ్రద్ధ తీసుకొనమనీ, నదమంత్రపు మంత్రివర్గము వారు నిషేధించిన రాజకీయ గ్రంథాలపై నిషేధాన్ని తొలగించకపోగా "1905 రష్యా విప్లవము" పుస్తకాన్ని కాంగ్రెసు మంత్రివర్గము వారే నిషేధించుట ఎన్నిక ప్రణాళికకు విరుద్ధముగాన వెంటనే రాజకీయ గ్రంథాలపై నిషేధాన్ని తొలగించమనీ; రాజకీయ ప్రచారకులపై పోలీసుల నిఘా, సభలకు పోలీసు రిపోర్టర్లువచ్చుట అరికట్టమని గావించిన తీర్మానాలపై గారపాటి సత్యనారాయణగారున్నూ మాట్లాడిన పిమ్మట తీర్మానము లన్నియు ఆమోదింపబడెను. అధ్యక్షుని అంత్యోపన్యాసము తరువాత కార్మిక సంఘాధ్యక్షుని అభివందనములతో సభ ముగింపబడెను.

కార్మిక సమస్యలు

(6 వ పేజీ తరువాయి)

సంఘాలు యీ పద్ధతిని ప్రచారం చేస్తున్నాయి. వార్తా పత్రికలు చదువుతోంటే, భారతదేశంలో కార్మికులకు మిల్లు యజమానులకు ఎంత తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయో ప్రతి సామాన్య భారతీయునికీ తెలియును. రోజు రోజుకు వృద్ధిచెందుతోన్న యీ వర్గ కలహము (class - war) ను గమనించకుండా ఉండడాన్ని యేమనాలో తెలియుటలేదు.

"వారు (కార్మికులు) గ్రహించ వలసిన విషయమేమనగా లోహములు ఏవిధముగా పెట్టుబడిగా ఉపయోగపడుతున్నాయో కార్మికుల శ్రమకూడా అట్టి పెట్టుబడిగానే ఉపయోగపడు"నని గాంధిగారు సెలవిచ్చారు. సోషలిస్టు దృక్పధంనుంచి చదువకపోయినా, బూర్జువా అర్థ శాస్త్రజ్ఞులచే వ్రాయబడ్డ అర్థశాస్త్ర సిద్ధాంతములను చదివిన యేపాఠకుడును కూడ పెట్టుబడిని శ్రమను ఒకే తరగతిలో చేర్చడు. పెట్టుబడి, శ్రమ, భూమి యీ మూడిటి సహాయంతోను ప్రపంచసంపద ఉత్పత్తి అవుతోందని ప్రతి బూర్జువా అర్థ శాస్త్రజ్ఞుడును అంగీకరించిన విషయమే. బూర్జువా దృక్పధంతో తలుపబడ్డ ఈ మాత్రపు స్వల్పవిషయాన్ని గాంధిగారు ఎందువల్ల గమనించరో!

"పెట్టుబడిదార్లు కార్మికులు ఒకరి కొకరు ధర్మకర్తలు. ఇద్దరును సరకులను కొనుక్కొనే వారికి ధర్మకర్తలు" అను మాటలతో గాంధిగారు తమ సంభాషణను ముగించారు.

కార్మికులకు పెట్టుబడిదార్లు, రైతులకు జమీందార్లు ధర్మకర్తలుగా ఉండవలెనను సిద్ధాంతం గాంధిగారు కొత్తగా ప్రకటించటంలేదు, గాంధిగారికి, సోషలిస్టులకు యిదే ప్రధాన భేదాభిప్రాయం. భారతదేశ చరిత్రకాదు, మానవ చరిత్రలో యెక్కడా యజమానులు కార్మికులకు ధర్మకర్తలుగా పనిచెయ్యలేదు. గాంధిగారు ఎంతమంది మిల్లు యజమానులను, జమీందార్లను హృదయ పరివర్తన ద్వారా ధర్మకర్తలుగా చేయగలిగారో ఒక్క ఉదాహరణైనా యిస్తేచాలు.

ఇక, కార్మికులు కూడా తమ యజమానులకు ధర్మకర్తలుగా ఉండాలట, మొదటి సలహాలో కొంచెమైనా అర్థం ఉందిగాని, దీనిలో ఉన్న అర్థంయేమో గ్రహించ శక్యం కాకుండా ఉంది.

ఇరువురును కలిసి సరకులు కొనుక్కొనే వారికి ధర్మకర్తలుగా ఉండాలని కూడా గాంధీగారి ఆశయం. పాశ్చాత్య దేశాలలోను, ప్రాచ్య దేశాలలోను చాల మంది సంస్కారవాదులు గాంధిగారి ట్రస్టీ సిద్ధాంతాన్ని బోధించారు గాని యిట్టి విచిత్రబోధ మాత్రం ఇంత వరకు యెవరూ చేయలేదు. దీనిలో ఉన్న అంతరార్థం ఆ గాంధీగారి అంతర్వాణి (Inner voice) కే తెలియాలి! సామాన్య మానవులకు మాత్రం బోధపడదు. పాపం ఆ కార్మిక సేవకులు ఎంత వరకు అర్థం చేసుకున్నారో!

మదరాసు

మదరాసులో "డ యోసీషియన్ ప్రెస్" అనే ప్రెస్సులో 250 మంది కార్మికులు సమ్మె ప్రారంభించారు. ఎర్రని యూనిఫారం దుస్తులతో పికెటర్లు గేటు వద్ద పికెటింగు చేస్తున్నారు. పనినుండి తొలగించబడ్డ 10 మంది కార్మికులను తిరిగి చేర్చుకోమని వారి మొదటికోరిక, కాలానుసారముగా జీతాలివ్వ పద్ధతి (Time-wages) గాని, కంట్రాక్టుపద్ధతి (piece wages) లో రోజంతా యెడతెగని పని కల్పించడం గాని చెయ్యాలని రెండవ కోరిక. ఈరెండూ ప్రధాన కోరికలు.

గత నెలనుంచీ కార్మిక సంఘ ప్రతినిధులకూ యజమానులకూ సంప్రతింపులు జరిగాయి. సమ్మె తప్ప గత్యంతరం లేక కార్మికులు సమ్మెకు పూనుకున్నారు.

పికెటర్లందరూ శాంతంగా పికెటింగు చేస్తూన్నప్పటికీ, కార్మిక సంఘ కార్యదర్శి ఎ. యస్. కె. అయ్యంగార్, ఎం. ఏ. గారు పికెటింగు చేస్తూంటే యజమాని తరపు మనుష్యులు ఆయన్ని దౌర్జన్యంగా వెనక్కు తోశారు. మేజస్ట్రేటు యెదుట అయ్యంగార్ క్రిమినల్ కంప్లెయింటు చేశారు.

ఈ చర్యను ఖండిస్తూ కార్మిక సంఘ యాజమాన్యాన్ని పెద్ద బహిరంగసభలో పలువురు కాంగ్రెసువాదులు, కాంగ్రెసు సోషలిస్టులు ఉపన్యసించారు.

తిరుచినాపల్లి

దక్షిణభారత కార్మిక సంఘముయొక్క రెండవ వార్షికోత్సవం యొక్క ప్రారంభోపన్యాసంలో మదరాసు ప్రధాని రాజగోపాలాచారిగారు యీ విధంగా కార్మికులకు సలహా యిచ్చారు.

"మీకు లభించిన దానితో తృప్తి చెందవలెను. ఇంకను మరికొన్ని నూతన స్వాతంత్ర్య సౌకర్యములకు నిరీక్షింపవలెను. తొందరపడి సమ్మెలు చేయవద్దు. మీరు నామాట వినేయడల మీకోరికలు త్వరలోనే యీడేర్ప బడును."

రాజగోపాలాచారిగారిది సదుద్దేశమే కావచ్చును. కాని, రాజధానిలోని మిల్లు యజమానులు, పెట్టుబడిదార్లు వీరి ఆజ్ఞానువర్తులై ఉంటారా అనేదే ప్రశ్న! కాన్పూరులో నెలరోజుల్నుంచి కార్మికులు బ్రహ్మాండమైన సమ్మె చేస్తూంటే; సమ్మెకు నగర కాంగ్రెసు కమిటీ, రాష్ట్రకాంగ్రెసు కమిటీలు విరివిగా సహాయం చేస్తూంటే; జీతాలకోత పనికిరాదని కాంగ్రెసు మంత్రులు ఖచ్చితంగా తీర్మానిస్తే, రాష్ట్రమంతటా విపరీతమైన ఆందోళన బయలుదేరితే, అప్పుడు కదలడం ప్రారంభించారు మిల్లు యజమానులు. గవర్నమెంటు నిర్ణయానికి అంగీకరించక గత్యంతరం లేకపోయింది! అంతేకాని, గోవింద వల్లభపంతు యొక్క సలహాను బట్టికాదు.

మన రాజధానిలో కూడా యింతే. పెట్టుబడిదార్లు కాంగ్రెసు మంత్రుల ఆజ్ఞలను శిరసావహించే మనుష్యులైతే రాజగోపాలాచారిగారి వాగ్దానాన్ని కార్మికులు నమ్మవచ్చు. కాని, చీరాల ఫ్యాక్టరీ తగాదా విషయంలో గిరిగారి సలహాను యెంతవరకు యజమానులు గౌరవించారో ఆంధ్రలోకం యెరుగని విషయంకాదు.

సిమ్లా.

ఇండియా ప్రభుత్వం యొక్క కార్మిక శాఖ వారు యీక్రింది లెక్కలు, వివరాలు ప్రకటించారు. ఇవి డిసెంబరు 1937తో అంతమయ్యే సంవత్సరానికి, 1936లో కంటే 1937లో సమ్మె రెట్టింపు. 1936 లోని సమ్మెదారుల సంఖ్య కంటే 1937లో సమ్మెదారుల సంఖ్య నాలుగు రెట్లు ఎక్కువ. ఇంతమంది సమ్మెదార్లు యిదివరలో ఏ సంవత్సరమందూ రికార్డు చేయబడలేదు. ఈ సంవత్సరంలో మొత్తం కార్మికులకు యజమానులకు మధ్య వచ్చిన తగాదాల సంఖ్య 379. భారతదేశ చరిత్రలో, 1921లో తప్ప, యే సంవత్సరంలోనూ యిన్ని తగాదాలు రాలేదు. సమ్మెల వల్ల నష్టమైన రోజుల సంఖ్య 1936లో కంటే 1937లో 4 రెట్లు.

రాష్ట్రము	నష్టమైన రోజులు
బెంగాలు	60,90,883
బొంబాయి	8,97,211
సం. పరగణాలు	7,04,940
యితర రాష్ట్రములు	12,88,966
మొత్తం	89,82,000

నవంబరులో, ఒక వారంలోనే, 61 సమ్మెలు జరిగాయి. ఇంత సంఖ్య ఎప్పుడూ ప్రభుత్వంచే రికార్డు చేయబడలేదు. మొత్తం సమ్మెలలో 238 సమ్మెలు కార్మికుల వేతనములను గురించే జరిగాయి. 1005 కి 46 తగాదాల విషయంలో, కార్మికుల కోరికలు యీడేరినవి.

పై లెక్కలు ప్రభుత్వముచే ప్రకటింపబడినప్పటికీ, నేడు భారతదేశంలో కార్మికోద్యమం ఎంత వేగముగాను, తీవ్రముగాను వృద్ధి చెందుతోందో వేయి ఉపన్యాసముల కంటే స్పష్టముగా యీ లెక్కలవల్ల తెలియగలదు. భారతదేశంలో వర్గ కలహము అసలు లేదనీ, సోషలిస్టులూ కమ్యూనిస్టులూ దీన్ని పాశ్చాత్య దేశాలనుంచి దిగుమతి చేస్తున్నారనీ, కాబట్టి వీరు దేశానికి నష్టం కలిగిస్తున్నారనీ, వాదించే బుద్ధిమంతులకు, ప్రచారకులకు, పై ప్రభుత్వ నివేదిక సమాధానమిస్తోంది.

కామేశ్వర అండ్ కో సమ్మె

కామేశ్వర్ అండు కో.. లోని ప్రెస్ వర్కర్సు 23—6—38 తేది నుండి సమ్మె చేయుచున్నారు. ఇక్కడి యజమానుల దారుణ నిరంకుశత్వము మితిమీరి పోయినది. ఈ ప్రెస్‌లో ప్రత్యేకముగా రోజుకు 9 గంటలు కూడ పని చేయించుచుందురు. యజమానులు తమ యిష్టము వచ్చిన రోజున ప్రెస్ వర్కర్సు జీతము కత్తిరింపుమీద శలవు యీరేటుకు కూడ గలదు. యజమానులు తమ చిత్తానుసారము పనిచేయు వర్కర్సును మాత్రమే పనిలో నుంచుకొందుమని చెప్పుచున్నారు. ఈ నిర్బంధ శాసనాల ప్రకారము పని చేయలేక పోవటమువల్ల వీరిని పనిలోనుండి మానుకొనవలెనని యజమానులు చెప్పిరి. అందువల్ల యీ ప్రెస్ వర్కర్సు సమ్మె చేయుచున్నారు. ఈ ప్రెస్‌లో పనిచేయు వారికి ప్రమోషనులే లేవని చెప్పవచ్చును. ఇక్కడ పనిచేయు వారికి 5 లేక 6 రూపాయలు మొదలుకొని 15 రూపాయలు దాటదు. అక్కడి దుర్భర పరిస్థితులను నివారించుకొనుటకు యీ కనీసపు కోర్కెల కొరకు సమ్మె చేయుచున్నారు. రోజుకు 8 గంటలకు మించనిపని, సంవత్సరమునకు 15 రోజులు క్యాజల్‌లీవు. తక్కువ జీతములు గలవారికి కనీసము 10 రూపాయలు చేయటము యీపై జీతములవారికి వెంటనే రెండు రూపాయలు ప్రమోషను నీయటము. యూనియన్‌ను యజమానులు గుర్తించటము పూర్వము పనిలోనుండి తొలగించిన వారిని పనిలో ప్రవేశపెట్టుకొనవలెను, సమ్మెచేయుచున్న వారందరిని తిరిగి పనిలో ప్రవేశపెట్టుకొన వలెనని, సమ్మెచేసిన రోజులకు జీతము లివ్వవలెనని కోరిరి. పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శియగు కామ్రేడ్ ఇంటూరి వెంకటేశ్వరరావుగారు యజమానులవద్ద యీ విషయమై మాట్లాడిరి. కాని యజమానులు అన్ని షరతులు నిరాకరించిరి. సమ్మె చేయుచున్నవారికి బెజవాడ విద్యార్థి సంఘమువారు సానుభూతి చూపుచు ఆ కంపెనీలోని బైండు పుస్తకములు ఇతర **Stationery** కొనకూడదని విజ్ఞప్తిమీద ప్రచురించిరి. స్థానిక ప్రెస్ వర్కర్సు యూనియన్ సమ్మె నడుపుచున్నది.

జపాను కూలీలు

(5 వ పేజీ తరువాయి)

పాయను దేశంలో చేయబడుతున్నారు. పనిలోకష్టము, పనిచేయాల్సిన కాలం చెయ్య లేక పోతున్నప్పటికి యెక్కువ కావటంవల్ల ప్రజాసామాన్యంలో వ్యాపిస్తున్న నిరుద్యోగం శాశ్వతమవుతున్నది. ఆర్థిక దుస్థితి సమయంలో ని 2౦౦౦౦౦౦ నిరుద్యోగులలో పోల్చి చూచినట్టయితే 1937లో 15౦౦౦౦౦ నిరుద్యోగులున్నారు.

ఆకలిమంటలచేత బాధపడు చున్నప్పటికి, జపాను సామ్రాజ్యవాదుల దౌర్జన్య పరిపాలనకు యెఱ అయినంటున్నంటి, నిరుద్యోగులు అగు కార్మిక వర్గం, లాభం సంపాయించాలి అనే ఆశాపరులైన నిరుపద్రవులైన యజమానుల చేత, యెక్కువగా దోచుకో బడుచున్నది. యజమానులు "కొంతసేపు పనిచేసేటటువంటి కూలీలను" పెట్టు కుంటారు. యితర కూలీలు కొంతకాలములో యెంతపనిని చేస్తారో అదే కాలములో వీరుకూడా అంతేపనిని చేస్తారు. కాని వీరికి మూడవ వంతు కూలి గిటుతుంది. వీరు ఫ్యాక్టరి చట్టములోకి రారు. వీరిని కొంతసేపు హద్దులేని దోపిడి చేసి నిరర్థకు. పనిలో నుంచి పంపేటప్పుడు యిచ్చే కాంపెన్సేషను యివ్వకుండనే, వీరిలోకి గెంటేస్తారు. మొత్తము పనివారిలో 100 కి 24 మంది పైన పురుహరింపబడిన "కొంతసేపు పనిచేసే టటువంటి వారే" అధికారిక్యా యివ్వబడిన లెక్కల ప్రకారం 1931—1935 సంవత్సరాలలో ఫ్యాక్టరీ ప్రమాదాలు 100 కి 98 వంతున అభివృద్ధి అయినవి. 10000 మందిలో క్షయరోగంవల్ల చచ్చిపోయిన వారిసంఖ్య 100 కి 12 నుంచి 19.3 వరకు అభివృద్ధి అయింది. ప్రసవవేదన వల్ల చనిపోయిన మరణాలు 10000 లో 100 కి 24.4 నుంచి 26.9 వరకు అభివృద్ధి అయినవి. ఫ్యాక్టరీలోని ఆరోగ్య పరిస్థితుల బాధ్యులగు ఉద్యోగుల సాంఘిక సభలో (నవంబరు 1936) వారు, విస్తృతమైనటువంటి ఫ్యాక్టరీ పరిస్థితులను చూచి, వైద్యశాఖను చట్ట సమ్మతంగా స్థాపింపవలసిన అవసరాన్ని గూర్చి తప్పనిసరిగా తెలియచెప్పిరి. వారు యీ క్రింది విధంగా ప్రకటించిరి.

"అంతులేని అధికపు పనియొక్క ఫలితంగా ఫ్యాక్టరీ ప్రమాదాలు, పారిశ్రామిక రోగాలు అధికమవు తున్నాయి"

12000 కు 10000 సైన్యములలో చేరుటకు పనికిరాని నెట్టివెయ్యబడ్డారు.

ఆరోగ్య రక్షణ పద్ధతులగు, క్షయ వ్యాధి నివారణోపాయాలను అమల్లో పెట్టుటకు ప్రభుత్వ మెమోరాండం ప్రకటించింది. కాని ఆయా పాలసు అభివృద్ధి చేయుటకు అప్పుచేయటం చాలా అవసరమైంది, కాని యిప్పుడు హద్దులేని దోపిడి; శాశ్వతమవుతున్న ఆకలి మంటలు యువకులను నాశనం చేసేట్టుగా అభివృద్ధిపుతున్నాయి. యువకులు యీ విధంగా అయితే యుద్ధాలలో పాల్గొనేవారే ఉండరు. అమోరిన్ అను పట్టణంలో సైన్యములో చేరుటకు వచ్చిన 12000 మందిని పనికిరారు అని నెట్టివేశారు. 5,9 సంవత్సరాలలోపల పిల్లలు ప్రతి సంవత్సరము ప్రతి 1000 మందికి 42 మంది పిల్లలు చనిపోతూ ఉంటారు.

మాతృత్వ, ఆరోగ్య యిన్సూరెన్సు పద్ధతి పెద్ద ఫ్యాక్టరీలు ప్రభుత్వ ఫ్యాక్టరీలలోనే ఉన్నది. కూలి రక్షణ మొదలగు సోషల్ యిన్సూరెన్సు పద్ధతులు కాగితాల మీదనే ఉంటయి. యిన్సూరెన్సు చేయబడిన మనుష్యులు వారి హక్కుల నుండి యే విధముగా దోపిడి చేయబడుతున్నారో నివేదికలే తెలియచేయును. చట్టాన్ననుసరించి ఒక కూలివానికి యేదైన ప్రమాదము కలిగిన వాని కూలిలో 100కి 60 చొ॥ ప్రమాదమునకు గురి అయిన నాల్గవ రోజు తర్వాత నుంచి యివ్వాలి. కాని అక్కడ జరుగుతున్న సత్యాన్ని గమనించుట గమనించి నట్లయితే 1-50 నుంచి 2 ఎన్నులు రోజు గూలి తెచ్చుకుంటున్న కూలివానికి ప్రమాదము సంభవించి నట్టయితే వాడు సగటున జబ్బుతో ఉన్న 7 రోజులకు మాత్రమే దబ్బిచ్చి అదనముగా 4-20 ఎన్నులు యిస్తున్నట్లు తెలుస్తుంది.

ఈ విధముగా కార్మికులు ఓడ్చే చెమట, రక్తములోనుంచే పెద్ద లాభాలను కొట్టెయ్యటంలో పెట్టుబడిదారులు మిగుల సమర్థులు.

జపాను సైనిక నియంతృత్వానికి వ్యతిరేక పోరాటము అంటే జపాను దేశపు శ్రమజీవుల పోరాటాన్ని సమర్థించుట అని కూడా అర్థం చేసుకోవాలి.

విదేశాలలో విద్యార్థి ఉద్యమం

పీడిత ప్రజలకై పాటుపడే విద్యార్థులు

శ్రీ యర్రమిల్లి నరసింహారావు

జరిగిన రెండు సంవత్సరములనుంచీ భారత విద్యార్థి ఉద్యమం దినదినాభివృద్ధి నొందుతోంది. భారతదేశపు విద్యార్థి తన బాధ్యతను గుర్తిస్తూ ప్రపంచ కళ్యాణానికీ, సర్వమానవ సౌభ్రాతృత్వానికీ, ముందంజ వేస్తున్నాడు. ఆ నూతన భావాల ఫలితమే అఖిలభారత విద్యార్థి సంఘ నిర్మాణము. దీని ముఖ్యాంగములు రాష్ట్రీయ సంఘములు. ఈరీతిగానే ప్రతి యభివృద్ధి పొందుతున్న దేశంలోనూ. ప్రపంచమంతటా విద్యార్థిలోకం మేల్కాంచి తమ ఏనిసిపు హక్కుల కోసం పెనుగులాడుచున్నారు. ఈవ్యాసం ప్రపంచ వివిధ ప్రాంతాల్లో విద్యార్థి సంఘాలు పీడిత ప్రజాసామాన్యం కొరకేవిధంగా పాటుపడుతూ, జాతీయ సమరంలో ముందంజ వేస్తున్నాయో స్పష్టంగా వివరపరచేందుకు నిర్దేశింపబడినది.

ఇంగ్లండు

ఈ దేశంలోని విద్యార్థి ఉద్యమ చరిత్ర తెలుసుకోవడం పరిస్థితులనుబట్టి చూస్తే కొంత కష్టం. మొన్న మొన్నటివరకూ దేశంలోని విద్యార్థులు రాజకీయాల్లో ఏలుగజేసుకోలేదు. కాని ప్రపంచ యుద్ధం జరిగిన నాటినుంచీ "దేశీయ విద్యార్థి సంఘం" (National Union of Students) ఒకటి బయలుదేరింది. తీవ్రరాజకీయాలతో సంబంధం లేకుండా, యిది కేవలం విద్యార్థుల కష్టసుఖాలను చూస్తూ యుంటుంది. ప్రస్తుతం విశ్వవిద్యాలయాధికారులు దీనిని గౌరవంతో చూస్తున్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలలో యీ సంఘం వాటితో సమాన హక్కులు కల్గియుండి విద్యార్థులకు కావలసిన విషయాల్లో యధికారం చెలాయిస్తోంది. బర్మింగ్‌హామ్ విద్యార్థి సంఘం లెక్చర్ పద్ధతి వలదని, ప్రైవేట్ ట్యుటోరియల్ పద్ధతి ప్రకారం యింకా ఎక్కువ మందిలో బోధన సాగించవలెననీ యలజడి సాగించింది. తత్ఫలితంగా ప్రభుత్వమొక సంఘమేర్పరచి ప్రస్తుత బోధనా విధానాన్ని పరిశీలిస్తోంది. లండనులోని ఆర్థిక పాఠశాల విద్యార్థులు పదార్థాలు బాగా తయారుచేసే వరకూ, ఖరీదు తగ్గించే వరకూ స్కూలు హాస్టలు ప్రవేశింప నిరాకరించారు; ఇంగ్లాండులో దేశీయ సంఘాలు, విశ్వవిద్యాలయ సంఘాలు కూడా పంపు. ఇవి ప్రతి సంవత్సరం సభలు జరుపుతూ యుంటాయి. ఈ సంవత్సరం నిరుద్యోగ సమస్యపై ఒక మహాసభను జరిపాయి. దేశములోని కొంత మంది అధివాద కర్తృత్వ వలన దేశీయ విద్యార్థి సంఘం నానా రాజకీయాల్లో పాల్గొంటూ ఉండడం ముదావహం. విద్యార్థుల హక్కులకోసం యింకా తీవ్రమూపం దాల్చి పెనుగులాడుతోంది.

అమెరికా

ఎంతటి ధనవంతమైన దేశమైనా, అమెరికా విద్యార్థులకు మాత్రం సాధారణంగా ధనికపుత్రుల కలవదే స్వార్థపరత్వం, పరధనాపహరణ అబ్బకపోవడం ముదావహం. యుద్ధ ప్రతికూల దినాన్ని జయప్రదంగా జరుపుకొండడంలో అమెరికా విద్యార్థి సంఘం ప్రపంచకావికంటికే పేరు మోసింది. ప్రపంచకంలోని యువకులందరి భావాలు ఒకటి సుమీ! అని చాటి చెపుతోంది. అందుకే యీ దేశ చరిత్రలో ఏప్రిల్ 22 వ తేదీ ఒక గొప్ప పర్వదినం. ఆరోజున విద్యార్థులు తమ శక్తులను కేంద్రీకరింపజేసి మానవమాత్రులను పీల్చి పిప్పిచేస్తున్న యుద్ధాలయెడల 1933 సం॥ నుంచి తమ తీవ్రమైన విముఖతను వెల్లడి చేస్తున్నారు. 1933 సంవత్సరంలో 25,000 మంది విద్యార్థులునుద్యమంలో పాల్గొన్నారు. 1934 సం॥లో 150,000 మంది ఉత్సాహంతో తమ చేతులు కలిపారు. 1935 సం॥న 500,000 మంది విద్యార్థి సోదరులు యుద్ధాలయెడల తమ విముఖతను ఏకైకకంఠంతో ప్రపంచకానికి చాటారు. ఈ సం॥ సమ్మెలో యునైటెడ్ స్టేట్సు శాంతి కమిటీవారు విద్యార్థులను రేపెద్దారు. తత్ఫలితంగా 1 మిలియను విద్యార్థులు, 700 విశ్వ విద్యాలయాలనుంచీ, కాలేజీలనుంచీ, 200 హైస్కూళ్ళనుండి, బయటవచ్చి యుద్ధాలయెడల తమకుగల విముఖతను వెల్లడించారు లోకానికి. దక్షిణ ప్రాంతాలనుంచి యీ సంవత్సరం 300 విశ్వ విద్యాలయాల విద్యార్థులు ఊరేగింపులు జరిపారు. 200 హైస్కూళ్ళలు విద్యార్థులు మొత్తం 40,000 మంది ఉత్సాహంగా యిందులో పాల్గొన్నారు. ఒక్క న్యూయార్కు పట్టణంలో 40,000 కాలేజివిద్యార్థులు, 90,000 హైస్కూలు విద్యార్థులు సమ్మెలో పాల్గొన్నారు. అమెరికా దేశపు విద్యార్థి అసలు విద్యార్థి అని పించాడు.

బల్గేరియా

ఈ దేశపు విద్యార్థుల స్థితి మన దేశపు విద్యార్థుల స్థితి కేమాత్రం తీసిపోదు. మన దేశంలో వలెనే ఈ దేశపు విద్యార్థులకు స్వాతంత్ర్యం చాలా తక్కువ. అధికారులు విద్యార్థులకు, సంఘ నిర్మాణ స్వాతంత్ర్యం, ఓటింగు హక్కు లేకుండా చేశారు. ఇది విద్యార్థుల్లో చాలా విముఖతను కల్గించింది. వెంటనే వారు బల్గేరియన్ దేశీయ విద్యార్థి సంఘపు యాజమాన్యమున యధికారులతో రాయబారాలు సాగించారు. కాని సంధి కుదురలేదు. వెంటనే 12 మార్చి 1937 సం॥న సమ్మె ప్రారంభించారు. సమ్మెకు కారణాలను ప్రజాసామాన్యానికి కరపత్రాల ద్వారా వివరపరిచారు. విశ్వ విద్యాలయాధికారులతోటీ, విద్యాశాఖామంత్రులతోటి తిరిగి రాయబారాలు సాగాయి. కాని యధికారులు విద్యార్థుల కోర్కెలను నెరవేర్చ లేదు. తిరిగి మార్చి 18వ తారీఖున ఊరేగింపులు జరిపారు. ఈసారి ఎవరు కావించబడినవి విద్యార్థులను విడుదల చేయవలసిందిగా కూడా కోరారు. ఈమారు సోఫియా ప్రజలు, ప్రొఫెసర్లు విద్యార్థుల కండగా నిల్చారు. రాష్ట్రీయ విశ్వ విద్యాలయాలు సమ్మెను కొనసాగించ మొదలు పెట్టారు. ఈ ఒత్తిడి వల్ల హంగేరియా రాజైన "బోరిస్" తగాదాలో కలుగజేసుకొని విద్యార్థి సంఘం తరపున ప్రతినిధులను రావించెను. తీవ్ర చర్చ జరిగిన పిదప విద్యార్థుల హక్కులు కాపాడబడరాయనే వాగ్దానంచేసి సమ్మెను ఆపవలసినదిగా కోరెను. 23వ తారీఖున విద్యార్థులు తిరిగి కళాశాలలకు వెళ్ళసాగారు. కాని వాగ్దానం నెరవేర్చ బడలేదు. ఒక వారం జరిగిపోయింది. వాగ్దానం మట్టి పాలైంది. తత్ఫలితంగా విద్యార్థులు తిరిగి సమ్మె సాగించారు. కళాశాలలు మూసుబడ్డాయి. మార్చి 31వ తారీఖున అధికారులు విద్యార్థుల హక్కులను కొన్నిటిని తీర్చారు. ఈ జయం బల్గేరియన్ దేశీయ విద్యార్థి సంఘం క్రింద చేరి పోరాడిన వివిధ ప్రాంత విద్యార్థుల కృషి ఫలితం!

మద్రాసు రాష్ట్రంలో పౌరస్వత్వ హక్కులు

1. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించాలి

2. విడుదల చేయాలసిన రాజకీయ ఖైదీలు

ప్రేమ ప్రకాశ్, హజారా సింగ్, ఖుశీరాం, శంభునాద్, బచ్చు లాల్.
(ఊటీ బ్యాంకు, మద్రాసు బాంబు కేసు ఖైదీలు)

3. నిషేధము తొలగించాలసిన పుస్తకాలు

సామ్రాజ్యవాదము, కమ్యూనిస్టు కరపత్రము, కారల్ మార్క్సు ఉపదేశములు, 1905 రష్యను విప్లవము, వినాయక సావర్కారు జీవితము, రాజనీతిసారము, నీతిమంజరి. అభినవభారత చరిత్ర.

4. రద్దు చేయాలసిన నిర్బంధ చట్టాలు

ప్రెస్సు ఆక్టు, క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు, 124. A. సెక్షను, 108 సెక్షను, 144, 153. A. 144 కమ్యూనల్ తగాదాలకే వర్తింప జేయాలి.

5. క్రొత్తపట్టణముపై నిషేధము తొలగించాలి

6. పోలీసు అధికారాలను అరికట్టాలి

సభలలో సి. ఐ. డి. పోలీసు రిపోర్టింగు మానివేయాలి. పోలీసులు ప్రజాసేవకుల వెంటాడడము ఆపివేయాలి.

రామచంద్రపురం తాలూకా యువజన మహాసభ.

3 వ తీర్మానము.

1. రాజకీయ ఖైదీల విడుదల
2. కమ్యూనిస్టుపార్టీ నిషేధం తొలగించడం
3. శ్రీనివాస ప్రెస్‌కు ఇచ్చిన బెదరింపు రద్దు చేసుకొనడం
4. సోషలిస్టు పుస్తకాలపై నిషేధం తొలగించడం
   - a. కారల్‌మార్క్సు ఉపదేశాలు
   - b. కమ్యూనిస్టు మానిఫెస్టో
   - c. అభినవ భారత చరిత్ర
   - d. రష్యా విప్లవం: 1905
5. పోలీసు నిఘా తొలగించడం
6. 124 ఎ. మొదలయిన సెక్షనులు రద్దు చేయడము

డిసిప్లినరీ చర్యల కసమ్మతి

కామ్రేడ్ శెట్టిపల్లి వెంకటరత్నం

సోదరి సమితి. నెల్లూరు.

పై సంఘమువారు ఈ నెల 19 వ తేదీ యం. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత క్రింద సమావేశమై యీక్రింది తీర్మానములు చేసిరి.

1. కామ్రేడ్సు అల్లూరి సత్యనారాయణ, కానూరు బలరామయ్య, గారపాటి సత్యనారాయణ, శెట్టిపల్లి వెంకటరత్నం గార్లపై ఎవరో కొందరు వ్యక్తుల మధ్యనున్న పరస్పర సంభాషణలకు ఫలితముగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము వారు తీసికొనిన డిసిప్లినరీ యాక్షన్ అక్రమముగా యున్నది. కనుక వారిపైనుండు డిసిప్లినరీ యాక్షనును రద్దుపరుప వలసినదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారినికోరుచున్నాము.

2. ఊటీ బ్యాంకు, మద్రాసు బాంబు కేసు ఖైదీలగు కామ్రేడ్సు ప్రేమప్రకాశ్ హజారా సింగ్, కుసీరామ్. మొదలగు వారుకూడా రాజకీయ ఖైదీలే కనుక వారిని తక్షణం వదలిపెట్ట వలసినదిగా మద్రాసు మంత్రివర్గము వారిని కోరుచున్నాము.

3. కాంగ్రెసు మంత్రివర్గము వారు వచ్చి షుమారు తొమ్మది మాసములు కావచ్చినను కామ్రేడు అన్నాప్రగడ కామేశ్వరరావుగారు ఆర్గనైజరుగా యుండి క్రొత్తపట్నంలో నడుపుచుండి నట్టియు అప్పటి జస్టిసు మంత్రివర్గము వారిచే అక్రమ పాఠశాలయని నిషేధింపబడిన ట్టియు ఆర్థిక రాజకీయ వేసంగి పాఠశాలపై నిషేధమును తొలగించకుండా వున్నందుకు విచారమును తెలుపుచు క్రొత్తపట్నంపై నిషేధమును తొలగించవలసినదిగా మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము వారు కోరుచున్నారు.

బాల సుబ్రహ్మణ్యము,
వెన్నెలకంటి కృష్ణయ్య.

★ ★ ★

గుడివాడ తాలూకా రైతు సంఘ సమావేశము

గుడివాడ తాలూకా రైతు సంఘ సమావేశం, కచర్ల వెంకట రామయ్య గారి అధ్యక్షతను, గుడివాడ కార్యాలయమందు సమావేశమై డిసిప్లినరీ చర్యను గూర్చి యీ దిగువ తీర్మానము నేకగ్రీవముగా నామోదించిరి.

తీర్మానము

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు వర్కింగు కమిటీవారు అతివాదులపై తీసికొన్న డిసిప్లినరీ చర్యల యెడల యీ సభవారు పూర్తిగా అసమ్మతిని తెలియ జేయుచున్నారు. సక్రమమైన విచారణ లేకుండా డిసిప్లను అను నెపముతో తీవ్రవాదులను రెండు సంవత్సరాలవరకు కాంగ్రెసులో బాధ్యతగల స్థానాలు స్వీకరించరాదనియు పావలా చందాదారుగా నుండుటకు కూడా శెట్టిపల్లి వెంకటరత్నము అర్హుడుకాడనియు, పట్టాభి మొదలగువారు తీసికొన్న చర్య వారియొక్క మితవాద ధోరణిని వెల్లడి చేయుచున్నదని యీ సభవారు నమ్ముచున్నారు.

ఆంధ్ర యువకుల కాదర్శప్రాయులున్నూ, స్వతంత్ర యోధులును అగు కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ, కానూరు బలరామయ్య, శెట్టిపల్లి వెంకటరత్నంలను కాంగ్రెసునుండి తొలగించి, కాంగ్రెసు సంస్థను తద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని పూర్తిగా బలహీన మొనరించుచున్నారని యీ సభవారు అభిప్రాయ పడుచున్నారు.

వాగర్లమూడి బ్రహ్మానందం,
ఆర్గనైజింగు కార్యదర్శి,

10—6—38 గుడివాడ.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్య నిర్వాహకవర్గము - వారు యీ నెల 18 వ తేది కాంగ్రెసు ఆఫీసులో మన్నేపల్లి హనుమంతరావు గారి అధ్యక్షత క్రింద సమావేశమై యీక్రింది తీర్మానములు చేసిరి.

రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులగు అల్లూరి సత్యనారాయణ గారికి ప్రత్యుత్తరము నిచ్చు అవకాశమైనను రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు యివ్వక ఎక్సుపార్టీగా విచారించి డిసిప్లినరీ చర్యగైకొనుట చాలా అక్రమమని భావించుచూ, రాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము వారు తీసుకొనిన చర్యను రద్దు పరచి మరల విచారణ ప్రారంభించుటకు గాను, విచారణ వుప సంఘము నొకదానిని ఏర్పరచవలయునని యీ సభ వారు రాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిని కోరుచున్నారు.

గారపాటి సత్యనారాయణ, కానూరి బలరామయ్య, శెట్టిపల్లి వెంకటరత్నం గార్లపైన వ్యక్తుల మధ్యవున్న సంభాషణల ఫలితంగా, కాంగ్రెసు కెట్టి ద్రోహము గావించకున్నను రాష్ట్ర కాంగ్రెసు కార్య నిర్వాహకవర్గమువారు డిసిప్లినరీ యాక్షనను తీసికొనుట చాల అన్యాయమే కాక స్వాతంత్ర్య పోరాటమునకు భంగకరమని తలంచుచు. వారిమీదనున్న డిసిప్లినరీ యాక్షనును రద్దు పరచవలసినదిగా అఖిల భారత కాంగ్రెసు సంఘము వారిని యీ సభవారు కోరుచున్నారు.

ఆంధ్ర సాహిత్యానికి ఒక కానుక



ప్రసిద్ధ రష్యా నవలాకారుడు అదయాంకో.

...నూ రష్యన్ నవలాకారులలో ప్రసిద్ధుడు. ఒకప్పుడు డొనెట్జ్ బేసిన్లోని యంత్రాగారంలో పనిచేసే కార్మిక యువకుడు. 1933లో I Love అనే గ్రంథాన్ని వ్రాసేడు. 1935లో యిది యింగ్లీషులోకి అనువదించబడి, ప్రపంచ మంతటా ప్రచారంలోకి వచ్చింది.

నవలలో మొదటినుంచి చివరవరకూ అదయంకో యొక్క అనుభవాలూ, కష్టసుఖాలూ అయిన సంగ్రామ విషయాలు ప్రతిబింబిస్తూ వుంటాయి. పీడించేవాళ్ళ యెడల అసహ్యభావమూ, పీడితులయెడల గల అభిమానమూ, దయా, నూతన జీవిత విధాన నిర్మాణానికై పోరాడుతున్న యౌవనోత్సాహములూ; వీటితోపాటు భావ శబలత, హృదయమార్దవము, ఆలోచనాతీవ్రత యివన్నీ, యీ నవలలో పొడుగునా తొణికిసలాడుతూ వుంటాయి.

పెట్టుబడిదారీ విధానంలో పనివాళ్ళ యొక్క నికృష్టదశకు యెవరు బాధ్యులౌతున్నారో; వాళ్ల జీవితాలు, తేజోహీనములుగా, కష్టభూయిష్ఠములుగా, నిరంతర శ్రమగా, కుటుంబ బాధలతో దారిద్ర్యముతో, చదివి, చదివి, జీర్ణమై పోతున్నాయో; పనిచేసేవాళ్ళ బిడ్డలు యెట్టి పసుదీవితాన్ని గడిపి, ఎదిగి చెడిపోతున్నారో, కళ్లకు గట్టినట్లు చూపుతారు.

క్రమంగా ఒక కుటుంబము యొక్క రెండు తరాల వాళ్ళలో కలిగిన మార్పును సజీవంగా చిత్రిస్తాడు. రాత్రింబవళ్లు, రాత్రింబగళ్లు కష్టించి పనిచేసే నికోనార్ క్రమంగా అవిటివాడై శరీర కష్టాల్నీ, దారిద్ర్యాన్ని మరచిపోవడానికై త్రాగుబోతుగా మారిపోతాడు. అతని కోపం యెవరిమీదో, తెలియకుండానే ప్రసరిస్తూంటుంది. వైరుధ్యాలు చేసే సాధారణ కార్మికుడు యొక్క మనోభావాన్ని, గుప్తంగా చేసే క్రోధాన్ని యితనిలో మూర్తీభవింప జేసేడు. ఎవి. అతని కొడుకులు కోస్త్యా, గ్రెష్కా లో వైరెన్యంగల కార్మికుల భావాలు, చేపలా మూర్తీభవించేయి. తమ సోదర కార్మికుల యెడల అసంతృప్తి వారి సోషలిస్టు భావాలలో మునిగి తేలి. నూతన జీవనంలో, భావాలలో పైకి రావడం, అంతా. సజీవముగా చిత్రిస్తాడు, అదయంకో.

ఈ నవలను కామ్రేడ్ రామమోహన్ తెలుగులోని అనువదించి యున్నారు. యీ గ్రంథాన్ని త్వరలోనే అచ్చు వేయించబోవుచున్నాము. ప్రజాసామ్యంలో పెట్టుబడిదారీ విధానం యొక్క దుష్ఫలితాలూ, సోషలిస్టు ఆర్థిక సాంఘిక విధానం యొక్క విశేషోపయోగాన్నీ ప్రచారం చేయుటకు, యీ పుస్తకం చక్కగా సహాయపడ గలదనుటే చెప్పగలము.

ప్రజలు, సోదర ప్రచారకులూ, యిట్టి గ్రంథములను ప్రోత్సహించి, తోడ్పడుటచే, మన స్వాతంత్ర్య పోరాటములో ముందడుగు వేసిన వారమగుదుము మనము.

ఇట్లు,
మానేజర్,
విశ్వసాహిత్యమాల,
ముంగండ పోస్టు.
తూర్పు గోదావరి జిల్లా.

చిన్న చిన్న ఫ్యాక్టరీలు —కూలీలు

శ్రీ ప్రభల కృష్ణమూర్తి

మన రాష్ట్రములో బియ్యము భోజనమునకై చాలమటుకు వాడబడుచున్నదన్న సంగతి అందరికు తెలిసినదే. వరిపైరు అన్ని పైరులలోనికి చాల ముఖ్యమైనదిగా పరిగణింప బడుచున్న సంగతి కూడ తెలిసిన విషయమే. కాని ఈ వడ్లు, బియ్యముగా మార్చు ఫ్యాక్టరీలలోని పరిస్థితులు చాలా మందికి తెలియవు. యిటువంటి ఫ్యాక్టరీలు రాష్ట్రములో చాలచోట్ల ఉన్నాయి. ఒక్క పట్టణాలలోనే కాక పల్లెటూళ్లలో కూడ నాలుగయిదు గ్రామాలకు ఒక్కొక్క ఫ్యాక్టరీ చొప్పున ఉన్నాయి.

ఈ ఫ్యాక్టరీలలో షుమారు పదిమందికంటె సగటున ఎక్కువ ఉండరు. వారానికి నాలుగు రోజులు సగటున యింజను నడుస్తుంది. యింజను దగ్గర ఒక "ఆయిల్ మెన్" (ఇంజను సరిగ్గా నడిపేవాడు) వుంటాడు. మేస్త్రీలు. వడ్లు మిషనులో పొయ్యడానికి, బియ్యముగా మారిన తరువాత తియ్యడానికి కూలీలు ఉంటారు. కూలీలకు రోజుకు నాలుగణాల కంటె ఎక్కువ కూలి లేదు. ఈ నాలుగణాలు కూడ వారానికి నాలుగు రోజులు మాత్రమే గిట్టుతుంది. దీనితో వారమంతా బ్రతకాలి. యింక యింజను నడిపే కార్మికుని సంగతి చూద్దామా యింతకంటే ఏమి బాగాలేదు. నెల పొడుగునా ఏదో ఒక పని ఉండనే ఉంటుంది. యింజను నడపడమో, బాగు చేయడమో, మడవడమో, ఏమీ లేకపోతే యజమాని యింటికి కూరగాయలు తెచ్చిపెట్టడమో వారికి పని. దీనికి వారికిచ్చే జీతము ఎనిమిది లేక తొమ్మిది రూపాయలే. మేస్త్రీల జీతాలు 35 రూపాయలు.

ఈ ఫ్యాక్టరీలలో ఏవో కొన్నిటికి తప్ప ఫ్యాక్టరీ ఆక్టు వర్తించదు. కనుక పనిచేయు గంటలు, కూలి మున్నగునవి యజమాని చిత్తముమీద ఉంటవి. పైగా యజమాని చిత్తము వస్తే లేనెయ్యడము లేకపోతే ఉంచుకొనడము జరుగు చున్నది.

ఫ్యాక్టరీ ఆక్టు వర్తించే కొన్ని కొన్ని ఫ్యాక్టరీలలో ఫ్యాక్టరీ యిన్స్పెక్టరు దయ దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటుంది. అతను కావాలనుకుంటే ఆక్టు వర్తిస్తుంది లేకపోతే వర్తించదు. ఆక్టు ఆయనతోపాటు తిరుగుతుంది! యింక కొంచెము మొహమాటము లేని యిన్స్పెక్టర్ల సంగతి వేరే చెప్పనక్కర్లేదు.

యిటువంటి పరిస్థితుల్లో వీరికి సంఘాలు పెట్టాలంటే యజమానులు చాల యిబ్బంది పెడతారు. ఫ్యాక్టరీ పనికి వెళ్లడానికి వీలు లేదు. కార్మికు లెవరైనా ఈ ప్రయత్నాలకు సానుభూతి చూపిస్తే వాళ్ల పని ఊడిందన్న మాటే. యిక్కడొక పది, అక్కడొక పది వుండడము వలన, పనికి అంత చతురత కల వారు అవసరము లేకపోవడము వలన, యజమానిని వ్యతిరేకించడము కార్మికులకు చాల కష్టమవుతున్నది.

ఈ విషయము కాంగ్రెసు మంత్రి వర్గము వారు గుర్తించాలి. ఫ్యాక్టరీ ఆక్టు ప్రకారము రాష్ట్ర ప్రభుత్వానికి. ఆక్టు క్రిందరాని కొన్ని ఫ్యాక్టరీలకు ఆక్టు వర్తించేటట్లు చేసే అధికారమున్నది. అది వీలుగా తీసుకొని మానవశక్తి వల్ల కాకుండా యంత్ర శక్తితో నడచే ఫ్యాక్టరీలన్నిటికి ఆక్టు వర్తించేటట్లు చెయ్యాలి.

అంతేకాదు. ఫ్యాక్టరీ ఆక్టు ప్రకారము ఏడాదికి కొన్ని రోజులు మాత్రమే పనిచేసే ఫ్యాక్టరీలను "సీజనల్" ఫ్యాక్టరీ లంటారు. వీటిలో యితర ఫ్యాక్టరీలకన్న ఎక్కువ కాలము కూలీలచేత పని చేయించుకోవచ్చు. దానికి తగినట్లే కూలి యివ్వాలని లేదు. దీని మూలముగా ఏమవు తున్నదంటే, వారానికి రెండు మూడు రోజులు పనిచేసే ఫ్యాక్టరీలు "సీజనల్" అవుతున్నాయి. ఏడాది పొడుగుతా పని చెయ్యాలసి వస్తున్నది. (అంటే ఒక్కసారిగా పని కాకుండా వారానికి రెండు మూడు రోజుల చొప్పున ఏడాది పనిచేయవలసి వస్తున్నది). ఆక్టు వర్తించే ఫ్యాక్టరీకన్న ఎక్కువ పనిచేయవలసి వస్తున్నది. తక్కువ కూలి పుచ్చుకోవలసి వస్తున్నది. ఈ పరిస్థితి కూడ కాంగ్రెసు మంత్రివర్గము వారు మార్చి, అన్ని ఫ్యాక్టరీలకు ఒకే మాస్తరు కాలపరిమితిపెట్టి కనీస వేతనము ఏర్పాటు చేయవలెను.

రామచంద్రపురం తాలూకా

యువజన మహాసభ.

ఈ నెల 19వ తేదీన కోరుమిల్లిలో కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణగారి అధ్యక్షతను జయప్రదముగా సాగింది. కామ్రేడ్ పి. అనంతరంగారు సభా ప్రారంభకులు.

మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం ఆరంభం అయింది. ఇంచుమించు మూడు వందల మంది సభకు హాజరు అయినారు.

దేశములోని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్ని, దానిలో యువజన స్థానాన్ని, నిరూపిస్తూ కామ్రేడ్ పి. అనంతరంగారు సభను ఆరంభించారు.

తరువాత అధ్యక్షోపన్యాసం. జాతీయోద్యమంలో యువజనుల కర్తవ్యాలు: యువజనోద్యమాన్ని శ్రామిక వర్గోద్యమంతో జతచేయకపోతే వచ్చే నష్టాలు: ఇటలీ, జర్మనీలలో ఫాసిజం వ్యాపించడానికి, రష్యాలో—చైనాలో కమ్యూనిజం వ్యాపించడానికి యువజన సంఘాలు ఎలాగు తోడ్పడ్డాయో, భారత జాతీయోద్యమంలో యువజనుల స్థానం, కర్తవ్యం నిరూపిస్తూ అధ్యక్షులు ఉపన్యసించి యువజన సంఘాల కర్తవ్యాలను జ్ఞప్తికి తెచ్చేరు.

1. తాలింఖానాలు ఏర్పరచడం;
2. గ్రంథాలయాలు నడపడం;
3. చర్చలు (debate) ప్రారంభించడం
4. గ్రామ సంబంధమగు పనుల్లో సంపూర్ణంగా పాల్గొనడం;
5. దినోత్సవాలు సాగించడం;
6. వీలు చిక్కినన్ని ఉపాయాలలో ప్రజలను స్వాతంత్ర్యోద్యమానికి సిద్ధం చేయడం;

తరువాత ఈ క్రింది తీర్మానాలు ఆమోదించ బడినాయి.

(1) సానుభూతి తీర్మానం.
   1. కాశీనాధుని నాగేశ్వరరావుగారు
   2. దేవులపల్లి సూర్యనారాయణగారు
   3. దాడ రాజారావుగారు
(2) పౌరస్వాతంత్ర్యపు హక్కుల తీర్మానము (మద్రాసులో పౌరస్వత్వ హక్కుల పేజీ చూడండి.)
(3) కాంగ్రెసు : ప్రజా సంఘాలు.
   1. ఫెడరేషన్ నిరసనం.
   2. సంయుక్త ప్రతిఘటనం.
   3. అతివాదుల యెడ కాంగ్రెసు మితవాదుల చర్యల నిరసనము.
      a. అల్లూరి. వగైరాల మీద డిసిప్లినరీ చర్యలు.
      b. రైతు-కూలీ-విద్యార్థి సంఘాల యెడ చూపే వైఖరి.
(4) హార్వెల్ రిపోర్టు నిరసనం.
(5) చైనా-స్పెయినుల యెడ సానుభూతి.
(6) యుద్ధ ప్రతికూల తీర్మానం.

గ్రంథావలోకనము

ఆఫ్రికా పంపకం

క్రౌన్ సైజు : 172 పుటలు : వెల 12 అణాలు.

మోడరన్ పబ్లిషింగ్ బ్యూరో ప్రచురణ

కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గావున్న కాసీభట్ల కొండయ్యగారు ఇదివరకు ఆంధ్రులకు "విశ్వరూపం" ద్వారా సూర్య, చంద్ర, వివిధగోళ విజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. "విజ్ఞానం" పత్రిక ద్వారా సైన్సు (రసాయన, పదార్థ విజ్ఞాన శాస్త్రాల్లో) ప్రపంచంలో నూతనం బయల్పెట్టబడే, పరిశోధింపబడే విషయాలను ఆంధ్రులకు అర్థమగునటుల వినూత్నమైన శైలిలో విద్య గరపుచున్నారు.

ఇవి "ఆఫ్రికా పంపకం"లో ఫ్రెంచి, బ్రిటీషు, ఇటాలియన్, జర్మన్ సామ్రాజ్యాలు 19 వ శతాబ్దం నుండి క్రమక్రమంగా తమలో తాము తగవులాడుచూ రాజీపడుచూ; ఒక్కొకచో కొందరు కలసి ఒక్కొక ప్రాంతాన్ని ఇతర సామ్రాజ్యాలకు ఏనుగుట్టునట్లు ఆక్రమించడం, ఇంకొకయెడ మరి కొందరు కలిసి మరోప్రాంతాన్ని ఆక్రమించడం ఇటుల ఆఫ్రికా ఖండాన్నంతను పంచుకోడం చక్కగా వివరాలతో, మ్యాపులతో సహా స్పష్టంగా తెలిపారు. ఈ ఆక్రమణను ఆయా ప్రాంతాల్లో నివసించు ప్రజల యిష్టా అనిష్టాలతో పని లేదు. "ఈనాటి ఆర్థిక వ్యవస్థను ఫలితమైన సామ్రాజ్య తృష్ణ సంతృప్తి కావడానికి ఏయే రీతులు అనుసరిస్తుందో" వివరించారు.

వ్యాపారపు కంపెనీలుగా పెట్టుబడిదారులు ఆఫ్రికాలో ప్రవేశించడం, మూర్ఖులైన ఆ రాజులకు బ్రాందీ రసమో, అప్పో యిచ్చి, అధికారమంతా వ్రాయించుకోడం, (పత్రాల్లోని భాష వారికి తెలియనే తెలియదు) తరువాత కంపెనీవారి సంరక్షణ పొందమని బలవంతపెట్టుట, ఇష్టపడినచో అతని తోలుబొమ్మలాగ ఆటబొమ్మగా ఉపయోగించియు, తటపటాయించిన సైన్యాలు దింపి తమ ప్రభుత్వ సహాయంతో ఆక్రమించడం ఇవీ తంతు. బ్రిటీషు తూర్పు ఆఫ్రికా ఆక్రమణ గురించి యిలా వ్రాసారు. "స్వార్థ రాహిత్యం, సామ్రాజ్య సంపాదనను పూనుకొన్న బ్రిటీషు ఈస్టు ఆఫ్రికా కంపెనీకి ధనసహాయం, బ్రిటీషు ప్రజల ప్రభుత్వానికి పవిత్ర కర్తవ్యమని ఆందోళన ఆరంభించారు. అమాయకులైన అక్కడి ప్రజలను అజ్ఞాన సముద్రంలో మునిగిపోనివ్వడం తమ కెంతమాత్రమూ న్యాయం కాదని బ్రిటీషు మిషనరీలు వాదించారు." తరువాత బ్రిటీషు సామ్రాజ్యంలో కలుపుకున్నారు. అంటే బ్రిటీషు ప్రభుత్వం డిమాక్రసీ అని పేరేగాని పెట్టుబడిదారీ వర్గ ప్రభుత్వమేనని, చర్చి (మతం) మానవమోక్షాన్ని ప్రసాదించేదిగాక పెట్టుబడిదారుల దోపిడి ఆక్రమణ విధానాన్ని సమర్థించడానికి పవిత్రోద్దేశాలు అన్వేషించే వ్యవస్థయని రుజువు పరుస్తూంది.

క్రిందటి ప్రపంచ "సంగ్రామంలో జర్మనీ ఓడుటలోనే బ్రిటీషువారు ధర్మపన్నాలన్నీ చదివి, జర్మన్ సామ్రాజ్యాన్నంతా "మాండేటులనీ," "ప్రొటెక్టరేటు"లని పేరులుపెట్టి కాజేసారు. పేర్లు మార్చారు; అంతే; ఆదేశాలలోని ప్రజలను దోచుకొనే కాలనీల విధానం మారలేదు.

దక్షిణాఫ్రికా స్వపరిపాలన గురించి యిలా వ్రాసారు. "బ్రిటీషు వారు దక్షిణాఫ్రికా స్వరాజ్యం చేసుకొనేందుకు సమ్మతించారు. స్వరాజ్యం దేశంలోని తెల్లవారికి, ఆదిమ నివాసులైన ఆఫ్రికనులకీ, ఇండియా నుంచి వలస పోయి అక్కడ స్థిర పడిన ఇండియనులకీ, అప్పటికీ ఇప్పటికీ ఒక్కటే హక్కు— తెల్లవారు చెప్పినట్టు వినడం. అయితే యిప్పటికీ మొత్తం అంతా ప్రోగు చేసినా ఆఫ్రికన్ ప్రజలలో పదవ వంతు లేదు." ఏమి స్వరాజ్యం? నూటికి పదిమంది రాజ్యం!

సామ్రాజ్య వాదులలో అంతర్భేదాలున్నా, వెనుకబడిన ప్రాంతాలను పంచుకొని అందు ప్రజలను దోచుకోడానికి భాగాలు వెనుకొంటానికి ప్రయత్నిస్తారనీ, భాగాలు తెగనప్పుడు ఒకరితో ఒకరు తలపడి సామ్రాజ్యవాద యుద్ధాలు సాగించుతారనీ, ఆ యుద్ధాల్లో ఆయా దేశాల ప్రజా సామాన్యాన్ని దేశభక్తి, జాతి గౌరవం కాపాడటానికి తమ ప్రాణాలు బలి యివ్వాలని బోధిస్తారనీ, వారి విద్యా విధానము, చర్చి (మతము) ఆ బోధను కొనసాగించే సంస్థలు మాత్రమేనని పుస్తకం చక్కగా వెల్లడిస్తుంది. డిమాక్రసీలని పిలువబడే ప్రభుత్వాలు కాపిటలిష్టుల వర్గ క్షేమాన్నీ మార్కెటుల వ్యాపింపజేయుటకు సర్వ విధాల ప్రయత్నించుచుండే గాని ప్రజలందరి లాభంకొరకు పని చేయవని రుజువు చేసారు గ్రంధ కర్తగారు.

కాని 94, 95 పేజీలలో సామ్రాజ్యాలు సంపాదించడానికి వెనుక బయలుదేరిన ఇటలీ జర్మనీలు ప్రయత్నాలను జాతి సమితిలోజేరిన, ఇదివరకే సామ్రాజ్యాలు సంపాదించిన, ఇంగ్లండు, ఫ్రాంసులు ఎదిరించుటను విమర్శించడంలో కొంత పొరపాటు దృక్పథం అర్థం చేసుకొన్నటుల భావాలు వెల్లడించారు. జాతిసమితి ఇంగ్లండు ఫ్రాంసు సామ్రాజ్యవాదులు తమ ఇంటరెష్టులు కాపాడు కోడానికి ఏర్పరచుకొన్న సంస్థ అనుట నిజమే. కాని జాతి సమితిని విమర్శించుటలో వెనుకటి సంగతులు సరిపోల్చి చెప్పుటలో ఇదివరకు వీరంతా చేసిన పనినే కొత్తగా ఇటలీచేస్తే వచ్చిన తప్పేమున్న భావాన్ని స్ఫురింప చేస్తుంది. అటుల గాక బలహీన దేశాలను, ప్రపంచ శాంతిని కాపాడుటకని ఏర్పడుపబడిన సమితి అందు సభ్యులైన అబిసీనియాను ఆక్రమించు తూంటే, నోరు మూసుకొందని, కర్తవ్యం నెరవేర్చలేదని విమర్శించుట ఇంత కంటే బాగుంటుంది. పై విపరీత అర్థం రాదు.

మొత్తం పై ఆంధ్రులకు కొండయ్యగారు యీ పుస్తకం ద్వారా సామ్రాజ్యం మానవ సమాజానికి కావిస్తున్న చేటును తెలియజేశారు, సామ్రాజ్య వాదానికి దారి తీసే కాపిటలిష్టు సాంఘిక వ్యవస్థను నిర్మూలం చేసి మానవ సంఘాన్ని కొత్త త్రోవ తొక్కించడం వల్లనే సాధ్యమవుతుందని సూచించారు.

ఇలాంటి ఉత్తమ గ్రంథాన్ని అందరూ ఆదరించాలి. కాని ప్రకాశకులు వెల అధికం బెట్టారని భావిస్తున్నాము. గ్రంధకర్తగారు మరికొన్ని ఉత్తమ రచనలు గావించాలని మావిన్నపం.

— "చంద్రం"

* * * *

వలస దేశాల సమస్య

క్రౌన్ 22 పేజీలు:— వెల అణా

"యుగవాణి" వారి ప్రధమ ప్రచురణ.

యుగవాణి, యలమర్రు, కృష్ణాజిల్లా.

ఆదర్శ గ్రంథమండలి పేరుతో ఎన్నో ఆదర్శ గ్రంథాలు వెలువరచారు గద్దె లింగయ్యగారు. ఇప్పుడు యుగవాణి పేరిట మళ్ళా రాజకీయ సాహిత్య ప్రచురణకు పూనుకొన్నారు.

ఆంధ్ర దేశంలో మొట్టమొదట సోషలిస్టు సాహిత్యాన్ని ప్రచురింప మొదలిడిన వీరు మరల గ్రంథ ప్రచురణకు పూనుకొనడం శుభావహం.

"వలసదేశాల సమస్య" అనే ఈ చిన్ని పుస్తకంలో వలసదేశాల పుట్టుక, సామ్రాజ్యవాద విస్తీర్ణత, వలసదేశాలలో ఆయా వర్గాల పాత్ర, సామ్రాజ్యవాదాన్ని ఎలా నాశనం చేయడం, అను సమస్యలను చర్చించారు.

సరళమైన భాషలో అందరికీ బోధపడేటట్లు వ్రాశారు.

కాని కొన్ని సలహా లీయవలసిన అవసరం ఉంది. "ముందు మాట"ను లోపలి విషయంతో కల్పకుండా ఉండాలిసింది. కొన్నిచోట్ల "ఇంపీరియలిష్టులూ", కొన్నిచోట్ల సామ్రాజ్యవాదులూ అని వాడకుండా ఒకే పదాన్ని పొడుగునా వాడాలి. "ఫ్యూడలిష్టు"లకు "సామంతవాదుల"ని వాడినపుడు ఇంగ్లీషుపదాన్ని కూడా బ్రాకెట్టులో ఉపయోగించాలి.

ఆంధ్రులీ గ్రంథమాలను ప్రోత్సహించి విప్లవ సాహిత్యానికి తోడ్పడుదురు గాక.

టి. వి. ఆర్.

END OF VOLUME